PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 208 | విజయవాడ, బుధవారం 1 మార్చి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 1 March 2023 | Rs

రూ.2 లక్షల కోట్లు పెట్టుబడులు లక్ష్యం

- విశాఖలో 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

• లోపలి పేజీలో..



మహిళల స్నూకర్ ప్రపంచ విజేత భారత్

• లోపలి పేజీలో..



రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మెగా చెక్కును అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజలకు మంచే చేశాం

రైతు భరోసా విడుదల సభలో సిఎం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

తమ నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు మంచే చేశామని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలోని మార్కెట్ యార్డులో మంగళవారం వైఎస్‌ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం కింద మూడో విడత రూ.2 వేలు చొప్పున రైతు ఖాతాల్లో ఆయన జమ చేశారు. 51.12 లక్షల మంది రైతులకు రూ.1090 కోట్లను విడుదల చేశారు. మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన 91,237 మంది వ్యవసాయ, ఉద్యాన రైతులకు రూ.76.99 కోట్లను వారి ఖాతాల్లో సమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలోని 98.5శాతం హామీలను నెరవేర్చామని చెప్పారు. అందువల్లే తమ ఎంఎల్‌ఏలు ధైర్యంగా గడప, గడపకూ వెళ్ళగలుగుతున్నారని చెప్పారు. ప్రజలకు మంచిచేశామన్న నమ్మకం ఉంది కాబట్టే ఎన్నికల్లో 175 స్థానాల్లో గెలుస్తామని చెప్పగలుగుతున్నామని అన్నారు. తమపై కువిమర్శలు చేసే టిడిపి, జనసేనలకు ధైర్యముంటే ఒంటరిగా 175 స్థానాల్లో పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో పేదలకు, పెత్తందార్ల మధ్య యుద్ధం జరుగుతోందని, పేదలకు సంక్షేమ పథకాలు అమలును పెత్తందారులు జీర్ణించుకోలేక పోతున్నారని వ్యాఖ్యానించారు. పెత్తందార్ల పార్టీగా ఉన్న టిడిపి కుట్రలు, కుయుక్తులు పన్నుతోందన్నారు. 'మీకు, మీ ఇంట్లో వారికి మేలు జరిగిందా? లేదా? అనే అంశాన్ని ప్రామాణికంగా తీసుకోండి' అని ప్రజల నుద్దేశించి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఏటా 300 మండలాల్లోపైగా కరువు తాండవించేదని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఒక్క మండలాన్నీ కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదని, వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాయని పేర్కొన్నారు. చంద్రబాబు, కరువు స్నేహితులని విమర్శించారు. చంద్రబాబు హయంలో మాదిరిగా అవినీతి రెయిన్ గన్‌లను వాడాల్సిన పరిస్థితి లేదని, తమ హయాంలో అవినీతిలేని వర్షం కురిసిందని ఛలోక్తి విసిరారు. వైఎస్‌ఆర్ పంటల బీమా ద్వారా 44.48 లక్షల రైతులకు రూ.6,685 కోట్లు అందజేశామని, రైతుల ప్రీమియం మొత్తాన్ని తామే చెల్లిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 30 లక్షల రైతులకే బీమా చెల్లించేవారని, గత ప్రభుత్వం రూ.3,411 కోట్లే పంటల బీమా కింద చెల్లించిందని అన్నారు. ఆక్వా రైతులకు రూపాయిన్నరకే విద్యుత్తు సబ్సిడీ ఇచ్చామన్నారు. పొదుపు సంఘాల మహిళలను రుణమాఫీ పేరుతో మోసం చేసిన చంద్రబాబుకు, సున్నా వడ్డీ, అమ్మఒడి, ఇబిసి నేస్తం వంటి పథకాలతో ఆర్థిక భరోసా ఇస్తూ 30 లక్షల ఉచిత ఇళ్లు కట్టిస్తున్న తమ ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధమిదని జగన్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వానికి, ఈ మిగతా 7లో

జీవనోపాధిపై కేంద్రం దాడి

• ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ • జంతర్ మంతర్ వద్ద ధర్నాలో సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజల జీవనోపాధిపై మోడీ సర్కారు నిరంతర దాడులు చేస్తోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన జంతర్ మంతర్ వద్ద మంగళవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. నిరుద్యోగం, పేదరికం, అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజల జీవనోపాధి దెబ్బతింటుందని, వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని అన్నారు. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అభివర్ణించారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రజల సొత్తుగా ఉన్న ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడంతో పాటు ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి వారి రూ.లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం వల్ల కరోనా మహమ్మారి తరువాత కూడా దేశంలో పెద్దమొత్తంలో అపర కుబేరులు పెరిగిపోతున్నారని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అభివృద్ధి ఇదేనా? అని ఎద్దేవా చేశారు. గత రెండేళ్లలో 23 కోట్ల మంది పేదరికంలోకి వెళ్లిపోయారన్నారు. ధనిక, పేదల మధ్య అంతరం పెరుగుతోందని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు, మందులపై జిఎస్‌టి విధించి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. చౌకగా ఇస్తున్న రేషన్‌ను కూడా ఈ బడ్జెట్‌లో తీసేశారని, సబ్సిడీలకు కోత విధించారని విమర్శించారు. ఉపాధి హామీకి నిధులు తగ్గించారని, ఎరువుల సబ్సిడీలో కోత విధించారని అన్నారు. దీని ప్రభావం రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలపై పడుతోందన్నారు. మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించడంతో ప్రజల సమస్యలను దారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితమై వీధుల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

వామపక్షాలతోపాటు ఇతర ప్రజాతంత్ర శక్తులు ఏకమై బిజెపిని ఓడించాలని, ఇదే నేటి దేశభక్తి అని పేర్కొన్నారు. ఈ ఆందోళనలో సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ, ఎఐఎడబ్ల్యుయు సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆశా శర్మ, సాహబా ఫరూఖీ, సుబీర్ బెనర్జీ ప్రసంగించగా, అనురాగ్ సక్సేనా అధ్యక్షత వహించారు.

ఆందోళన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

విశాఖ పోర్టులో అదానీకి నో ఎంట్రీ!

పిపిపి టెండర్లలో అనర్హత వేటు

• లోపలి పేజీలో..

మంత్రి పదవులకు సిసోడియా, జైన్ రాజీనామా

న్యూఢిల్లీ : ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, విద్యా, ఆరోగ్య శాఖ మంత్రి సత్యేందర్ జైన్ మంగళవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వారి రాజీనామాలను ఆమోదించారు. 'నాపై వారు (బిజెపి, సిబిఐ) చేసిన ఆరోపణలన్నీ నిజం కాదని కాలం వెల్లడిస్తుంది. వారు అన్ని హద్దులు దాటారు. తప్పుడు ఆరోపణలతో, కుట్రతో జైల్లో పెట్టారు. ఈ నేపథ్యంలో మంత్రిగా కొనసాగరాదని కోరుకుంటున్నాను' అని రాజీనామా లేఖలో సిసోడియా తెలిపారు. ఢిల్లీ మద్యం కేసులో గత ఆదివారం ఆయనను సిబిఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్‌ను గత ఏడాది మేలో ఇడి అరెస్టు చేసింది. జైన్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.

కాగా తనను అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మనీష్ సిసోడియా దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం తిరస్కరించింది. సిసోడియాకు ఫలితాన్ని ఇచ్చే ప్రత్యామ్నాయ విధానాలు అందుబాటులో ఉన్నాయని, ముందుగా వాటిని ఉపయోగించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సిసోడియాకు సూచించింది.

ప్రగతి తిరోగమనం

• మూడవ త్రైమాసికం జిడిపి 4.4 శాతమే

న్యూఢిల్లీ: దేశ ప్రగతి తిరోగమన దిశలో దూసుకుపోతోంది. ఆర్థిక రంగానికి కీలకమైన స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) నానాటికి తీసికట్టుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో (అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు) 4.4 శాతానికే జిడిపి పరిమితమైంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ గణాంకాల శాఖ అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టుతో ముగిసిన రెండో త్రైమాసికంలో జిడిపి 6.3 శాతం ఉండటం గమనార్హం. మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ వరకు) 13.5 శాతం వృద్ధి నమోదైంది. దేశ ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాల్లో దూసుకుపోతోందంటూ కేంద్ర మంత్రులు, బిజెపి నేతలు ఒకవైపు ఊదరగొడుతుండగా మరోవైపు జిడిపి పతనమవుతుండటంతో దేశ ఆర్థిక వ్యవస్థ మంద గమనంలోనేఉందన్న విషయం స్పష్టమవుతోందని ఆర్థిక రంగ నిపుణులు అంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో భారత వృద్ధి రేటు 7 శాతంగా ఉండొచ్చని గణంకాల మంత్రిత్వశాఖ తెలిపింది. 2021-22 జిడిపి గణాంకాలను 8.7 శాతం నుంచి 9.1 శాతానికి సవరించింది. దేశంలోని అధిక ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా పెంచిన వడ్డీ రేట్లు జిడిపి వృద్ధి రేటును దెబ్బతీశాయి. మరోవైపు అధిక ధరల కారణంగా దేశంలో వస్తువులకు డిమాండ్ పడిపో యింది. ఈ ప్రభావం తయారీ ఇతర రంగాలపై ఎక్కువగా పడింది. పరిశ్రమలు మూతపడటం, ఉపాధి అవకాశాలు తగ్గడంతో ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతోంది. తాజా త్రైమాసికంలో ఈ రంగం 1.1 శాతానికి క్షీణించింది. అంతకుముందు త్రైమాసికంలో ఇది 3.6 శాతం పెరుగుదలను నమోదు చేసింది. దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడుతోంది.

మరోవైపు వ్యవసాయ రంగం రెండవ త్రైమాసికంలో 2.4 శాతం పెరగ్గా.. మూడవ త్రైమాసికంలో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. విద్యుత్, నిర్మాణ రంగాలు వరుసగా 8.2 శాతం, 8.4 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. హోటళ్లు, రవాణా రంగం క్యూ2లో 15.6 శాతం వృద్ధిని సాధించగా.. క్యూ3లో 9.7 శాతానికి పడిపోయాయి. రక్షణ రంగం 5.6 శాతం నుంచి 2 శాతానికి క్షీణించింది. 2022-23లో భారత జిడిపి 7 శాతం వృద్ధిని కనబర్చనుందని ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అంచనా వేశారు. దీనికి భిన్నంగా ఫలితాలు చోటుచేసుకుంటున్నాయన్న అభిప్రాయం ఆర్థిక రంగ నిపుణుల్లో వ్యక్తమవుతోంది.

లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను వాలంటీర్లకు ఎలా అప్పగిస్తారు?

రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను గ్రామ వాలంటీర్లకు ఎలా అప్పగిస్తారు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. గతంలో లబ్ధిదారులను గుర్తించింది ప్రభుత్వ ఉద్యోగులే కదా? వాలంటీర్లకు జవాబుదారీతనం ఏముంటుంది? అని ప్రశ్నలు సంధించింది. సంక్షేమ పథకాల అమలుకు తాము వ్యతిరేకం కాదన్న హైకోర్టు.. వాటి అమలుకు ఎంచుకున్న విధానమే చట్టవిరుద్ధమైందని పేర్కొంది. వాలంటీర్ల పేరుతో విద్యావంతులను దోపిడీ చేస్తున్నారని, చట్టం అనుమతిస్తే వాలంటీర్ల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని సూచించింది. శాశ్వత ఉద్యోగులుగా నియమించి సర్వీసు రూల్స్ పాటించాలని పేర్కొంది. వాలంటీర్లు ఆధార్ సహా ప్రజల వ్యక్తిగత వివరాల సేకరణపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాజకీయ కారణాలతో తమను లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారని పెదకూరపాడు మండలం, గారపాడు గ్రామస్తులు ఆర్ వసంత లక్ష్మితో సహా 27 మంది దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి దేవానంద్ మంగళవారం విచారణ జరిపారు. ఈ విచారణకు గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) సిఇఒ ఇంతియాజ్ స్వయంగా హాజరై వివరణ ఇచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు దరఖాస్తుల స్వీకరణే గ్రామ వాలంటీర్ల పనని అన్నారు. ఆ వివరాలను డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్స్ గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. వాలంటీర్లు ఎలా వ్యవహరించాలో పంచాయతీరాజ్ శాఖ స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొసీజర్ జారీ చేసిందని, అందుకు అనుగుణంగా వారు వ్యవహరిస్తారని చెప్పారు. ఈ వివరాలతో హైకోర్టు సంతృప్తి చెందలేదు. వాలంటీర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తే.. ఆ తర్వాత వారు చేసే చర్యలను ఆమోదించవచ్చునని అభిప్రాయపడిన హైకోర్టు పైవిధంగా ప్రశ్నలు కురిపించింది. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది.

ఎస్‌ఐ రాత పరీక్షలో 57,923 మంది క్వాలిఫై

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ కోసం స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంటు బోర్డు ఈ నెల 19న నిర్వహించిన ప్రాథమిక పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. మొత్తం 1,51,288 మంది అభ్యర్థులు పరీక్షను రాయగా, ఇందులో 57,923 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు బోర్డు ఛైర్మన్ మనీష్‌కుమార్ సిన్హా తెలిపారు. క్వాలిఫై అయిన వారిలో పురుషులు 49,386 మంది, మహిళలు 8,537 మంది ఉన్నారు.

ఫలితాల కోసం slprb.ap.gov.in వెబ్ సైట్ చూడవచ్చునని మనీష్‌కుమార్ సిన్హా తెలిపారు. ఏమైనా సందేహాలుంటే SCTSI-PWT@slprb.appolice.gov.in మెయిల్‌కు పంపుకోవాలన్నారు. రెండో దశలో ఉండే దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అభ్యర్థులు తమ ఒఎమ్‌ఆర్ షీట్‌లను వెబ్‌సైట్‌లో ఈ నెల 4వ తేదీ ఉదయం 11 గంటల వరకూ చూసుకోవచ్చని పేర్కొన్నారు. ఆన్సర్ కీ విడుదల చేశాక మొత్తం 1,553 అభ్యంతరాలు వచ్చాయని, వాటిని నిపుణులతో పరిశీలన చేయించామని, ఫలితాల్లో తేడా ఏమీ లేదని అన్నారు.

వైసిపి ఎమ్మెల్యే ముస్తాఫా కుటుంబ సభ్యుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటి సోదాలు

• లోపలి పేజీలో..

సమావేశమని పిలిచి.. ఎన్నికల ప్రచారం

- ఆనందపురంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

6న విచారణకు రండి

- మాజీ మంత్రి నారాయణకు సిఐడి నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజధాని భూముల కేసులో టిడిపి నేత, మాజీ మంత్రి పి నారాయణకు ఎపి సిఐడి మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఆయనతో పాటు ఆయన భార్య రమాదేవి, ఇద్దరు కుమార్తెలు సింధూర, శారిని, అల్లుడు పునీత్‌లకు నోటీసులు అందజేసింది. క్యాపిటల్ సిటీ మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌కు సంబంధించి నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులు నోటీసులిచ్చారు. 41ఎ సిఆర్‌పిసి కింద నారాయణ, రమాదేవి, నారాయణ కుటుంబానికి చెందిన కంపెనీ ఎన్‌ఎస్‌పిఐఆర్‌ఎ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఉద్యోగి పొత్తూరి ప్రమీల, రామకృష్ణ హౌసింగ్ ఎండి కెపివి అంజన్‌కుమార్‌లకు నోటీసులిచ్చిన సిఐడి మార్చి 6న విచారణకు హాజరుకావాల్సిందిగా ఆదేశించింది. ఇదే కేసులో నారాయణ కుమార్తెలు సింధూర, శారిని, అల్లుడు పునీత్, వరుణ్ కుమార్ కొతపలకు 160 సిఆర్‌పిసి కింద నోటీసులిచ్చింది. మార్చి 7న విచారణకు హాజరుకావాలని సిఐడి పేర్కొంది.

అన్నదాత ఉసురుతీసిన అప్పులు

• అనంతలో ఇద్దరు, గుంటూరులో ఒకరు బలవన్మరణం

ప్రజాశక్తి- యంత్రాంగం

ఈరన్న

రామకృష్ణ

ధనుంజయరావు

అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో అనంతపురం జిల్లాకు చెందిన వారు ఇద్దరు, గుంటూరు జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. మృతుల కుటుంబసభ్యుల కథనం ప్రకారం... అనంతపురం జిల్లా బెస్తరపల్లికి చెందిన ఈరన్నకు (50)కు 2.50 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో వర్షాధార పంటగా వేరుశనగ సాగు చేసేవారు. పంటల సాగు నిమిత్తం రూ.ఐదు లక్షల వరకు అప్పు చేశారు. గత మూడేళ్లుగా వర్షాభావం, చీడపీడలతో పంట చేతికందకపోవడంతో అప్పులు తీర్చడం కష్టమైంది. దీంతో, మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో మంగళవారం ఆయన ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

నార్పల మసీదు కట్ట వీధికి చెందిన రామకృష్ణ (51)కు మూడు ఎకరాల భూమి ఉంది. ఇందులో రెండు ఎకరాల్లో చీనీ, ఎకరంలో మామిడి సాగు చేసేవారు. పంటల సాగు నిమిత్తం రూ.12 లక్షల వరకు అప్పు చేశారు. పంటలు పండినా ఆదాయం సరిగా రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గంలేక సోమవారం ఉదయం ఇంట్లో పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు ఆయనను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.

గుంటూరు జిల్లా కాకుమాను మండలం వల్లూరుకు చెందిన పత్తిపాటి ధనుంజయరావు (38) తనకున్న ఐదెకరాల్లో రెండేళ్ల నుండి వరి, పెసలు, మినుము సాగు చేస్తున్నారు. వ్యవసాయం కలిసి కాకపోవడంతో ఏటా నష్టాలు వస్తుండడంతో అప్పులపాలయ్యారు. పొలానికి పురుగులమందు కొనితెస్తానని ఇంట్లో చెప్పి, సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. పెదనందిపాడులో పాలపర్రు మార్గంలోని పొలాల్లో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అందిన ఫిర్యాదుల మేరకు ఈ మూడు కేసులనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ బరితెగింపు

- పోలీసుల దౌర్జన్యాలు
- నిద్రపోతున్న ఇసి
- ఉద్యోగులకు జీతాలివ్వలేని వారికి ఓటడిగే హక్కులేదు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రజలు, ఉద్యోగుల మద్దతును కోల్పోయిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం శాసనమండలి ఎన్నికల్లో అడ్డగోలుగానైనా నెగ్గి ప్రజలు, ఉద్యోగులు తమ వెంటే వున్నారని చాటుకునేందుకు బరితెగింపు రాజకీయాలకు పాల్పడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు దగ్గరుండి అనర్హులతో ఓటర్లజాబితాలను తయారు చేసినా, పోలీసులనుపయోగించి వేసిన నామినేషన్లను దౌర్జన్యంగా ఉపసంహరింపజేసినా ఎన్నికల కమీషన్ మొద్దు నిద్రలో వుండటం తగదన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం సోమవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు వివరించారు. ఎన్నికలకు ముందు సిపిఎస్‌ను రద్దు చేస్తానని ఆర్భాటంగా చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు పద్ధతుల్లో ఉద్యోగసంఘాలతో కనీసంగా చర్చించకుండా, సిపిఎస్‌ను రద్దు చేయకుండా జిపిఎస్ అంటున్నారని విమర్శించారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని, నిరుద్యోగులకు ఊరట కల్పించేలా నోటిఫికేషన్‌లను ఇవ్వలేని ఈ మిగతా 7లో

పింఛను పంపిణీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తగదు

- ఇసికి సిపిఎం ఫిర్యాదు

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో వుండగా అధికారపార్టీ వైసిపి పదేపదే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఈ మేరకు లేఖను మంగళవారం మీడియాకు విడుదల చేశారు. రాష్ట్రంలో మార్చి 1నుండి 3వతేదీ దాకా జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వైసిపి పార్టీ మండల ఇన్‌ఛార్జిలు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొనేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపారని వివరించారు. పింఛను పంపిణీ చేసేటప్పుడు పార్టీ కేడర్ అంతా పాల్గొని ప్రతి లబ్ధిదారుతో ఫోటో తీసుకుని జెసియస్ మండల వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఎన్నికల కోడ్‌ను లెక్క చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారపార్టీ చేస్తున్న ఎన్నికల అక్రమాలపై ఈ వారంరోజుల పరిధిలోనే రెండు సార్లు లేఖలు రాశామని గుర్తు చేశారు. ఆ ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోవడంతో క్షేత్రస్థాయిలో వైసిపి శ్రేణులు మరిన్ని అక్రమాలకు పాల్పడుతున్నాయని వివరించారు. ఇప్పటికైనా ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకుని ఎన్నికల్లో అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని కోరారు. అలాగే శాసన మండలి ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశమని పిలిచి.. ఎన్నికల ప్రచారం

ఆనందపురంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

ప్రజాశక్తి - విశాఖపట్నం

విశాఖలో ఆంధ్రా యూనివర్సిటీ విసి ప్రసాద్‌రెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘించి అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఓ హోటల్లో సమావేశం నిర్వహించి అడ్డంగా దొరికిన ఘటన మరువకముందే.. అదే జిల్లాలోని ఆనందపురం మండలంలో మంగళవారం మరో ఘటన వెలుగుచూసింది. పాఠశాలల్లో సమస్యలపై సమావేశమని ఆ మండల విద్యాశాఖాధికారి ఉపాధ్యాయు లందరినీ ఓ ప్రయివేటు పాఠశాలకు పిలిచి.. అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా వైసిపి నేతలతో ప్రచారం చేయించిన ఘటనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార దుర్వినియోగం చేసిన ఎంఇఒపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని మేధావులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలల్లో 2023 - 24కు సంబంధించి పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫారాలు, నోటు పుస్తకాలు, షూలు, టేబుళ్లు, ఫర్నీచర్ తదితరాలపై మాట్లాడాలని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వెంటనే ఆనందపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు రావాలని ఎంఇఒ ఎస్ఎస్.పద్మావతి అదేశించారు. దీంతో పలువురు ప్రధానోపాధ్యాయులు సాయంత్రం అక్కడకు వచ్చారు. ఆ సమావేశానికి భీమిలి వైసిపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహా పలువురు వైసిపి నేతలు హాజరై మాట్లాడారు. అధికార పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సాక్షాత్తూ మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులతో అధికారికంగా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం చేయడం తగదని పలువురు విమర్శిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎంఇఒపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు ముగిసే వరకూ ఆమెను ఉద్యోగ బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. ఆమెపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ తెలిపారు.

ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వృత్తంలో ఎంఇఒ పద్మావతి

ఎస్ఐ ప్రాథమిక పరీక్షలో రిజర్వేషన్ల వారీగా క్వాలిఫై వివరాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎస్ఐ పరీక్షల కోసం నిర్వహించిన ప్రాథమిక పరీక్షలో క్వాలిఫై అయినవారిలో రిజర్వేషన్ల వారీ వివరాలు ఇలా ఉన్నాయి.

పురుషుల్లోని 49,386 మంది అభ్యర్థుల్లో ఒసిలు 3,448 మంది, బిసిఎ 6,801, బిసిబి 5,937, బిసిసి 176, బిసిడి 11,916, బిసిఇ 1,399, ఎస్‌సి 15,258, ఎస్‌టి 3,818, ఎబిఒ ఎస్‌టి 633 మంది క్వాలిఫై అయ్యారు. అలాగే మహిళల విభాగంలోని 8,537 మంది అభ్యర్థుల్లో ఒసి 361, బిసిఎ 865, బిసిబి 886, బిసిసి 40, బిసిడి 1,806, బిసిఇ 154, ఎస్‌సి 3,475, ఎస్‌టి 854, ఎబిఒ ఎస్‌టి 96 మంది క్వాలిఫై అయ్యారు.

స్పెషల్ ఎరియర్స్ చెల్లింపుల కోసం కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రివైజ్డ్ పేస్కేల్ 2022 అమలు కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటితోపాటు అత్యవసర సేవలందించే ఉద్యోగులకు చెల్లించాల్సిన ప్రత్యేక చెల్లింపులపై మార్గదర్శకాలను పరిశీలించేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఈ మేరకు జిఒ 18ని ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (వైద్యారోగ్యశాఖ), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (వ్యవసాయం), పాఠశాల విద్యాశాఖ (సర్వీసెస్) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (హోంశాఖ)ని మెంబర్లుగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఆర్థికశాఖ)ని మెంబరు కన్వీనరుగా నియమించింది. వీలైనంత త్వరగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

మునిరాజమ్మకు వందనం : చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'వైసిపి వేధింపులను ఎదిరించి నిలబడిన బిసి మహిళ మునిరాజమ్మకు వందనం' అంటూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం ట్వీట్ చేశారు. ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ వైసిపి ముష్కర మూకకి క్షమాపణ చెప్పేది లేదని చెప్పిన మునిరాజమ్మకు వందనం. వైసిపి పాలనపై నిరసన గళం వినిపించిన బలహీన వర్గాల మహిళ హోటల్‌ను కూల్చిన వైసిపి రాజకీయం పాతాళానికి పడిపోతే.. బెదరక నిలబడిన మునిరాజమ్మ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిందని చంద్రబాబు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

సిఐడి మాజీ చీఫ్ అవినీతిపై

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ

- వర్ల రామయ్య డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐడి మాజీ చీఫ్ పివి సునీల్‌కుమార్ అవినీతిపై సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. సిఐడి చీఫ్‌గా ఆయన రిజిస్టర్ చేసి దర్యాప్తు చేసిన కేసులన్నిటినీ హైకోర్టు సిట్టింగ్ జడ్జి సమీక్షించాలని కోరారు. మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు రావడంతోనే సునీల్‌కుమార్‌ను సిఐడి చీఫ్ బాధ్యతల నుంచి సిఎం తప్పించారని పోలీసుశాఖ కోడై కూస్తోందన్నారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా మాటిమాటికీ సునీల్‌కుమార్ అమెరికా ఎందుకు వెళ్తున్నారో తేల్చాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఎఎన్ఎంల కేటాయింపు

- వైద్యారోగ్యశాఖ కమిషనరుకు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జిఎన్ఎం కోర్సులో భాగంగా ఆస్పత్రుల్లో శిక్షణ పొందుతున్న ఎఎన్ఎంలను ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన వారి జిల్లాల్లోని ఆస్పత్రులకు కేటాయించాలని ఎపి గవర్నమెంట్ కాంట్రాక్టు 2వ ఎఎన్ఎం యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ కమిషనరు జె నివాస్‌కు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె రవీనాజ్యోతి మంగళవారం వినతిపత్రం సమర్పించారు.

మానవతా దృక్పథంతో జిల్లాల్లోని అన్ని ఆస్పత్రుల్లోనూ, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికనే కేటాయింపులు జరిగేలా ఉత్తర్వులను జిల్లా అధికారులకు వెంటనే జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇళ్ల నిర్మాణ వ్యయం పెంచాలి

- కేంద్ర నిధులకు అదనంగా రూ. 2లక్షలివ్వాలి
- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.రెండు లక్షలు ఇవ్వాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 30వ రోజుకు చేరుకుంది. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా మామండూరు విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఎం.కొంగరవారిపల్లి, నడింపల్లి, కాశిపెంట్ల, క్రలోడ్‌పల్లి, పనబాకం మీదుగా గాదంకి టోల్‌గేటు వరకు సాగింది. పాదయాత్రకు ముందు రజకులతో ముఖాముఖి నిర్వహించారు. రజకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. రూపాయి నిధులు ఇవ్వని కార్పొరేషన్ అవసరమా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రజకులను ఎస్‌టిల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు. ఎం.కొంగరవారిపల్లిలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు పొందిన వారిలో ఎక్కువ మంది తమ గ్రామంతో సంబంధం లేనివారే ఉన్నారని, ఎక్కువ మంది వైసిపి కార్యకర్తలు, నాయకులకే కేటాయించారని లబ్ధిదారులు తెలిపారు. తొలుత ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు లబ్ధిదారులే కట్టుకోవాలని చెబుతోందని, ఒక్క ఇల్లు కూడా ఇప్పటి వరకూ పూర్తి కాలేదని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. స్థలాలిచ్చిన ప్రాంతంలో మౌలిక సదుపాయాలు లేవని, ఇంటి నిర్మాణానికి అవసరమైన నీటిని ట్యాంకర్లతో కొనుక్కోవాల్సి వస్తోందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం మూడు విడతలుగా ఇచ్చే 1.8 లక్షలు ఏ మూలకూ చాలడంలేదని వాపోయారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ.. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే ఫేక్ ప్రభుత్వమని, 30 లక్షల ఇళ్లు కడతామని చెప్పి మూడున్నరేళ్లలో ఆయన కట్టింది ఐదు ఇళ్లు మాత్రమేనన్నారు. ఇళ్ల నిర్మాణాలకు వ్యయం పెంచాలని డిమాండ్ చేశారు. కాశిపెంట్లలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. నడింపల్లి, క్రలోడ్‌పల్లి, పనబాకం వద్ద గ్రామస్తులతో భేటీ అయ్యారు. మంగళవారం రాత్రి గాదంకి సమీపంలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో లోకేష్ బస చేశారు.

స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ప్రతి నెలా అధిక సంఖ్యలో ఉద్యోగులు రిటైర్ అవుతున్నా, వారి స్థానంలో కొత్తవారిని నియమించడం లేదని పేర్కొంది. దీంతో మ్యాన్‌పవర్ తగ్గి ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 747వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఉక్కు ఇన్‌స్ట్రుమెంటేషన్, క్యూఎటిడి, ఆర్ఎన్‌డి, ఇటిఎల్ విభాగాలకు చెందిన కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు వరసాల శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రయివేటీకరణ చర్యల్లో భాగంగానే ప్లాంట్ యాజమాన్యం ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం లేదన్నారు. మ్యాన్‌పవర్ లేకపోవడం వల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి పెరుగుతోందని, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడానికి కార్మికులు రెండేళ్లుగా పోరాటం చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను మోడీ ప్రభుత్వం గుర్తెరిగి ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను నడపాలని, సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో జె రామకృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'22 ఎ'ని వెనక్కి తీసుకోవాల్సిందే

- తిరుపతి భూముల పరిరక్షణ వేదిక ఏర్పాటు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

'ఆ భూములన్నీ మావే' అంటూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రభుత్వం ద్వారా 22 'ఎ' సెక్షన్ తీసుకొచ్చి మూడు వేల ఎకరాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంపై తిరుపతిలో ప్రకంపనలు పుట్టాయి. తిరుపతి ప్రజలను వేధించొద్దని, '22 ఎ'ని వెంటనే ఉపసంహరించుకోవాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మంగళవారం ఆందోళనకు దిగాయి. తిరుపతిలోని రామతులసి కల్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఎం, సిపిఐ, టిడిపి, సిపిఐ ఎంఎల్, ఆప్, ఆర్‌పిఐ, కాంగ్రెస్ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. తిరుపతి భూముల పరిరక్షణ వేదికగా ఏర్పడ్డారు. ఈ వేదిక కన్వీనర్, విశ్రాంత అధ్యాపకులు సాకం సుధాకర్, కో-కన్వీనర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం ఇవ్వాలని, 22 'ఎ' సెక్షన్ ఎత్తివేసే వరకూ పోరాడాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంఎల్‌సి బత్యాల చెంగల్రాయులు, సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి, ఆర్.హరికృష్ణ, ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు పి.అంజయ్య, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి నగేష్, కాంగ్రెస్ నాయకులు నాగభూషణం తదితరులు మాట్లాడుతూ గతంలోనూ టిటిడి 781 జిఒ తీసుకొచ్చి తిరుపతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడడంతో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఈ జిఒను వెనక్కి తీసుకుందని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరుపతి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, 22 'ఎ'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిటిడి విన్నపం మేరకు వైసిపి నేతలకు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు తెలిసే 22 'ఎ' సెక్షన్‌ను తీసుకొచ్చారని విమర్శించారు. వివిధ పార్టీల నాయకులు కందారపు మురళి, జిబిఎస్ మణ్యం, ఆర్.లక్ష్మి, ఆర్.వెంకయ్య, పి.వెంకటరత్నం, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. మరోపక్క టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి బాలాజీ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట 22 'ఎ' ప్రతులను దహనం చేశారు.

టిడిపి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ ఆధ్వర్యంలో 22ఎ ప్రతులు దహనం

సమస్య పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ కరుణాకర్‌రెడ్డి

ఈ సమస్యపై స్థానిక ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి స్పందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనదని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడిపి వారు 22 'ఎ' జిఒను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ వైసిపి కార్యకర్తలు తిరుపతిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కాగా, ఇంత జరుగుతున్నా టిటిడి ఇంతవరకు ఎటువంటి అధికారిక ప్రకటనా చేయలేదు.

'చేయూత'కు వడ్డీ కష్టం

రుణాలపై 12 శాతం వరకు వసూలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అట్టహాసంగా వేలాది కోట్లు వ్యయంతో అమలు చేస్తున్న చేయూత పథకానికి వడ్డీ కష్టాలు వేధిస్తున్నాయి. ఏకంగా 12 శాతం వరకు వడ్డీలు చెల్లించాల్సి రావడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై అనేక ఫిర్యాదులు వచ్చినా ఇన్నాళ్లూ స్పందించని అధికార యంత్రాంగం చివరి వాయిదా సమయంలో స్పందించడం గమనార్హం. వడ్డీ భారాన్ని తగ్గించాలని ఇప్పుడు బ్యాంకర్లను కోరుతుండడం విశేషం.

45 నుంచి 60 ఏళ్ల మధ్యగల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు వైఎస్ఆర్ చేయూత పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. నాలుగు విడతల్లో ఒక్కొక్కరికీ రూ.75 వేలను అందించాలన్నది ఈ పథకం ఉద్దేశం. ఒక్కో విడతకు రూ.18,500 చొప్పున అందిస్తారు. ఇప్పటి వరకు మూడు విడతలు సాయం రుణాల రూపేణా అందించారు. ఈ మూడు విడతల్లో మొత్తం రూ.14,110 కోట్లు రుణాలుగా అందించారు. అయితే ఈ రుణాలకు సంబంధించి బ్యాంకుల్లో వసూలు చేస్తున్న భారీ వడ్డీలే భారంగా పరిణమిస్తున్నాయి. ఒక్కో బ్యాంకు 10.15 శాతం నుంచి 12 శాతం వరకు వడ్డీలు వసూలు చేస్తుండడంతో లబ్ధిదారులు కష్టాలు పడుతున్నారు. తీసుకున్న రుణంపై చెల్లించాల్సిన వడ్డీలే ఎక్కువగా ఉంటున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో చివరి విడత సాయం అందించాల్సిన సమయంలో అధికారులు వడ్డీ భారంపై దృష్టి సారించడం గమనార్హం. ఎన్నికలకు ముందు ఇదే చివరి విడత కావడంతో వడ్డీ తగ్గింపుపై బ్యాంకులతో చర్చించాలని నిర్ణయించారు. తాజాగా ఇదే అంశంపై బ్యాంకర్లతో మాట్లాడేందుకు ఆర్థికశాఖ అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది. వడ్డీని ఏడు శాతానికి పరిమితం చేయాలని బ్యాంకర్లను కోరుతున్నారు. దీనిపై బ్యాంకర్లు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కాగా వడ్డీ తగ్గింపు అన్నది చివరి విడతకే పరిమితం చేస్తారా, లేక ఇప్పటికే సాయంగా అందిన తొలి మూడు విడతలకు వర్తింప చేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ముగిసిన కర్నూలు బాలోత్సవం

- 12 అంశాల్లో పోటీలు నిర్వహణ
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో రెండు రోజులపాటు జరిగిన కర్నూలు బాలోత్సవం మంగళవారంతో ముగిసింది. ఆటలు, పాటలు, డ్యాన్స్, విచిత్ర వేషధారణలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలోత్సవంలో భాగంగా 12 అంశాల్లో పోటీలు నిర్వహించగా 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 90 మంది గెలుపొందారు. ముగింపు వేడుకల్లో బాగంగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. బాలోత్సవం కన్వీనర్ ఎంపి బసవరాజు అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి శంకర శర్మ, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ భరత్, ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు పివిబి సుబ్బయ్య హాజరై మాట్లాడారు. బాలల స్వేచ్ఛను హరించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మంచి మార్కుల కోసం చదవాలని ముందు నుంచి విద్యార్థులపై రుద్దుతున్నారని, అలాంటి పరిస్థితిలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులకు మానసిక వికాసం పెరుగుతుందని తెలిపారు. బాలోత్సవంలో పాల్గొన్న అందరూ విజేతలేనని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాంటిస్సోరి ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని మీనాక్షి విల్సన్, బాలోత్సవం కార్యదర్శి జె ఎన్ శేషయ్య, సమత కన్వీనర్ రమాదేవి, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి బసప్ప, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.జయరాజు, కర్నూలు చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ ఉమ, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఖాజా, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి శిరీష, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నాయకులు రంగస్వామి, బాలోత్సవం కన్వీనర్లు కెంగార మోహన్, ఈశ్వరయ్య, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ పాల్గొన్నారు.

FORM-IV
(Rule 8)

UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWENARSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER PRAJASAKTI

1. Place of publication	Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi , Rajahmundry, Srikakulam, Ongole , Ananthapuramu
2. Periodicity of its Publication	Daily
3. Printer's Name Nationality Address	Mallajosyula Venkata Subrahmanya Sarma Indian D.NO. 27-30-4, M.B.Vignana Kendram Akulavari Street, Governorpet Vijayawada – 520002, Andhra Pradesh.
4. Publisher's Name Nationality Address	Mallajosyula Venkata Subrahmanya Sarma Indian M.B.Vignana Kendram, D.NO. 27-30-4 Akulavari Street, Governorpet Vijayawada – 520002, Andhra Pradesh.
5. Editor's Name Nationality Address	Bendi Tulasi Das Indian D.NO. 24-1-66, Devi towers, Sambamurthy Road, Vijayawada – 520002, Andhra Pradesh.
6. Names and addresses of individuals Who own the newspaper and Partners or Shareholders holding More than One percent of the total capital	Prajasakti Printers and Publishers Private Limited M.B.Vignana Kendram, D.NO. 27-30-4 Akulavari Street, Governorpet Vijayawada – 520002, Andhra Pradesh.

I, Mallajosyula Venkata Subrahmanya Sarma hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.
Date : 28.02.2023

Sd/-
(MALLAJOSYULA VENKATA SUBRAHMANYA SARMA)
Publisher

సైన్స్ ఫెయిర్ విజేతలతో ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

నూతన ఆవిష్కరణలతో గుర్తింపు తేవాలి

- రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ ముగింపు సభలో వక్తలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ)

అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణల్లో రాష్ట్రానికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావాలని ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. విజయవాడ లయోల కళాశాలలో రెండురోజులపాటు జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ -2023 మంగళవారంతో ముగిసింది. ముగింపు ఉత్సవంలో జెసి నుపూర్ అజయ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి హాజరై విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యున్నతమైన ప్రతిభను కనపరచి ఆవిష్కరణలను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు ప్రయోగాల స్థాయిని పెంచుకోవాలని సూచించారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌సిఇఆర్‌డి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి, ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ విజేతలు

ఎకోఫ్రెండ్లీ మెటీరియల్స్, ఆరోగ్యం, సాఫ్ట్‌వేర్, పర్యావరణం, గణితం తదితర ఐదు అంశాలపై నిర్వహించిన పోటీల్లో మొత్తం 260 ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఒక్కో అంశానికి సంబంధించి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందిన వారి వివరాలిలా ఉన్నాయి. ఎకోఫ్రెండ్లీ విభాగంలో జి.హరి జస్మిత (బాలాపూర్, వైఎస్ఆర్ కడప), వై.భావన (బిట్రగుంట, నెల్లూరు), ఎన్.సుమ (కొంతమూరు, తూర్పుగోదావరి జిల్లా) హెల్త్ అండ్ క్లీన్లీనెస్ విభాగంలో ఎన్.లక్ష్మీ నరసింహ (నాగ సముద్రం, సత్యసాయి జిల్లా), జి.భానుప్రియ (క్రైరేరు, అనంతపురం జిల్లా), కె.పూజితశ్రీ (మేదర మెట్ల, ప్రకాశం జిల్లా), సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్ విభాగంలో కె.వినూత్న (గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా), మహేష్‌కుమార్ (జెట్టిపాలెం, పల్నాడు జిల్లా), ఎస్.ఆకాష్ (చిత్తూరు జిల్లా), ఎన్విరాన్‌మెంటల్, క్లైమేట్ చేంజ్ విభాగంలో ఎం.శశాంక్ (అమ్మనబ్రోలు, ప్రకాశం జిల్లా), సిహెచ్.ఎల్ఎస్ శ్రీనాథ్ (మెట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా), వి.వైష్ణవి (ధర్మవరం, విజయనగరం జిల్లా), మేథమేటికల్ మోడలింగ్ విభాగంలో పి.షహీన్‌బి (పెంచికలపాడు, కర్నూలు జిల్లా), జి.గణేష్ (లింగరాజుపాలెం, అనకాపల్లి), వి.చరణ్‌శ్రీ (అన్నదేవరపేట, తూర్పు గోదావరి జిల్లా) గెలుపొందారు.

గుంటూరులోని ఎమ్మెల్యే ముస్తఫా సోదరుని ఇంట్లో ఐటి అధికారుల సోదాల సందర్భంగా ఇంటి బయట కాపలా ఉన్న కేంద్ర పారామిలటరీ దళం

వైసిపి ఎమ్మెల్యే ముస్తాఫా కుటుంబీకుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటి సోదాలు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి, టంగుటూరు, ఒంగోలు క్రైం

వైసిపి గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే ముస్తాఫా కుటుంబీకుల ఇళ్లలోనూ, కార్యాలయాల్లోనూ ఆదాయ పన్ను శాఖాధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. గుంటూరులోని మంగళదాస్ నగర్‌లో ఉంటున్న ముస్తాఫా సోదరుడు కర్నూమ నివాసంలోనూ, ఆనంద్‌పేటలో ఉంటున్న ముస్తాఫా అల్లుడు షబ్బీర్ కార్యాలయంలోనూ, నివాసంలోనూ సోదాలు చేశారు. వీరు పొగాకు, కాస్మోటిక్ వ్యాపారం చేస్తున్నారు. వీరికి చెందిన పెదకాకానిలోని పొగాకు కంపెనీ గిడ్డంగిలోనూ తనిఖీలు చేశారు.

ఈ సమయంలో ఇతరులను ఎవరినీ లోనికి అనుమతించలేదు. ఆదాయ పన్ను శాఖధికారులు పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే దాడులు కొనసాగుతున్నాయి. ఆదాయం పన్ను శాఖాధికారులకు భద్రతగా కేంద్ర పారామిలటరీ దళాలు వచ్చాయి. సోదాలపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

ప్రకాశం జిల్లాలోనూ పొగాకు వ్యాపారులపై దాడులు

ప్రకాశం జిల్లా ఒంగోలు, టంగుటూరులో పొగాకు వ్యాపారుల ఇళ్లల్లో ఆదాయ పన్ను శాఖాధికారులు దాడులు నిర్వహించారు. టంగుటూరులోని గుత్తా వెంకటసుబ్బయ్య నివాసంలోనూ, ఆయన కంపెనీలోనూ, టంగుటూరి మండలం జమ్ములపాలెంలోని పొగాకు వ్యాపారి రావూరి అయ్యావారయ్య నివాసంలోనూ, ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా ఉన్న అయ్యావారయ్య కంపెనీలోనూ, ఒంగోలులోని ప్రముఖ పొగాకు వ్యాపారి గుత్తా వాసుబాబు నివాసంలోనూ ఐటి అధికారులు సోదాలు చేశారు. ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైన సోదాలు సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగాయి. ఈ వ్యాపారులకు చెందిన విలువైన దస్త్రాలతోపాటు కొంత నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఏడాది క్రితం కూడా కోటయ్య, ఆయన కంపెనీల్లో ఐటి అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల నేపథ్యంలో పొగాకు వ్యాపారుల్లో కలకలం రేగింది.

ఈ ఎన్నికలు ఓ సెమీ ఫైనల్

- వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావించాలని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. శ్రీకాకుళంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కుప్పంతో సహా ఏ నియోజకవర్గంలోనూ టిడిపి బలంగా లేదన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలు చాలా క్లిష్టతరమైందన్నారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఏడాది తర్వాత సాధారణ ఎన్నికలకు వెళ్లాల్సి ఉందని, పార్టీ తరుపున పోటీ చేస్తోన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు ఓడిపోతే అది పార్టీకి నష్టదాయకమని పేర్కొన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎదురవుతున్న ప్రశ్నలే పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలోనూ వస్తాయని, వాటికి సరిగా బదులివ్వాలని సూచించారు.

సిసి కెమెరాల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ పర్యవేక్షణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఎంఎల్ఎస్ గోడౌన్లు, రైస్‌మిల్లులు, స్టేజి-1, 2 రవాణా వాహనాల కదలికలను ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్‌ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షించారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ ప్రధాన కార్యాలయం కమాండ్ సెంటర్ నుంచి మంగళవారం ఆయన సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ధాన్యం మిల్లింగ్ చేసే కార్యక్రమాలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా కమాండ్ సెంటర్‌ను ఇటీవల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైశాఖ డైరెక్టరు ఎం విజయ సునీత, ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టరు పి సురేష్ పాల్గొన్నారు.

సిఎస్‌కు ఉద్యమ నోటీసు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగుల సమస్యల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి జెఎసి అమరావతి డిమాండ్ చేసింది. మంత్రివర్గ ఉప సంఘం అంగీకరించిన డిమాండ్లను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, ఈ నెల 9 నుంచి ఏప్రిల్ 3 వరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణ షెడ్యూల్ నోటీసును సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డికి మంగళవారం అందజేసింది. అనంతరం ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. స్వయంగా సిఎం ఇచ్చిన హామీలు అమలు కానప్పుడు ఇంకా ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఉద్యోగుల జీత భత్యాలకు కేటాయించిన బడ్జెట్, ఏమవుతుందో తెలియడం లేదన్నారు. 'మేము పనిచేసిన కాలానికి ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఎందుకు ఇవ్వరు? మేము దాచుకున్న డబ్బులు తిరిగి మా అవసరాలకు ఎందుకు ఇవ్వరు? మాకు రావాల్సిన ఎరియర్స్, డిఎ బకాయిలు, కొత్త డిఎ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్లు వంటి ఆర్థిక పరమైన అంశాలన్నిటిపైనా స్పష్టమైన లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. సిఎస్‌ను కలిసిన వారిలో ఎపిజెఎసి అమరావతి నాయకులు వలిశెట్టి దామోదరరావు, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అపర కుబేరుడిగా ఎలన్ మస్క్

వాషింగ్టన్ : ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా అధినేత ఎలన్ మస్క్ అగ్రస్థానంలోకి వచ్చారు. సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి మస్క్ ఆస్తుల విలువ 187.1 బిలియన్ డాలర్లకు చేరడంతో తొలి స్థానంలో నిలిచారని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఇప్పటి వరకు ప్రథమ స్థానంలో ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌విఎంహెచ్ ఛైర్మన్ బెర్నార్డ్ ఆర్నాల్డ్ వెనక్కి నెట్టబడ్డారు. ప్రస్తుత ఆర్నాల్డ్ ఆస్తుల విలువ 185.3 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. 2021లో నవంబర్‌లో 340 బిలియన్ డాలర్లుగా ఉన్న మస్క్ ఆస్తులు గతేడాది చివర్లో దాదాపు 137 బిలియన్ డాలర్లకు పడిపోవడంతో అప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న ఆయన తర్వాత రెండో స్థానానికి పడిపోయారు. 2023లో ఇప్పటి వరకు ఆయన సంపద 36 శాతం పెరగడంతో తిరిగి తొలి స్థానంలోకి వచ్చారు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బతో భారత కుబేరుడు గౌతం అదాని 37.7 బిలియన్ డాలర్లతో 32వ స్థానానికి పతనమయ్యారు. ముకేష్ అంబాని 81.1 బిలియన్ డాలర్లతో టాప్ 10 స్థానంలో నిలిచారు.

రివర్ నుంచి 'ఇండీ'

బెంగళూరు : ఇవి స్టార్టప్ సంస్థ రివర్ మార్కెట్లోకి కొత్తగా 'ఇండీ' పేరుతో విద్యుత్ స్కూటర్లను విడుదల చేసినట్లు తెలిపింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థ స్కూటర్లలో ఎస్‌యువి వంటి స్కూటర్‌ను ఆవిష్కరించిందని పేర్కొంది. ఈ స్కూటర్‌ను తమ ఫ్యాక్టరీలోనే విప్లవాత్మకమైన డిజైన్, మునుపెన్నడూ చూడని లక్షణాలతో స్కూటర్ యొక్క వినియోగాన్ని పెంపొందించేలా తయారు చేసినట్లు వెల్లడించింది. తొలిసారి 14 అంగుళాల పెద్ద చక్రాన్ని 'రివర్' అందిస్తోందని పేర్కొంది. స్కూటర్లన్నింటిలోకి అత్యధిక స్టోరేజ్ అయిన 43 లీటర్ల సీట్ అడుగు స్టోరేజ్, 12 లీటర్ల ముందు గ్లోవ్ బాక్స్ స్టోరేజ్ దీని ప్రత్యేకతని రివర్ సహ వ్యవస్థాపకులు విపిన్ జార్జ్ తెలిపారు. దీని ధరను రూ.1,25,000గా నిర్ణయించింది. ప్రీ ఆర్డర్లను స్వీకరిస్తున్నామని, ఆగస్టు నుంచి డెలివరీలను ప్రారంభిస్తామని జార్జ్ తెలిపారు.

విశాఖ పోర్టులో అదానీకి నో ఎంట్రీ!

- పిపిపి టెండర్లలో అనర్హత వేటు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ పోర్టు (ఫైల్)

కార్పొరేట్ అక్రమాల ఘనాపాటి అదానీ పట్ల విశాఖ పోర్టు అప్రమత్తమైంది. గతంలో ఒక బెర్తును అదానీ గ్రూపునకు వైజాగ్ పోర్టు ఇవ్వగా, వ్యాపారం చేయకుండా రూ.వందల కోట్ల భారాన్ని పోర్టుపై మోపడం, కేంద్రంలోని బిజెపి సాయంతో బయటపడే వ్యూహం పన్నగా పోర్టు అధికారులు ఆ కుట్రలు పారకుండా అడ్డుకోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో పిపిపి టెండర్లలో అదానీ ఎంట్రీని వైజాగ్ పోర్టు యాజమాన్యం నిషేధించింది. వైజాగ్ పోర్టుతో ఎలాంటి లావాదేవీలూ జరపడానికి వీల్లేదంటూ అదానీ గ్రూప్‌పై అనర్హత వేటు వేసింది. ప్రస్తుతం పిపిపి టెండర్లకు వైజాగ్ పోర్టు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా అదానీ రాకుండా జాగ్రత్తపడడం కనిపిస్తోంది. దేశంలోని 13 మేజర్ పోర్టుల్లో విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ (విపిటి)కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సరుకు రవాణాలో దేశంలో ఒకటి, రెండు స్థానాల్లోనే తరచూ ఉండడం ఈ పోర్టు ప్రత్యేకత. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా గడిచిన ఐదేళ్లలో ఈ పోర్టులోని బెర్తులు ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి ఒక్కొక్కటీ వెళ్లిపోతున్నాయి. పోర్టులోని 23 బెర్తులకుగానూ ఇప్పటికే తొమ్మిది బెర్తులు పిపిపి కిందకు వెళ్లగా, మరో రెండు బెర్తులు ఇందుకు సిద్ధంగా ఉన్నాయి.

అదానీ కథేమిటి..

విపిటిలో ఇక్యూ-1 బెర్తును వ్యాపారం కోసం 2011లో అదానీ చేసుకున్నారు. 2014 చివర్లో వ్యాపారం ప్రారంభించారు. డబ్బులు చెల్లించకుండా పోర్టుకు మస్కా కొట్టి బయటకుపోవాలని 2016లో చూశారు. కేంద్రంలోని బిజెపి సర్కారు వత్తాసుతో ఈ బెర్తును తీసుకుని డిబిఎఫ్‌ఒటి (డిజైన్, బిల్ట్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) కింద అదానీ వైజాగ్ పోర్టులో ఇక్యూ-1 టర్మినల్‌ను అభివృద్ధి చేయడానికి అంగీకరించారు. ప్రాజెక్టు ఖర్చు రూ.310 కోట్లు కాగా, అందులో రూ.230 కోట్లు ఐసిఐసిఐ బ్యాంకు నుంచి రుణంగా పొందారు. టర్మినల్ నిర్మాణం జరిగి ఏడాది మాత్రమే ఈ బెర్తుపై వ్యాపారం చేశారు. ఒప్పందం ప్రకారం ఆదాయంలో 40 శాతం విశాఖ పోర్టుకు బెర్తు ఆపరేటర్ చెల్లించాలి. 1.3 మిలియన్ టన్నుల కార్గో రవాణా ఏటా జరగాలి. ఇలా 30 సంవత్సరాలు నడిపాక వైజాగ్ పోర్టుకు ఆ టర్మినల్‌ను అప్పగించాలి. వరసగా మూడేళ్లపాటు వ్యాపారం చేయకపోయినా బెర్తును వదిలేయాలి. అదానీతోపాటు బెర్తులు తీసుకున్న వేదాంత, వైజాగ్ సీ పోర్టులు వ్యాపార కార్యకలాపాలు ఒప్పందం మేరకు నిర్వహించాయి. వ్యాపార నిర్వహించనందుకు అదానికీ పోర్టు నోటీసు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తన సోదర సంస్థ అయిన అదానీ పోర్ట్స్ ఎస్ఇజెడ్ (ఎపిసెజ్) ద్వారా ఐసిఐసిఐ బ్యాంకుకు పాత రుణాన్ని అదానీ చెల్లింపజేసి ఆ బ్యాంకును నెమ్మదిగా తప్పించాడు. వైజాగ్ పోర్టు ఈ ఒప్పందంలో ప్రధాన భాగస్వామి కాగా, ఆ సమాచారాన్ని పోర్టుకు సైతం అదానీ ఇవ్వలేదు. గత అగ్రిమెంట్‌లో రూ.310 కోట్లు ఉన్న వ్యయాన్ని ఒక్కసారిగా రూ.500 కోట్లకు పెంచేసి పోర్టుతో తన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు 2019లో నోటీసులిచ్చారు. రూ.500 కోట్లలో 90 శాతం చెల్లించాలంటూ ఆర్బిట్రేషన్‌కు వెళ్లారు. పోర్టు ఈ వ్యవహారంపై చాకచక్యంతో వ్యవహరించింది. పాత ఒప్పందం ప్రకారం 90 శాతం అంటే రూ.280 కోట్లు చెల్లించాల్సి ఉండగా, పోర్టు అది సాధ్యం కాదని రూ.120 కోట్లు మాత్రమే చెల్లించి బెర్తును స్వాధీన పర్చుకుంటామని కేంద్రానికి అప్పట్లో లేఖ రాసింది. ఈ వ్యవహారంపై అధికార బిజెపి ప్రభుత్వం కొన్నాళ్లపాటు కర్ర పెత్తనం చేసి అదానీకి అనుకూలంగా వ్యవహరించగా, పోర్టు అధికారులు మాత్రం పట్టువిడవకుండా పోరాడారు. ఇలా అదానీ బెర్తును 2021లో స్వాధీనం చేసుకోవడంతో అదానీ కథ కంచికి చేరింది.

తాజాగా ఇక్యూ-1 అదానీ బెర్తుపై వ్యాపారం ఇలా...

అదానీ నుంచి స్వాధీనం చేసుకున్న ఇక్యూ-1 బెర్తుపై నెలకు రూ.10 కోట్లుకు తగ్గకుండా తాజాగా వైజాగ్ పోర్టు వ్యాపారం చేయడం గమనార్హం. 2011 ఆగస్టులో పోర్టుతో ఈ బెర్తు కోసం అదానీ ఒప్పందం చేసుకున్నారు. 28 ఎకరాల్లో ఈ బెర్తును 2014 అక్టోబర్ 24 నాటికి పిపిపిలో అభివృద్ధి చేసి సిద్ధం చేశారు. 2015లో కార్గో హేండ్లింగ్ జరిగింది. 2016 ఫిబ్రవరి నుంచి కార్గో ఆగిపోయింది. అదానీని నుంచి స్వాధీనం చేసుకున్న ఈ బెర్తును పిపిపిపై మరో పది రోజుల్లో వేరే సంస్థకు ఇవ్వనుంది. పది రోజుల క్రితం డబ్ల్యుక్యు 7, 8 బెర్తులకు టెండర్లను పిలిచింది. త్వరలోనే అదానీ పాత బెర్తు సహా మరో రెండు బెర్తులను పిపిపికి ఇవ్వనుంది. మొత్తంగా ఈ టెండర్లలో అదానీకి ఎంట్రీ లేకుండా పోర్టు జాగ్రత్త వహిస్తోంది.

విలేకర్లపై కేసులు ఎత్తివేయాలి

- అనంతలో జర్నలిస్టు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-అనంతపురం

విలేకరులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలని జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మంగళవాం నిరసన చేపట్టారు. అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి డిఐజి కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపియుడబ్ల్యుజె, ఎపి స్ట్రింగర్స్ అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిఐజి ఎం రవిప్రకాశ్ అందుబాటులో లేకపోవడంతో మేనేజరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ సీనియర్ నాయకులు తలారి రామాంజినేయులు, జిల్లా అధ్యక్షులు ఎ షఫివుల్లా, ప్రధాన కార్యదర్శి ఆర్ రామాంజినేయులు మాట్లాడారు. జరుగుతున్న ఘటనలను కవర్ చేయడానికి వెళ్లిన వారిపై సిఐ టి మధు కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మరో ఇద్దరు జర్నలిస్టులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు

జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ కదిరి సిఐ మధు వెనక్కు తగ్గడం లేదు. కదిరి పట్టణంలో మూడ్రోజుల క్రితం జరిగిన ఘటనపై కేసులు నమోదువుతూనే ఉన్నాయి. మంగళవారం నాడు మరో 32 మంది టిడిపి నాయకులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇందులో మరో ఇద్దరు జర్నలిస్టులు టివి5 వలీ, టివి9 రిపోర్టర్ రాము ఉన్నారు.

టిటిడి భక్తులకు ముఖ ఆధారిత గుర్తింపు

- నేటి నుంచి ప్రయోగాత్మకంగా అమలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి సర్వదర్శనం, లడ్డూ ప్రసాదం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా బుధవారం నుంచి తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు టిటిడి తెలిపింది. ఈ మేరకు టిడిపి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీవారిని దర్శించుకునే ప్రతి భక్తునికీ ముఖ గుర్తింపు చేసేలా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్లే వారికి ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి లడ్డూలు జారీ చేస్తామని పేర్కొంది. ఈ విధానం వల్ల దళారుల బెడద అరికట్టడానికి మరింత అవకాశం లభిస్తుందని టిటిడి తెలిపింది.

మనిషిని ఎఐ భర్తీ చేయలేదు

- నారాయణమూర్తి వెల్లడి

న్యూఢిల్లీ : మనుషులు చేసే పనిని కృత్రిమ మేథస్సు (ఎఐ) భర్తీ చేయలేదని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణ మూర్తి అన్నారు. మంగళవారం ఆయన ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఫౌండేషన్ డే కార్యక్రమంలో మాట్లాడుతూ.. చాట్‌జిపిటి తరహా ఎఐలు మనుషుల పనులను భర్తీ చేయలేవన్నారు. అయితే.. సాంకేతికత వల్ల మనుషుల జీవితం మరింత సులభతరం కానుందన్నారు. కంప్యూటర్ వచ్చిన తొలి రోజుల్లో ఇలాంటి అభిప్రాయాలే వచ్చాయని.. కానీ అవి మన జీవితాన్ని సులభతరం చేశాయన్నారు. ఎఐ వల్ల మనిషికి మరింత ఖాళీ సమయం దొరకుతుందన్నారు.

చాట్‌జిపిటిలో ఉద్వాసనలు

కొద్ది రోజుల్లోనే ఎఐ టూల్ చాట్‌జిపిటి విశేష గుర్తింపు పొందినప్పటికీ.. తాజాగా ఆ సంస్థలోనూ ఉద్యోగులకు ఉద్వాసనలు ఉండబోతున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. చాట్‌జిపిటిలో క్రమంగా ఉద్యోగాలను తిరిగి తొలగిస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రూ.రెండు లక్షల కోట్లు పెట్టుబడులు లక్ష్యం

- విశాఖలో 3, 4 తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్ , కార్యదర్శి సృజన

రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు లక్ష్యంతో విశాఖపట్నం వేదికగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. విశాఖలోని ఓ హోటల్‌లో మంగళవారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ - 2023పై విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మార్చి మూడు, నాలుగు తేదీల్లో ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రానికి పారిశ్రామికంగా ఉన్న అవకాశాలు, సహజ సిద్ధంగా ఉన్న వనరులు, మౌలిక సదుపాయాలు, వివిధ రకాల ప్రత్యేకతలను ఈ సమ్మిట్ ద్వారా పెట్టుబడిదారుల దృష్టిలో ఉంచుతామని తెలిపారు. 11 ఇండస్ట్రియల్ కారిడార్లు దేశంలో అభివృద్ధి చెందగా అందులో మూడు ఎపిలోనే ఉన్నాయన్నారు. ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ సెక్టార్, ఐటి, అగ్రికల్చర్ ఫుడ్ ప్రోసెసింగ్, మెడికల్ అండ్ హెల్త్ సెక్టార్, పెట్రోలియం అండ్ పెట్రో కెమికల్స్, టూరిజం హాస్పిటాలిటీ, ఎంఎస్ఎంఇ స్టార్టప్, మౌలిక సదుపాయాలు, ఉన్నత విద్య, తదితర వాటిలో పెట్టుబడులు పెట్టడానికి అనువైన రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందన్నారు. మూడున ఉదయం ఘనంగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నడుస్తున్న భారీ పరిశ్రమలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తొలుత సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రధానమైన 14 రంగాల పరిశ్రమలతో ఈ ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. నాలుగున మధ్యాహ్నం 12.30 గంటలకు పెట్టుబడులకు సంబంధించిన ఎంఒయులు జరుగుతాయన్నారు. దేశంలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, 20 నుంచి 25 దేశాలకు చెందిన ప్రతినిధులు, 12 నుంచి 14 మంది అంబాసిడర్లు, వివిధ దేశాలకు సంబంధించి మరో ఎనిమిదిమంది అతిథులు సమ్మిట్‌కు వస్తున్నట్లు చెప్పారు. యూరోపియన్ యూనియన్ నుంచి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తరలివస్తున్నారన్నారు. హాజరయ్యే ప్రముఖుల్లో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్, మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతమ్ అదానీ వంటి వారున్నారని తెలిపారు. ఈ సమ్మిట్‌లో పారిశ్రామికవేత్తలు ఎవరైతే ఎంఒయు చేసుకుంటున్నారో, రానున్న ఆరు నెలల్లో పరిశ్రమల స్థాపనకు ఎవరైతే ముందడుగు వేస్తారో అలాంటి వారికి అదనపు ప్రోత్సాహం, ఇన్సెంటివ్ అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. మారిటైం బోర్డు ద్వారా రూ.15 వేల కోట్లతో రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పోర్టులకు అనుసంధానంగా పక్కనే ఇండస్ట్రియల్ అభివృద్ధి కోసం ఐదు వేల ఎకరాలు చొప్పున కేటాయిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 21 రోజుల్లో సింగిల్ విండో సిస్టం ద్వారా పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో ఎపి పరిశ్రమల శాఖ కార్యదర్శి సృజన పాల్గొన్నారు.

ఐడియాస్2ఐటితో ఐడియాఆర్‌ఎక్స్ జట్టు

హైదరాబాద్ : హై ఎండ్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ కంపెనీ ఐడియాస్2ఐటితో హెల్త్‌టెక్ స్టార్టప్ ఐడియాఆర్‌ఎక్స్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించాయి. ఇందులో భాగంగా అధికారికంగా ప్లెడ్జ్2 ప్రొఫెల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఆర్థిక మందగమనం, ఉద్వాసనలతో సతమతమవుతున్న టెక్ నిపుణులకు అవసరమైన మద్దతు అందించడంతో పాటుగా అప్‌స్కిల్లింగ్‌తో నూతన అవకాశాలను అందించడం, వారి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూనే వ్యాపారవేత్తలుగా మారే అవకాశాలను అందించ నున్నట్లు తెలిపాయి. ఉద్యోగాల కోసం వెదకడంలో ప్లెడ్జ్2ప్రొపెల్ సహాయపడుతుందని.. కానీ.. జాబ్ గ్యారెంటీ మాత్రం ఇవ్వదని పేర్కొన్నాయి.

500 గోల్డ్ లోన్ శాఖలకు విస్తరణ

కొటాక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడి

ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు కొత్తగా 100 గోల్డ్ లోన్ శాఖలను ఏర్పాటు చేసినట్లు కొటాక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడించింది. దీంతో దేశంలో 500 శాఖల మైలురాయికి చేరినట్లయ్యిందని ఆ బ్యాంక్ తెలిపింది. ప్రస్తుత మార్చి ముగింపు నాటికి మరో 50 శాఖలను తెరువాలని లక్ష్యంగా పెటుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 253 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిపింది. పసిడి రుణాలు వ్యక్తిగత, వ్యాపార అవసరాలను తీర్చడంలో కీలకంగా మారాయని కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కమర్షియల్ బ్యాంకింగ్ హెడ్ మనీష్ కొఠారి పేర్కొన్నారు.

4న ఎపి అభివృద్ధి అధ్యయన వేదిక ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో వివిధ రంగాల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఎపి అభివృద్ధి అధ్యయన వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రమణ్యం తెలిపారు. మార్చి 4న విజయవాడలోని హోటల్ ఐలాపురంలో ఈ అధ్యయన వేదికను ప్రారంభిచనున్నట్లు చెప్పారు. గుంటూరులోని జనచైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాలు, చేపట్టిన విధానాలు, సాధించిన ఫలితాలు, అవకాశాలు, సవాళ్లకు సంబంధించిన విషయాలను ఈ వేదిక విమర్శనాత్మకంగా, ప్రజాహితం లక్ష్యంగా అధ్యయనం చేస్తుందన్నారు. చట్టబద్ధ పాలన, గ్రామ స్వరాజ్, అభివృద్ధి వికేంద్రీకరణ, అవినీతి రహిత సమాజ స్థాపన కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ వేదిక వర్తమాన సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలపై వివిధ ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయనుందన్నారు. సామాజిక ప్రజాస్వామ్యాన్ని, సర్వతోముఖమైన అభివద్ధిని రాష్ట్ర ప్రజలు సాధించే దిశగా కృషి చేయనుందని వివరించారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, ఉద్యోగ ఉపాధి కల్పన, వ్యవసాయ పారిశ్రామిక రంగాల పురోగతి, అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి, రాజకీయ పార్టీల పనితీరు, ప్రజాస్వామ్య పరిపుష్టి తదితర అంశాలపై నిష్ణాతులతో చర్చ గోష్టులు నిర్వహించి ప్రచారాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

శౌరికి పిపిఓ కాపీని అందజేస్తున్న అధికారులు

ఉద్యోగ విరమణ రోజే శౌరికి పిపిఓ అందజేత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజాశక్తి ఉద్యోగిగా సుదీర్ఘకాలం పనిచేసిన పి శౌరి మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనరు శ్రీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో శౌరికి పిఎఫ్ పెన్షన్ ఆర్డర్ (పిపిఓ) కాపీని ఇన్‌స్పెక్టర్ పి జవహర్‌లాల్ అందజేశారు. పిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ విటి తోడరమల్, పిఎఫ్ కార్యాలయ ఎస్ఎస్ఓ టిఎమ్‌కెవి శేష్, పిఎఫ్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత, జౌళి శాఖ కమిషనరేట్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న పి.బాలకృష్ణ

చేనేత కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని, నేతన్న నేస్తం, చేనేతపై జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా మంగళగిరిలోని చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద చేనేత కార్మికులు మంగళవారం ధర్నా చేశారు. ఎపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నాలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ.. 2023-24 రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.రెండు వేల కోట్లు కేటాయించాలని, ప్రతి చేనేత కార్మికునికీ నేతన్ననేస్తం పథకాన్ని వర్తింపజేయాలని, మగ్గం షెడ్డుతో కూడిన ఇల్లు ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌తోపాటు పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 45 ఏళ్లకు పింఛను ఇవ్వాలని, సహకార సంఘాలకు బకాయిలు విడుదల చేయాలని, ఏడాదికి బడ్జెట్లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ నాయక్‌కు అందజేశారు. ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రామారావు, కె.వెంకటేశ్వరరావు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వెలువడినది

బ్రాంచీలు
విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610//24/25

BGRR/PvtSale/2022-23 — NOTICE FOR PRIVATE SALE OF GOLD — 28/02/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-03-2023 as shown below:

Br.Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur- 522 002 Ph.No: 91-863-2332277:- 16716100050817. **Br.Tirupati : D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road,Tirupati-517 507 Ph:91-877-2231361:-** 16836400059548,16836400059555,16836400059217,16836400059522. **Br.Vizianagaram: Door No.19-6-10, Fort Road, Vizianagram- 535 002 Ph:08922234424:-** 23446400000590,23446400000772.

Bangalore 28-02-2023 — Vice President & Zonal Head

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625 Web: www.federalbank.co.in

BGRR/Online Auction/2022-23 — PUBLIC NOTICE GOLD AUCTION — 28/02/2023

Notice is hereby given to the public in general and the account holders in particular that e-auction of the pledged gold ornaments in the below mentioned account/s will be conducted by Federal Bank Ltd, on 14.03.2023 through online portal, https://gold.samil.in Interested buyers may log on to the auction portal or contact the Bank at contact@federalbank.co.in for further information. In case e-auction is not materialised for any reason on the date mentioned above, with respect any or all items of the pledged ornaments, Bank shall be conducting private sale of the items on any subsequent date/s without further notice.

Br. Anantapur :- 23416800000268(2222527). **Br. Gajuwaka :-** 16876100106421(2202270),16876800002029(2127283),16876800002052(2149385),16876800002813(2215819),16876800002839(2215820),16876800002847(2215821),16876800003027(2216871),16876800003308(2219648),16876800003332(2220183),16876800004322(2231074),16876800005543(2123438),16876800006376(2248753). **Br. Kurnool :-** 22986800000188(2223504). **Br. Kakinada :-** 16266800000761(2224451),16266800001140(2223998),16266800001397(2236462),16266800001405(2236463). **Br. Tirupati :-** 16836100075711(2248704), 16836800001371(2202414), 16836800001710(2210678), 16836800001967(2213362), 16836800002528(2152541), 16836800004433(2246039). **Br. Guntur :-** 16716800001417(2206567),16716800002704(2223738),16716800002712(2223739),16716100051039(2228036),16716800003363(2167302). **Br. Vijayawada :-** 11526100569285(2207078),11526100570218(2123177),11526200201888(2210475),11526200201896(2210473),11526200201904(2210474),11526800005564(2101194),11526800005747(2217912),11526800005895(2214471),11526800006034(2145697),11526800006448(2226378),11526800006554(2225900),11526800006844(2231071),11526800006851(2231072),11526800006869(2231073),11526800006992(2231088),11526800007602(2238159),11526800007701(2239695),11526800007735(2240003),11526800008436(2102469),11526800012784(2179987). **Br. Nellore :-** 16686800000141(2218102). **Br. Vijayawada/Patamata :-** 14606100282225(2151625),14606200099354(2220899),14606200099362(2220900),14606200099370(2220901),14606200099388(2220902),14606200099396(2220903),14606200099420(2222349),14606200099438(2222350),14606200099446(2222351),14606200099453(2222352),14606200099461(2222353),14606800000802(2207310),14606800000810(2209315),14606800001206(2219774),14606800001495(2221720),14606800002824(2098811). **Br. Visakhapatnam :-** 12356100485095(2211949),12356100485855(2227888),12356100488230(2278481),12356100489733(2293016),12356800005250(2155556),12356800005268(2159071),12356800005276(2154871),12356800005870(2175888),12356800005888(2172458),12356800005896(2172457),12356800006431(2211790),12356800006589(2212043),12356800006787(2212918),12356800007561(2094694),12356800009658(2184198),12356800009799(2230090),12356800009831(2230091),12356800009849(2230092),12356800009856(2230093),12356800009864(2230094),12356800009906(2231537),12356800010078(2187249),12356800010136(2232257),12356800010193(2232258),12356800010201(2232259),12356800010219(2232260),12356800010912(2189919),12356800012017(2241175),12356800012611(2162656),12356800013239(2157812),12356800013247(2211556),12356800013312(2247040),12356800017008(2268917),12356800017677(2208577),12356800023220(2187250),12356800024293(2299921),12356800024327(2227885). **Br. Rajahmundry :-** 13416100112922(2233013).

Bangalore 28-02-2023 — For The Federal Bank Ltd — Vice President & Zonal Head

సంపాదకీయం

కక్షసాధింపు !

ఢిల్లీ ఉపముఖ్యమంత్రిని లిక్కర్ పాలసీ కేసులో అరెస్టు చేయడం ముమ్మాటికీ కక్షసాధింపు చర్య! దేశ సంపదను అదానీ గ్రూపు కొల్లగొట్టడానికి బిజెపి కేంద్రప్రభుత్వం, ప్రధాని మోడీ అండదండలే కారణమని లోకం ఘోషిస్తున్న నేపథ్యంలో దాన్ని పక్కదారిపట్టించేందుకే ఈ అరెస్టు అన్నదీ సత్యదూరం కాదు. ఢిల్లీతోపాటు పంజాబ్‌లోనూ అధికారంలోకి వచ్చి, ఇటీవల ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపిని ఓడించిన ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకునపెట్టేందుకే కీలక నేతలను అరెస్టు చేస్తున్నారు. ఏడు నెలల క్రితం ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్రజైన్ అరెస్టయి జైలులో ఉన్నారు. ఆప్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న విద్య, వైద్య శాఖలతోసహా 18 శాలు నిర్వహిస్తున్న ముఖ్యనేతను అరెస్టు చేయడం వేధింపు చర్యగానే భావించవలసి వుంటుంది. నిర్బంధంలోని మంత్రుల రాజీనామాలను ఆమోదించిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇది కేవలం పరిపాలనా చర్యల్లో భాగమే తప్ప నేరాంగీకారం కాదని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష పార్టీలను ప్రత్యర్థులుగా, శత్రువులుగా చూసే సంస్కృతి గతంలోనూ ఉన్నా... అది మోడీ ప్రభుత్వ హయాంలో పరాకాష్టకు చేరింది. ఆయా పార్టీలతోపాటు వ్యవస్థలపై కూడా యుద్ధం ప్రకటించిన పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ ముక్తభారత్... ప్రతిపక్ష ముక్తభారత్... అని పిలుపునిచ్చి... రాజకీయ ప్రసంగాలు చేయడం ఒక ఎత్తయితే... తెరవెనుక సాగే లావాదేవీలు... తెరముందు ఆయుధాల్లా సిబిఐ, ఇడి, ఐటి, అరెస్టులు మరో ఎత్తుగా ఉన్నాయి. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ)-2002కి 2009, 2012, 2019లో సవరణలు చేశారు. మొదట్లో ఆరు చట్టాల ప్రకారం 40 నేరాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునే అధికారం ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 30 చట్టాలు-140 నేరాలకు చేరింది. యుపిఎ హయాంలో మనీలాండరింగ్ కేసులలో 112 ఇడి సోదాలు నిర్వహించగా, 2014 తరువాత మోడీ హయాంలో 26 రెట్లు పెరిగి 2,974కి చేరింది. యుపిఎ హయాంలో 26 మంది కీలక నేతలపై ఇడి చర్యలు తీసుకుంటే వారిలో 14 మందే ప్రతిపక్ష నేతలు. కానీ, మోడీ హయాంలో 121 మంది ప్రముఖ రాజకీయ నేతలపై ఇడి దర్యాప్తు చేస్తే.. వారిలో 115 మంది ప్రతిపక్ష పార్టీల వారే. 2011-16 మధ్య ఐటి కేసులకు సంబంధించి 7.3 శాతం శిక్షలు పడగా, 2016-20 మధ్య 2.34 శాతం మందికి మాత్రమే శిక్షలు పడటం గమనార్హం. బిజెపికి తామే ప్రత్యామ్నాయమన్న మమతాబెనర్జీ నారదా, శారదా స్కామ్‌లు ముందుకు రావడంతో ఆర్ఎస్ఎస్‌ను, మోడీని పొగడటం.. కేసులు నెమ్మదించడం... కనిపిస్తూనే ఉంది. ఆ పార్టీ నుంచి బిజెపిలో చేరగానే ఆ పార్టీ శాసన సభాపక్ష నేతగా మారిపోయిన సువేందు అధికారిపై కేసుల జాడే లేదు. ఇటీవల రాయ్‌పూర్‌లో జరిగిన ఎఐసిసి ప్లీనరీకి హాజరయ్యేందుకు బయల్దేరిన కాంగ్రెస్ నాయకుడు పవన్‌ఖేరాను మోడీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న సాకుతో ఢిల్లీలో విమానం నుంచి దించి మరీ అస్సాం పోలీసులు కక్షపూరితంగా అరెస్టు చేశారు.

ఇక... అదానీ వ్యవహారమే కాదు... బిజెపి పాలిత రాష్ట్రాలపై సిబిఐ, ఇడి, ఐటిలు కన్నెత్తిచూసిన దాఖలాల్లేవు. 40 శాతం కమీషన్ల అంటూ ప్రచారం సాగుతున్న కర్ణాటక, యడ్యూరప్ప, గాలి జనార్ధనరెడ్డి అవినీతి, అసలు వారి దృష్టిలోనే లేదు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు 2014, 15లో సిబిఐ, ఇడి విచారణ ఎదుర్కొన్న హిమంత బిశ్వశర్మ బిజెపిలో చేరి, అస్సాం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతిపక్షాల్లో ఉంటే కేసులు... కాషాయ పార్టీలో చేరితే పదవులు... అన్నట్టుగా తీరు సాగుతోంది. ఇటీవల తెలంగాణా ఫామ్ హౌస్ కేసులో ఎమ్మెల్యేల కొనుగోలు కోసం రంగంలోకి దిగిన కాషాయ పెద్దల సంగతిని లోకమంతా చూసింది. తమ పార్టీ గంగానది అని, ఆ పార్టీలో చేరితే పాపాలన్నీ పోతాయని ఇటీవల త్రిపుర సిఎం మాణిక్ సాహా వ్యాఖ్యానించారు. పాపాలు పోవడమేమో కానీ, అవినీతికి, అక్రమాలకూ, ఆశ్రిత పక్షపాతానికీ పరాకాష్టగా కాషాయ పార్టీ రూపాంతరం చెందింది. చట్టబద్ధ పాలనకు ఆటంకంగా ఆ పార్టీ చర్యలు పరిణమించాయి. వాటిని ప్రతిఘటించడం... ఉద్యమించడం ద్వారానే... ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం సాధ్యమవుతుంది.

మహాత్ముని మాట

మనిషి చేసిన చెడ్డపనుల్లో అన్నింటి కంటే హేయమైనది మానవజాతిలో సగమైన స్త్రీలను హింసించడమే. దీనికంటే దిగజారుడైన, క్రూరమైన, దిగ్భ్రాంతి కలిగించేది ఇంకొకటి లేదు.

\- గాంధీజీ

అంతర్జాతీయం

అమెరికన్ నగరంలో కులవివక్ష నిషేధం

సిస్కో కంపెనీలో పని చేస్తున్న దళిత సామాజిక తరగతికి చెందిన ఒక ఇంజనీరు అదే కంపెనీలో మేనేజర్లుగా పని చేస్తున్న మరో ఇద్దరు అగ్రకులాలుగా పరిగణించే వారు తన పట్ల వివక్ష చూపారన్న ఫిర్యాదు మీద సదరు కంపెనీ ఎలాంటి చర్య తీసుకోకపోగా తమ దగ్గర అలాంటి వివక్ష లేదని చెప్పుకుంది. ఫిర్యాదు చేసిన దళితుడిని పక్కన పెట్టింది. ఈ వార్త వెల్లడికాగానే అమెరికాలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న 'ఈక్వాలిటీ లాబ్స్'కు... ఫేస్‌బుక్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబిఎం వంటి కంపెనీలలో కూడా అలాంటి పరిస్థితి ఉందంటూ అనేక ఫిర్యాదులు అందాయి. ఒత్తిడి పెరగటంతో సిస్కో సంస్థ జరిపిన విచారణలో వివక్ష నిజమే అని తేలింది. అమెరికాలో ఉన్న చట్టాల ప్రకారం కులం, తెగలకు సంబంధించి ఎలాంటి రక్షణ చట్టాల్లో లేనందున ఈ కేసును కొట్టివేయాలని కోర్టును కోరింది. ఈ కేసులో ఒక పక్షంగా చేరిన ఒక హిందూత్వ సంస్థ హిందూయిజానికి వివక్షకు సంబంధం లేదంటూ వాదనలు చేస్తున్నది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది.

ఎక్కడైతే కుల వివక్ష పాటించబడుతున్నదో దానికి భారతీయులు కారణం కావటం సిగ్గుతో తల దించుకోవాల్సిన అంశం. ఎక్కడైతే అంటరానితనం మీద గళమెత్తారో అక్కడ కమ్యూనిస్టులు ఉండటం సగర్వంగా తల ఎత్తుకొనే పరిణామం. అమెరికాలో ఇప్పుడు జరిగింది అదే. కొద్ది రోజుల క్రితం కులవివక్షను నిషేధిస్తూ తీర్మానం చేసిన అమెరికాలోని ఏకైక నగరంలో సియాటిల్ కాగా అందుకు ఆద్యురాలు, కమ్యూనిస్టు కౌన్సిలర్ క్షమా సావంత్ అనే 49 సంవత్సరాల భారతీయ మహిళ. తొలిసారి ఎన్నికైనపుడు కనీస వేతనం గంటకు 15 డాలర్ల కంటే తక్కువ ఉండరాదంటూ ఆమె ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. దాంతో అనేక నగరాల్లో అలాంటి తీర్మానాలకు తెర లేచింది. ఇప్పుడు కులవివక్షపై నిషేధం విధించాలంటూ ఆమె ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది. ఒక కమ్యూనిస్టుగా బాధ్యతల నిర్వహణలో సహజంగానే ఆమె కార్పొరేట్ల ఆగ్రహానికి గురయ్యారు. కౌన్సిలర్‌గా వెనక్కు పిలవాలంటూ తప్పుడు ఆరోపణలు చేసి ఓటింగ్ నిర్వహించారు. దానిలో కూడా ఆమె మెజారిటీ సాధించి తన సత్తాను చాటుకున్నారు. రాజీపడని ఒక సోషలిస్టును పదవి నుంచి తొలగించేందుకు చేసిన యత్నాలంటూ బ్రిటన్‌కు చెందిన ఇండిపెండెంట్ పత్రిక "అమెరికాకు మరింత మంది కమ్యూనిస్టుల అవసరం ఏమిటి?" అనే శీర్షికతో 2021 డిసెంబరు 14న ఒక విశ్లేషణ రాసింది. కరోనా ఆంక్షలు అమల్లో ఉన్నపుడు మేయర్ ఇంటి ముందు ఒక నిరసన ప్రదర్శనలో మాట్లాడినందుకు గాను ఆమెను కౌన్సిలర్‌గా తొలగించాలని చూశారు. బడా వాణిజ్యవేత్తలు, మితవాదులు, కార్పొరేట్ మీడియా, రాజకీయవేత్తలు, కోర్టులు ఆమెను వదిలించుకోవాలని చూసినట్లు ఆ పత్రిక రాసింది.

ఎం. కోటేశ్వరరావు

అమెరికా, ఐరోపా దేశాల్లో ఆఫ్రికన్లు, ఆసియన్లు, శ్వేతేతరులందరూ జాత్యహంకారానికి గురవుతున్నారు. భారతీయులు కూడా దానికి గురౌతున్నారు. కానీ వారిలో అగ్రకులం అనుకొనే వారు అక్కడ కూడా మిగతా వారి పట్ల కులవివక్షను పాటిస్తున్నారు. వీరిలో ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఉన్నారు. అమెరికాలో భారత సంతతికి చెందిన వారు మొత్తం పాతికలక్షల మంది వున్నారు.

సిస్కో కంపెనీలో పని చేస్తున్న దళిత సామాజిక తరగతికి చెందిన ఒక ఇంజనీరు అదే కంపెనీలో మేనేజర్లుగా పని చేస్తున్న మరో ఇద్దరు అగ్రకులాలుగా పరిగణించే వారు తన పట్ల వివక్ష చూపారన్న ఫిర్యాదు మీద సదరు కంపెనీ ఎలాంటి చర్య తీసుకోకపోగా తమ దగ్గర అలాంటి వివక్ష లేదని చెప్పుకుంది. ఫిర్యాదు చేసిన దళితుడిని పక్కన పెట్టింది. ఈ వార్త వెల్లడికాగానే అమెరికాలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న 'ఈక్వాలిటీ లాబ్స్'కు...ఫేస్‌బుక్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబిఎం వంటి కంపెనీలలో కూడా అలాంటి పరిస్థితి ఉందంటూ అనేక ఫిర్యాదులు అందాయి. ఒత్తిడి పెరగటంతో సిస్కో సంస్థ జరిపిన విచారణలో వివక్ష నిజమే అని తేలింది. అమెరికాలో ఉన్న చట్టాల ప్రకారం కులం, తెగలకు సంబంధించి ఎలాంటి రక్షణ చట్టాల్లో లేనందున ఈ కేసును కొట్టివేయాలని కోర్టును కోరింది. ఈ కేసులో ఒక పక్షంగా చేరిన ఒక హిందూత్వ సంస్థ హిందూయిజానికి వివక్షకు సంబంధం లేదంటూ వాదనలు చేస్తున్నది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది.

తాజాగా సియాటిల్ నగరపాలక సంస్థ చేసిన నిర్ణయం ఈ కేసును ఎలా ప్రభావితం చేస్తుందో చూడాల్సి ఉంది. సిలికాన్ వ్యాలీలో "అగ్రహార వ్యాలీలు" ఉన్నాయని 'ఈక్వాలిటీ లాబ్స్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తనిమొళి సౌందరరాజన్ చెప్పారు (మన దేశంలో అగ్రహారాలు వివక్షకు ప్రతిరూపాలుగా ఉన్నందున ఆమె అలా వర్ణించారు. ఇప్పుడు అగ్రహారాలు లేని చోట్ల కూడా వివక్ష పాటించే వారందరికీ అది వర్తిస్తుంది). అమెరికాలోని స్వామి నారాయణ సంస్థ న్యూజెర్సీలో దేవాలయ నిర్మాణం కోసం రెండు వందల మంది బలహీన వర్గాలకు చెందిన వారిని అక్కడికి తీసుకుపోయి గంటకు కేవలం 1.2 డాలర్లు మాత్రమే ఇస్తూ సంవత్సరాల తరబడి పని చేయిస్తున్నట్లు అక్కడి మీడియా వెల్లడించింది. సిస్కో, ఈ దేవాలయ నిర్మాణంలో వెట్టి కార్మికుల కేసు ఇంకా పరిష్కారం కాలేదు.

'ఈక్వాలిటీ లాబ్స్' 2016లో నిర్వహించిన ఒక సర్వేలో దిగువ కులాలుగా పరిగణించబడుతున్న తరగతులకు చెందిన వారిలో 41 శాతం మంది వివక్షకు గురవుతున్నారని చెప్పినట్లు తేలింది. అమెరికా స్కూళ్లు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలలో ఈ సర్వే జరిగింది. పని స్థలాల్లో వివక్షకు గురైనట్లు 67 శాతం చెప్పారు. మొత్తంగా దక్షిణాసియా వారు వివక్షకు గురవుతున్నప్పటికీ వారిలో అగ్రకులాలకు చెందిన వారు నామమాత్రంగా ఉన్నారని సర్వే తెలిపింది. కార్నెగీ సంస్థ 2020లో జరిపిన సర్వేలో అమెరికాలో జన్మించిన వారితో పోలిస్తే వలస వచ్చిన వారిలో ఎక్కువ మంది తమ కుల గుర్తింపును గట్టిగా చెప్పినట్లు తెలిసింది. పదిలో ఎనిమిది మంది తాము అగ్రకుల హిందువులమని చెప్పుకున్నారట. వివక్ష గురించి అడిగిన ప్రశ్నకు అమెరికాలో శ్వేతజాతి వివక్ష అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పని భారత సంతతికి చెందిన వారిలో 73 శాతం మంది చెప్పారు. అయితే భారత్‌లో హిందూత్వ మెజారిటీ వివక్ష ఇక్కడి ప్రజాస్వామ్యానికి ముప్పని వారిలో 53 శాతం మాత్రమే చెప్పారట.

అమెరికా, ఇతర దేశాలలో ఉన్న దళితులు తాము ఎదుర్కొంటున్న వివక్ష, అవమానాలకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. సామాజిక మాధ్యమ వేదికలను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు, బాధితులకు ఆసరాగా నిలుస్తున్నారు. అలాంటి వారిలో సెల్వీ రాజన్ ఒకరు. ఆమె ఆర్గనైజ్ పేరుతో కుల వివక్ష వ్యతిరేక శక్తులను సమీకరిస్తున్నారు. ఆమె తలిదండ్రులు కులవివక్షను తప్పించుకొనేందుకు అమెరికా వలస వెళ్లారు. తాము భారత్ నుంచి అమెరికా వచ్చినా అక్కడా కుల ముద్ర వెంటాడుతోందని సెల్వీ ఆవేదన చెందారు. తన అనుభవం గురించి చెబుతూ దళితులు అమెరికాకు రావటం అరుదుగా ఉంటున్న స్థితిలో తనను అగ్రకులస్తురాలిగా భావించారన్నారు. ఒక ఆసియన్‌గా శ్వేతజాతి దురహంకారానికి గురైనట్లు చెప్పారు. తన రూమ్మేట్‌గా ఉన్న ఒక బ్రాహ్మణ యువతి తన వంట పాత్రల్లో మాంసం కాదు కదా గుడ్లు కూడా ఉడికించటానికి వీల్లేదని చెప్పినట్లు వెల్లడించారు. అమెరికాలో కూడా కులాన్ని పాటిస్తున్నందున ఇతరుల మాదిరే తోటి భారతీయుల ముందు కులాన్ని దాచుకోవాల్సి వచ్చిందన్నారు. కులతత్వానికి వ్యతిరేకంగా పోరాడకపోతే అమెరికాలో కూడా అది పాతుకుపోతుంది. అమెరికాలో జాత్యహంకారం, భారత్‌లో కులతత్వానికి దగ్గరి పోలికలు ఉన్నాయని రెండూ అణచివేతకు పాల్పడేవే అన్నారు.

2018లో జరిపిన ఒక సర్వే ప్రకారం 26 శాతం మంది దక్షిణాసియా వాసులు భౌతికదాడులకు గురైనట్లు, 59 శాతం మంది కులపరమైన వివక్షకు గురైనట్లు, సగం మంది తాము దళితులమని వెల్లడైతే దూరంగా పెడతారని భయపడినట్లు తేలింది. 2003లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని భారత అధ్యయన కేంద్ర సర్వే ప్రకారం భారత్ నుంచి వలస వచ్చిన వారిలో దళితులు కేవలం 1.5 శాతమే అని 90 శాతం మందికి పైగా తాము ఆధిపత్య కులాలకు చెందిన వారిగా చెప్పినట్లు తేలింది. అమెరికాలో జన్మించిన భారత సంతతివారితో పోలిస్తే వలస వచ్చిన వారితో కులవివక్ష సమస్య ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. ప్రీతి మేషరామ్ అనే దళిత యువతి అమెరికాలో తన అనుభవం గురించి చెబుతూ పార్టీలు జరుపుకునే సమయంలో ప్రతి గదిలో ఉన్నవారిని పలుకరించి కులం గురించి తెలుసుకున్నవారు తన వద్దకు వచ్చేసరికి ఇబ్బంది పడేవారని, కారణం తాను దళితురాలినని తెలియటమే అన్నారు. తనపై జరిగిన అత్యాచారం గురించి ఆమె వివరిస్తూ గ్రామాల్లో పొలాల్లో పని చేసే దళిత స్త్రీల శరీరాలకు తామే యజమానులమన్నట్లు ప్రవర్తించే భూస్వాముల మాదిరి ఒక అగ్రకుల విద్యార్థి తన పట్ల ప్రవర్తించాడని, ఆ విషయాన్ని అగ్రకులానికి చెందిన తన రూమ్మేట్‌కు చెబితే నమ్మకుండా తిట్టిందని మేషరామ్ చెప్పింది. రుజువు చేసే అవకాశాలు లేనందున ఫిర్యాదు చేయలేదని చెప్పింది.

అమెరికా లోని దళితుల గురించి 'ఈక్వాలిటీ ల్యాబ్స్' జరిపిన సర్వే విశ్లేషణ ఫలితాలు ఇలా ఉన్నాయి. సర్వేలో పాల్గొన్నవారిలో 25 శాతం మంది భౌతిక లేదా దూషణ దాడికి గురయ్యారు. చదువుకొనేటపుడు ప్రతి ముగ్గురిలో ఒకరు వివక్షను అనుభవించారు. పని ప్రాంతాల్లో మూడింట రెండు వంతుల మంది పట్ల అనుచితంగా వ్యవహరించారు. అరవై శాతం మంది కులపరమైన జోక్స్ లేదా మాటలను ఎదుర్కొన్నారు. నలభై శాతం మంది దళితులు, 14 శాతం మంది శూద్రులను పని స్థలాల్లో ఎందుకు వచ్చారన్నట్లుగా చూశారు. తమ కులం కారణంగా వాణిజ్యంలో వివక్షకు గురైనట్లు 14 శాతం మంది దళితులు చెప్పారు.తమ కులం కారణంగా అమ్మాయిలు తమతో రొమాంటిక్ రిలేషన్‌షిప్‌కు తిరస్కరించినట్లు 40 శాతం మంది చెప్పారు. తమ కులాన్ని ఎక్కడ వెల్లడిస్తారో అనే భయం ప్రతి ఇద్దరు దళితుల్లో ఒకరు, ప్రతి నలుగురు శూద్రుల్లో ఒకరిలో ఉన్నట్లు వెల్లడైంది. అయితే అనేక మంది కులవివక్షను వ్యతిరేకిస్తూనే ఆత్మన్యూనతకు లోనుకాకుండా తమ కులం గురించి గర్వంగా చెప్పుకొనే దళితులు కూడా గణనీయంగా ఉన్నారు. ప్రపంచీకరణలో దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలతో పాటు ప్రపంచవ్యాపితం అవుతున్న కులవివక్ష మహమ్మారికి వ్యతిరేకంగా దాన్ని వ్యతిరేకించే అందరితో కలసి పోరాడాల్సి ఉంది.

మహారాష్ట్రకు చెందిన తమిళ కుటుంబానికి చెందిన క్షమా సావంత్ ముంబైలో చదువుకున్నారు. అక్కడ ఆమెకు వామపక్ష భావాలు వంటబట్టాయి. భర్త వివేక్ సావంత్‌తో కలసి సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా అమెరికా వెళ్లిన ఆమె అక్కడ అర్ధశాస్త్రం చదుకొని బోధనా వృత్తిని చేపట్టారు. సోషలిస్టు ప్రత్యామ్నాయం అనే ఒక కమ్యూనిస్టు పార్టీలో 2006లో చేరారు. ప్రస్తుతం ఆమె డెమొక్రటిక్ సోషలిస్టు పార్టీలో ఉన్నారు. సియాటిల్ నగరపాలక సంస్థకు తొలిసారిగా 2013లో ఎన్నికైన క్షమా ఈ ఏడాది ఆఖరి వరకు కౌన్సిలర్‌గా ఉంటారు. ప్రస్తుతం ఉన్న తొమ్మిది మందిలో ఆమే సీనియర్. వచ్చే ఎన్నికలలో తాను పోటీలో ఉండనని, కార్మిక ఉద్యమాల నిర్మాణానికి అంకితమౌతానని ఆమె ప్రకటించారు. మహిళలకు మాత్రమే ఆడవాళ్ల సమస్యలు తెలుస్తాయని, అలాగే దళితులకు మాత్రమే దళితుల సమస్యలు తెలుస్తాయని మిగతావారికి మాట్లాడే అర్హత లేదన్నట్లుగా వాదించేవారిని దళితురాలు కాని క్షమా సావంత్ ఆచరణ ఆలోచింపచేస్తుందా? ఎవరికైనా స్పందించే హృదయం, చిత్తశుద్ధి కావాలి. ★

సమస్య

వ్యవసాయదారులకు వధువులు కరువు!

తమ కులాలకు చెందిన అమ్మాయిలను చేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేసి వయసు పెరిగిపోయి ఇక పెళ్లి జరగదేమో అని సందిగ్ధంలో పడిన వారు ఈ తరహా వివాహాలకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలోని దిగువ కులాల అమ్మాయిలను చేసుకోవడానికి కుల హోదా అడ్డువచ్చి దూర ప్రాంతాల అమ్మాయిలను చేసుకుంటున్నారు. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన కుటుంబాలకు తమ అమ్మాయిలను ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడంలేదు. అనేక దశాబ్దాలుగా పంటలు పండకపోవడం, ఒకవేళ పండినా గిట్టుబాటు కాకపోవడం, అప్పులు పెరిగిపోవడం, ఎక్కువ సమయం కాయకష్టం చేయాల్సి వుండడంతో వీరికి అమ్మాయిలను ఇవ్వడానికి తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిని వివాహం చేసుకోవడానికి అమ్మాయిల్లో తీవ్రమైన నిరాసక్తత వుంది.

అనంతపురం జిల్లా లోని మిడుతూరు గ్రామంలో జరిగిన ఓ వివాహంలో పెళ్లి కుమారునికి కన్నడం రాదు. పెళ్లి కూతురికి తెలుగు రాదు. వారిద్దరికీ పెద్దల సమక్షంలో వివాహం అయ్యింది. గుత్తి మండలంలోని ఒక గ్రామంలోని రాముడు (పేరు మార్చబడింది) అనే రైతుకు తొమ్మిది ఎకరాల చీనీ తోట వుంది. ఒక్కడే కుమారుడు. పదో తరగతి వరకు చదువుకున్నాడు. ఏ అలవాట్లు లేవు. 32 సంవత్సరాల వయసు వచ్చినా పెళ్లి కాలేదు. మొదట్లో తమ కులం అమ్మాయి కోసం వెతికి చూశారు. చివరకు ఏ కులమైనా పర్వాలేదు అనుకున్నారు. చిట్టచివరకు కర్ణాటక లోని గుల్బర్గా ప్రాంతానికి వెళ్లి పెళ్లి చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుండే కాదు, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, తెలంగాణ లోని అదిలాబాద్ లాంటి సుదూర జిల్లాల అమ్మాయిలతో పెళ్ళిళ్లు జరుగుతున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు, అనంతపురం జిల్లాలో పరిశీలించిన ఏడు మండలాల్లో గత రెండు సంవత్సరాల్లో సుమారు ఈ తరహా వివాహాలు 600 పైగా జరిగాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో జరుగుతున్నాయి. పురుషుల కంటే స్త్రీలు తక్కువ వున్న హర్యానా, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలో కోస్తా ప్రాంతాల్లో కూడా ఈ తరహా పెళ్లిళ్లు గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయి. కాని లింగ నిష్పత్తి చాలా రాష్ట్రాలతో పోలిస్తే మెరుగ్గా వుందని లెక్కలు చెబుతున్న ఆంధ్ర ప్రదేశ్‌లో పొరుగు రాష్ట్రాలు, సుదూర జిల్లాలకు చెందిన అమ్మాయిలను ఎందుకు చేసుకుంటున్నారు? సాధారణంగా జరిగే పెళ్లిళ్ల లాంటివి కాదు ఇవి. లక్షల రూపాయలను పెళ్లిళ్ల బ్రోకర్లకు, అమ్మాయిల తల్లిదండ్రులకు అప్పచెప్పి ఇరుపక్షాల పెద్దలు అంగీకరించి చేసుకుంటున్న వివాహాలు. అన్నిటికంటే దారుణం అబ్బాయిల కంటే అమ్మాయిల వయసు 15 నుండి 20 సంవత్సరాలు తక్కువగా వుండడం. ఇలాంటి వివాహాలు ఎందుకు జరుగుతున్నాయి?

వి. రాంభూపాల్

పిల్లనివ్వట్లా...

పొరుగు రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాల నుండి పెళ్లికూతుళ్లను తెచ్చుకుంటున్న అబ్బాయిల కుటుంబాల్లో ఎక్కువ భాగం అగ్రకులాలకు చెందిన వారు వుంటున్నారు. దీనికి ముఖ్య కారణం ఈ పెళ్లిళ్లకు సిద్ధపడుతున్న అబ్బాయిల్లో ఎక్కువమంది మధ్యలోనే చదువులు నిలిపేసి, వ్యవసాయం మీద ఆధారపడి గ్రామాల్లోనే వుంటున్నారు. కుటుంబాల్లో కుల కట్టుబాట్లు, పెత్తందారీ లక్షణాలు పుష్కలంగా వుండి...తమ కులాలకు చెందిన అమ్మాయిలను చేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేసి వయసు పెరిగి ఇక పెళ్లి జరగదేమో అని సందిగ్ధంలో పడిన వారు ఈ తరహా వివాహాలకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలోని దిగువ కులాల అమ్మాయిలను చేసుకోవడానికి కుల హోదా అడ్డువచ్చి దూర ప్రాంతాల అమ్మాయిలను చేసుకుంటున్నారు. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన కుటుంబాలకు తమ అమ్మాయిలను ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడంలేదు. అనేక దశాబ్దాలుగా పంటలు పండకపోవడం, ఒకవేళ పండినా గిట్టుబాటు కాకపోవడం, అప్పులు పెరిగిపోవడం, ఎక్కువ సమయం కాయకష్టం చేయాల్సి వుండడంతో వీరికి అమ్మాయిలను ఇవ్వడానికి తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందినవారిని వివాహం చేసుకోవడానికి అమ్మాయిల్లో తీవ్రమైన నిరాసక్తత వుంది. ఒకనాడు ఎంతో గౌరవప్రదమైన వృత్తిగా కీర్తించబడి, కోట్లాది మందికి అన్నం పెట్టిన వ్యవసాయదారునికి వధువు దొరకని పరిస్థితి ఎందుకు వచ్చింది?

ఈ తరహా వివాహాలకు అమ్మాయిలు, అమ్మాయిల కుటుంబాలు ఎందుకు అంగీకరిస్తున్నాయి. ఈ కుటుంబాలు కూడా వ్యవసాయం మీద ఆధారపడినవే. ఈ కుటుంబాల పేదరికం అమ్మాయిలకు శాపంగా మారింది. ఇతర రాష్ట్రాలు లేదా సుదూర జిల్లాల నుండి చేసుకుంటున్న అమ్మాయిల్లో ఎక్కువ మంది కర్ణాటక లోని గుల్బర్గా, మంగళూరు, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, తెలంగాణ లోని అదిలాబాద్ వారు వుంటున్నారు. ఈ ప్రాంతాలు వ్యవసాయం మీద ఆధారపడి శతాబ్దాలుగా వెనుకబడి వుండడం, సామాజిక వెనుకబాటు, పేదరికం, నిరక్షరాస్యత, గ్రామాల్లో సరైన పనులు దొరకకపోవడం వీటికి తోడు ఆడపిల్లల పట్ల వున్న వివక్ష ఈ రకమైన పెళ్లిళ్లకు ప్రధాన కారణాలు. ఈ పెళ్లిళ్లు చేసుకుంటున్న అమ్మాయిల్లో అత్యధికమంది వెనుకబడిన కులాలకు చెందిన మైనర్ అమ్మాయిలు కావడం విషాదం. పేదరికం, లింగ వివక్షకు తోడు సామాజిక సమస్యలు కూడా ఇందుకు కారణమౌతున్నాయి. ఈ తరహా వివాహాలకు మూలాలు వ్యవసాయ సంక్షోభంలో, భూస్వామ్య భావజాలంలో వున్నాయి.

వ్యవసాయ సంక్షోభం

వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన భారతదేశం నేడు తీవ్రమైన వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. పెట్టుబడిదారీ వ్యవసాయ పద్ధతులు పెరిగే కొద్దీ చిన్న, సన్నకారు రైతులు ఈ సంక్షోభంలో మరింతగా కూరకుపోతున్నారు. కొన్ని దశాబ్దాల క్రితం వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పరికరాలు సాగుదార్ల స్వంతం లేదా ఆ గ్రామంలోనే పొరుగువారి నుండి సహాయం తీసుకునే సౌలభ్యం వుండేది. ప్రభుత్వ, సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రుణ సదుపాయం వుండేది. ప్రభుత్వం మార్కెట్ యార్డ్స్, ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలు సేకరిస్తుండడంతో కొంతమేరకైనా గిట్టుబాటు ధర దక్కేది. 1991 తరువాత ఈ పరిస్థితులన్నీ వేగంగా మారాయి. వ్యవసాయానికి కీలకమైన విత్తనాలు కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి. వ్యవసాయ పని ప్రారంభించన రోజు నుండి చేతిలో నగదు వుంటే తప్ప సేద్యం చేయలేని స్థితికి రైతును దిగజార్చారు. బ్యాంకులు, సహకార సంస్థలు చిన్న, మధ్యతరగతి రైతులకు అప్పులు ఇవ్వడంకంటే ధనిక రైతులకు, వ్యాపారులకు, రియల్ ఎస్టేట్ వారికి అప్పులు ఇవ్వడం పెరిగింది. అలాగే కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, డాక్టర్లు, సినీయాక్టర్లు, సాఫ్ట్‌వేర్ నిపుణులు మొదలగువారు వ్యవసాయాన్ని ఒక వ్యాపారంగా లేదా తమ వ్యాపార లావాదేవీలను చక్కదిద్దుకునే మార్గంగా భావించి పెద్దసంఖ్యలో ఇక్కడ చొరబడ్డారు. అందువల్ల ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయంలో వచ్చే ప్రతి మార్పును వీరు తమ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకుంటూ మరింత బలపడ్డారు. నగదు అందుబాటులో లేని పేద రైతులు ఫెర్టిలైజర్ షాపుల యజమానుల మీద, వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడాల్సిన స్థితికి నెట్టబడ్డారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంటకు అవసరమైన పెట్టుబడి అప్పుగా ఇచ్చి పంటకు ముందస్తు ధర నిర్ణయించుకునే వ్యాపారస్థుల కబంధ హస్తాల్లో చిక్కుకొని రైతులు విలవిలలాడుతున్నారు. ఈ పరిణామాలన్నీ వ్యవసాయాన్ని పూర్తిగా దివాళా తీయించాయి. వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకొని గ్రామాల్లో జీవిస్తున్న రైతులు మరింత పేదలుగా దిగజారారు. వీటికి తోడు పెళ్లి లాంటి సామాజిక సమస్య తీవ్రంగా వేధిస్తున్నది. పాత బానిస వ్యవస్థ రూపమైన మనుషులను అమ్మడం, కొనడం పెళ్లిళ్ల పేరుతో పున:ప్రతిష్ట జరుగుతుంది. ఈ సమస్యపై ప్రభుత్వాలు లోతుగా పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకోకపోతే వ్యవసాయ సంక్షోభం, సామాజిక సంక్షోభంగా మారుతుంది.

వ్యాపార సరుకు

పెళ్లి సంబంధాలు కుదిర్చే మ్యారేజి బ్యూరోలు గత దశాబ్దంలో బాగా పెరిగాయి. వీరు కులం, గోత్రం చూసి తగిన వారితో సంబంధాలు కుదిర్చే కమీషన్ వ్యాపారం చేస్తున్నారు. కాని పొరుగు రాష్ట్రాల, జిల్లాల అమ్మాయిలతో పెళ్లి సంబంధాలు ఏర్పాటు చేసే ఆధునిక బ్రోకర్ల స్టైలే వేరు. అమ్మాయి పేరు, ఊరు ఏమీ తెలియకుండానే అక్కడి బ్రోకర్ల ద్వారా ఫోటోలు తెప్పించి, ఆ ఫోటోలు ఇక్కడ చూపించి, తమ కమీషన్, అమ్మాయి కుటుంబానికి ఇవ్వాల్సిన మొత్తం ముందుగా నిర్ణయించుకొంటారు. కొన్ని సందర్భాల్లో ఒకేసారి అబ్బాయి కుటుంబాన్ని వెంట తీసుకెళ్లి పెళ్లి తంతు ముగించేస్తారు. బ్రోకర్‌కు రెండు నుండి నాలుగు లక్షలు, అమ్మాయి కుటుంబానికి రెండు లక్షలు అబ్బాయి కుటుంబం చెల్లించి పెళ్లి కూతురుని తెచ్చుకుంటున్నారు. అత్తవారి ఇంటికి వచ్చిన అమ్మాయి తిరిగి తన పుట్టింటికి ఎప్పుడు వెళుతుందో తెలియదు. తనకు మెట్టినింట వచ్చే కష్టసుఖాలు చెప్పుకోవడానికి తన దగ్గరి బంధువులు, స్నేహితులు, సన్నిహితులు ఎవ్వరూ అందుబాటులో లేని జీవితంలోకి తోయబడుతుంది. ఈ తరహా పెళ్లిళ్లు తాడిపత్రి ప్రాంతంలోని ఒక గ్రామంలో గత ఏడాదిన్నర కాలంలో 12 జరిగాయి. వధూవరుల మధ్య వయోభేదం 15 నుండి 20 సంవత్సరాలు వుండడం ఆశ్చర్యం, ఆందోళనకరం. ప్రభుత్వ విధానాల వల్ల ఏర్పడిన దుర్భర పేదరికం అమ్మాయిల జీవితాన్ని ఇంతటి వికృత పరిస్థితికి చేర్చింది. అలాగే వ్యవసాయం మీద ఆధారపడినందుకు జీవిత భాగస్వామి కోసం సుదీర్ఘ నిరీక్షణ అనంతరం సుదూర ప్రాంతాలకు పయనం కావాల్సిన పరిస్థితులు అబ్బాయిలకు ఏర్పడుతున్నాయి. పాలకులకు ఇవేమీ పట్టడమే లేదు.

/వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు /

LVB is now DBS

విజయవాడ బ్రాంచ్
డి.నెం.11-25-43, రమణయ్య కూల్‌డ్రింక్ షాప్ ఎదురుగా, విన్నకోట వారి చౌక్, వన్ టౌన్, విజయవాడ - 520001

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలియపరచిన వారు తమ బంగారు ఆభరణములు హామీపై తాకట్టు పెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను **ది.08-03-2023** బుధవారం **మ॥03.00 గం॥లకు** బహిరంగ వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనువారు ధరావత్తు **రూ.10,000/- మ॥02.00 గం॥లలోపు** చెల్లించవలెను.

వ.నెం.	అకౌంట్ పేరు	అకౌంట్ నెం.	గరిష్ఠ బరువు
1.	**జీతు రాజ్,** డి.నెం.94/95, షాప్ నెం.06/207, రాజ్‌గురు టవర్స్, 2వ ఫ్లోర్, చిక్‌పేట మెట్రో స్టేషన్ దగ్గర, సుల్తాన్‌పేట, బెంగళూరు సౌత్, బెంగళూరు - 560053, కర్ణాటక, ఇండియా	**0795777000011869**	**30.20 గ్రా॥**

ముఖ్య నియమ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 2) ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3) ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. 4) విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 4.00 గం॥లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చేసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించ జాలదు. 6) ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా కాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. 7) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. 8) రిజర్వు ధర, ధరావత్తు మరియు ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు ఈ దిగువ బ్రాంచి నందు సంప్రదించగలరు. 9) వేలం వేసిన తరువాత కూడా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలం తరువాత ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును.

తేది: 28-02-2023 సం/- బ్రాంచి మేనేజర్
ప్రదేశం: విజయవాడ డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

పేదల భూములకు రక్షణ కల్పించాలి

భూసర్వే నమోదు ప్రక్రియ మరింత సరళతరం : సిసిఎల్ఎ జి.సాయిప్రసాద్

ప్రజాశక్తి-విజయనగరం

పేదల జోలికి వెళ్లొద్దని, వారు సాగుచేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించాలని అధికారులను, ఆంధ్రప్రదేశ్ భూపరిపాలన చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్ ఆదేశించారు. భూ కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని సూచించారు. పేదలకు వ్యతిరేకంగా పనిచేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం క్రింద చేపట్టిన సమగ్ర భూ సర్వేపై, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వే, భూరికార్డుల కమిషనర్ సిద్ధార్థ జైన్‌తో కలిసి, సిసిఎల్ఎ సాయిప్రసాద్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా మూడు జిల్లాల్లో జరుగుతున్న రీసర్వే ప్రక్రియ వివరాలను కలెక్టర్లద్వారా తెలుసుకున్నారు. భూ సర్వే ప్రక్రియను మరింత పకడ్బందీగా నిర్వహించాలనే ఉద్దేశంతోపాటు, వివరాలను మరింత సరళంగా నమోదు చేసే ప్రక్రియపై వివిధ స్థాయి అధికారులు, సిబ్బంది అభిప్రాయాలను తెలుసుకున్నారు. నమోదు చేసే సమయంలో వారికి ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ మాట్లాడుతూ విఆర్ఒ లాగిన్‌లోని అంశాలను 38 నుంచి 20కి తగ్గిస్తామని చెప్పారు. భూముల కేటగిరీకి సంబంధించి అగ్రికల్చర్, హార్టికల్చర్ లేదా నాన్ అగ్రికల్చర్ విభాగాలను మాత్రమే ఉంచుతామని తెలిపారు. నీటి వనరులకు సంబంధించి మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ఆప్షన్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతుల వ్యక్తిగత వివరాలను నమోదు చేసే ప్రక్రియను కూడా మరింత సరళతరం చేస్తామన్నారు. ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్నా 22 ఎ లో నమోదు చేయాలని ఆదేశించారు. అసైన్డ్ భూమి కొన్నవారికి పిఒటి ప్రకారం నోటీసు ఇచ్చి, దానిని ప్రభుత్వ భూమిగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న నిరుపేదల జోలికి వెళ్లొద్దని సిసిఎల్ఎ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లఠ్కర్, మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జెసి ఒ.ఆనంద్, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డిఒలు, మూడు జిల్లాల సర్వేశాఖ ఎడిలు, తాహశీల్దార్లు, డిటిలు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐకు ధీరా ఫౌండేషన్ లక్ష విరాళం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యార్థులు, ప్రజలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న ఎస్ఎఫ్ఐకు ప్రపంచ స్వచ్ఛంద సంస్థ దినోత్సవం సందర్భంగా ధీర ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ బొత్స సందీప్ విద్యార్థుల భవిష్యత్తు కోసం లక్ష రూపాయల విరాళాన్ని మంగళవారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నామని, నిరుద్యోగులకు వృత్తి విద్య శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ ఇప్పించి వారిని ఆదుకుంటామని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమైన వారికి కోచింగ్ సెంటర్ ద్వారా నాణ్యమైన కోచింగ్ అందించి వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో యువతకు అండగా ఉంటామని, వారికి ఉపయోగపడేలా మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిహెచ్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు సోమేశ్వరరావు, ధీర ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో సంగీత కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మృతి

ప్రజాశక్తి-విజయనగరం కోట

మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ ఆర్.వి.ప్రసన్న కుమారి (56) మంగళవారం ఉదయం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై తన నివాసంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఉదయం 11 గంటల సమయంలో కాఫీ తాగుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే ఆమెను నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రసన్నకుమారి ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలకు 2021వ సంవత్సరంలో 15వ ప్రిన్సిపాల్‌గా విధుల్లో చేరారు. ప్రముఖ నాట్యకారిణి అయితం అప్పలరాజు కుమార్తె. ఆమెకు భర్త శ్రీకాంత్, కుమారులు శ్రావణ్, శ్రీకర్ ఉన్నారు. సంగీత కళాశాలలో భరత నాట్యం అధ్యాపకులుగా పని చేస్తూ ఉద్యోగోన్నతిపై రాజమండ్రి సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్‌గా వెళ్లారు. అక్కడ నుంచి 2021 జూలై 5న మహారాజా ప్రభుత్వ సంగీత నత్య కళాశాల ప్రిన్సిపల్‌గా ఉద్యోగోన్నతిపై వచ్చారు. ప్రసన్నకుమారి మృతితో కళాకారులు, సంగీత ప్రియులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రసన్నకుమారి మృతికి కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

varthana

వర్థన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
(గతంలో మెస్సర్స్ తిరుమేని ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువడమైనది)

నమోదిత కార్యాలయం: నం.5బిసి-110, వరసిద్ధి, 3వ అంతస్తు, ఔటర్ రింగ్ రోడ్, సర్వీసు రోడ్, 3వ బ్లాక్, హెచ్ఆర్‌బిఆర్ లేఅవుట్, కళ్యాణనగర్, బెంగళూరు-560043. వెబ్‌సైట్: www.varthana.com,ఇమెయిల్: care@varthana.com, ఫోన్: 080-68455777,శాఖ కార్యాలయం: నం.26/16/334, కే కే స్క్వేర్, మెయిన్ మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు-524003.

స్థిరాస్తు అమ్మకం కొరకు వేలం కొరకు పబ్లిక్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం నోటీసు. సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు తనాఖదారు(లు) నుండి దిగువ పేర్కొన్న లోను ఖాతా బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖ/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు మెస్సర్స్ వర్థన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెల్లూరు, (గతంలో తిరుమేని ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పిలువడమైనది) యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోబడి, "ఏది ఎక్కడ ఉందో అలా", "ఏది ఎలా ఉంటే అలా", మరియు "ఏదిఏమైనా ఆవిధమైన' పద్ధతిలో 11.04.2023 (మంగళవారం) మ. 1.00 గం.ల నుండి 2.00 గం.ల మధ్యన విక్రయించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రుణగ్రహీత(లు)/తనాఖదారు(లు) సెక్యూర్డ్ అస్సెట్స్/బకాయిలు/రిజర్వ్ ధర/వేలం తేది & సమయం, బయానా & బిడ్ పెంపుదల మొత్తం వివరాలు దిగువ పేర్కొనబడినాయి.

రుణగ్రహీతలు/ తనఖాదారుల పేర్లు: 1. మెసర్స్ శ్రీ విశ్వశాంతి పబ్లి స్కూల్, అధీకృత సిగ్నేటరీ ద్వారా ప్రాతినిధ్యం, 2) మెసెర్స్. శ్రీ విశ్వశాంతి ఎడ్యుకేషన్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి, దీని అధీకృత సిగ్నేటరీ ద్వారా ప్రాతినిధ్యం, 3) కల్లూరి సుబ్బిరెడ్డి, తండ్రి. వెంకట సుబ్బారెడ్డి, 4) కల్లూరి సునీత, భర్త. కల్లూరి సుబ్బిరెడ్డి.లోను ఎ/సి నం. **NEL08487S, S18NEL-ONG-000864, S18NEL-ONG-002965, U20NEL-ONG-015237, U21NEL-ONG-016362** మరియు **U21NEL-ONG-018103.**

మొత్తం బకాయిలు వివరాలు రూపాయలలో: 20.02.2023 నాటికి రూ.84,63,106/- (ఎనభై నాలుగు లక్షల అరవై మూడు వేల ఒక వందా ఆరు రూపాయలు మాత్రమే), భవిష్యత్తులో అంగీకరించిన ఒప్పంద వడ్డీతో పాటు చట్టపరమైన ఖర్చులు/ఛార్జీలు, మొత్తం మొత్తాన్ని గ్రహించే వరకు.

స్థిరాస్తి వివరాలు: గుంటూరు జిల్లా, నరసరావుపేట, నెకరికల్లు మండలం, చల్లగుండ్ల గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.580/3ఎ, కొలిచే ఎసి. 1-22 సెంట్లు., డో.నం.581/3ఎ కొలిచే ఎసి. 5-10 సెంట్లు. అందులో ఎసి. 1-48 సెంట్లు. మరియు హద్దులు: తూర్పు: గోరంట్ల మేజర్ కెనాల్, పడమర: మేడ ఎల్లమందయ్య యొక్క ఆస్తి, దక్షిణం: డొంక, ఉత్తరం: నల్లూరి రోజానమ్మ యొక్క ఆస్తి.

రిజర్వ్ ధర రూ.76,63,617/-(డెబ్బై ఆరు లక్షల అరవై మూడు వేల ఆరు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) మరియు బయానా (రిజర్వ్ ధరలో బయానా 10%) రూ.7,66,362/- ఏవైనా, తెలిసిన రుణభారాలు: లేవు.

ఉద్దేశించిన బిడ్డర్లు తమ బయానా మొత్తాన్ని కెవైసి పత్రాలతో పాటు సమర్పించాలి (పాన్ కార్డ్ మరియు ఆధార్/ఓటర్ల ఐడి/డ్రైవింగ్ లైసెన్స్) మరియు రూ.1,000/- తిరిగిఇవ్వబడని టెండర్ రుసుము, ఒక షెడ్యూల్డ్ బ్యాంక్‌లో డ్రా చేయబడిన డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా "మెస్సర్స్ వర్థన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్", నెల్లూరులో 10.04.2023 (సోమవారం) సాయంత్రం 5.00 గంటలలోపు లేదా ముందే చెల్లించాలి.

వేలం నిర్వహించే ప్రదేశం: నెం. 26/16/334, కే కే స్క్వేర్, మెయిన్ మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు-524003, 11.04.2023 (మంగళవారం) మధ్యాహ్నం 1.00 గం.ల నుండి మధ్యాహ్నం 2.00గం.ల మధ్యన.

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి కంపెనీ వెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి, అనగా: **www.varthana.com**కాబోయే బిడ్డర్లు మరిన్ని వివరాలు/సమాచారం కోసం అధీకృత అధికారి శ్రీ.నందకుమార్- ఫోన్ నంబర్ 9603371528, మరియు శ్రీ.ఏడుకొండలు- ఫోన్ నెం. 7306981632 మరియు శ్రీ.అభిషేక్ కుమార్- ఫోన్ నం.9133199333 సంప్రదించవచ్చు.

తేది: 01.03.2023, ప్రదేశం: బెంగుళూరు. ఆధీకృత అధికారి, వర్థన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్,

ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్ ఆఫీస్: ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266
బ్రాంచ్ అడ్రస్: 3వ అంతస్తు, డోర్ నెం. 40-1-52ఎ, కెబిసిఎల్ భవనం హెడిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, బెంజ్ సర్కిల్ వద్ద, ఎమ్‌జి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

అనుబంధం IV (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(1)చూడండి)

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్షన్ 13(12) రూల్ 3 తో చదువుతూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం, 18.11.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పిలువబడిన రుణగ్రహీతలు, కోడెల సాంబయ్య, కోడెల శాంతి, శాంతి మోటార్స్ అండ్ సర్వీసెస్, నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి రూ॥ 16,45,828/- (పదహారు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తెలపడమైనది. మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆధీకృత అధికారి అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ రూల్ 8 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్థిని 23 ఫిబ్రవరి 2023 వ తేదీన దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకున్నాడు. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రూ॥ 16,45,828/- (పదహారు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరణ

ఇండియా-ఆంధ్రప్రదేశ్-522503, గుంటూరు, గ్రామ సెక్రెటేరియట్ వద్ద, చిన్నతుర్కపాలెం గ్రామ పంచాయతీ, గుంటూరు, నరసరావుపేట మండలం, యల్లమంద గ్రామం, త్రికోటేశ్వర టౌన్‌షిప్ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ప్లాట్ నం.77 దక్షిణ భాగం, డో.నం.442-బిసి కొలిచే పరిధిలో 116.25 చ.గజాలు. లేదా 97.19 చ.మీటర్లు. మరియు హద్దులు: తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.54 లో స్థలం, ఉత్తరం: ప్లాట్ నం.77 లో గోపవరపు రోసయ్య కు చెందిన మిగిలిన ఆస్తి, దక్షిణం: బొమ్ము చెంచులక్ష్మికి చెందిన స్థలం.

తేది: 23.02.2023, ఆధీకృత అధికారి,
ప్రదేశం: గుంటూరు. ఆదిత్యబిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.
HDFC WITH YOU, RIGHT THROUGH
శాఖ చిరునామా: 1వ అంతస్తు, శ్రీహరి టవర్స్, 59ఎ-1-5/1, మేరీ స్టెల్లా కాలేజీ, విజయవాడ-520008
సిఐఎన్ L70100MH1977PLC019916, వెబ్‌సైట్: www.hdfc.com

స్వాధీనత ప్రకటన

ఏదైతే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి/లు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి దిగువ రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను చెల్లింపు మరియు/లేదా రాబట్టుకునే తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవాటితో సహా సదరు నోటీసు/ల తేదీ నుండి 60రోజుల్లోగా సదరు నోటీసులలో తెలిపిన విధంగా వర్తింపబడే రేటు వంతున ఆపై వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుచున్నారు.

క్ర. సం	రుణగ్రహీత(లు) పేరు	బకాయిల చెల్లింపులు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్థిరాస్తు(ల)/సెక్యూర్డ్ ఆస్తి(ల) యొక్క వివరణ
1	శ్రీ.జోరిగ్ శివసాయి (రుణగ్రహీత) మరియు శ్రీమతి. జోరిగ్ భాగ్య లక్ష్మి (సహ-రుణగ్రహీత) శ్రీ. జోరిగ్ సతీష్ కుమార్ (హామీదారులు) లోన్ ఎకౌంట్ నెం.: 658842642 మరియు 656983044	Rs. 16,60,968/- as on 31-Aug-2022*	27-Sep-2022	27-Feb-2023 (లాంఛనప్రాయ స్వాధీనత)	కృష్ణాజిల్లా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలోని నూజివీడు గ్రామం మరియు మండలం వద్ద ఉన్న మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ "పవన్స్ గోల్డెన్ ఎవెన్యూ" గా పేరున్న అపార్ట్‌మెంట్ యొక్క 4వ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ నం.506 ఉన్న బిల్టప్ ఏరియా 1020 చ.అడుగులు. (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ లో 100 చ.అడుగుల కార్ పార్కింగ్ తో కలిసి 1120 చ.అడుగులతో కలిసి స్థలం యొక్క అవిభక్త వాటా కొలిచే 43.8 చ.గజాలు. లేదా 36.622 చ.మీటర్లు. మొత్తం నుండి బయట పరిధిలో 2487 చ.గజాలు. లేదా 2079.45 చ.మీటర్లు. డో.నం.25-120 వద్ద సర్వే నం.450/18 సబ్ సెక్షన్ ద్వారా కవర్‌చేయబడిన (ఒరిజినల్ సర్వే నం.450/1) మరియు హద్దులు: స్థలం ఏరియా మొత్తం కొరకు సరిహద్దులు: తూర్పు: కాజా ఈశ్వరప్రసాద్ యొక్క ఆస్తి, దక్షిణం: కుప్పల శంకరరావు యొక్క కాంపౌండ్ గోడ మరియు 33' మున్సిపల్ రోడ్డు భాగం, పడమర: పొరుగువారి ఆస్తి, ఉత్తరం: ఎన్ఎస్‌పి యొక్క కాంపౌండ్ గోడ. "పవన్స్ గోల్డెన్ అవెన్యూ" యొక్క 4వ అంతస్తులో ఫ్లాట్ నం.506 కొరకు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

చెల్లింపు తేది మరియు/ లేదా రాబట్టుకునే తేదీవరకు వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి. అయితే, బకాయి మొత్తాలు తిరిగి చెల్లించుటలో ఇందులో పైన రుణగ్రహీత విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారి/లు ఇందులో పైన తెలిపిన స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తిని పైన తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకించి రుణగ్రహీత/చట్టబద్ధ వారసుడు/లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది. పై సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించరాదనియూ, సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో జరిపే ఏవేని లావాదేవీలు హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క తనఖాకు లోబడివుంటాయని ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు అందుబాటులో ఉన్న సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు పొందుపరచబడినాయి.

తేది : 28.02.2023 హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ తరుపున
ప్రదేశం : విజయవాడ సం/- (కె. రవి శంకర్) అధీకృత అధికారి
నమోదిత కార్యాలయం: రామన్ హౌజ్, హెచ్.టి. పరేఖ్ మార్గ్, 169, బ్యాక్‌బే రీక్లమేషన్, చర్చ్‌గేట్, ముంబాయి-400020.

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — Andhra — Corporation

మంగళగిరి బాంచి : 64430
మంగళగిరి, గుంటూరు జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మంగళగిరి బ్రాంచి** (64430) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మెస్సర్స్ ఆద్య ఆగ్రో ఫామ్స్ వారు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 42,26,231/- (అక్షరాలా నలభై రెండు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)** నోటిసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 15-10-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 22-02-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 22-02-2023 నాటికి **రూ. 38,54,683/- (అక్షరాలా ముప్పై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఎ) శ్రీమతి సురగాని కుసుమ, భర్త : రాజశేఖర్ గారి పేరిట కృష్ణా జిల్లా (ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా) పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ, పటమట ఎస్.ఆర్.ఓ. పరిధి, అసిస్ట్ నెం. 12894, డి.నెం. 2-573/2, ఎల్.పి. నెం. 21/93, ఆర్.ఎస్.నెం. 155 వద్ద ప్లాట్ నెం. 7కి చెందిన 284.67 చ॥గ॥లు లేదా 238.01 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు మొత్తం ఉమ్మడి హక్కులతో కలిపి అవిభక్త వాటా 71.16 చ॥గ॥ల విస్తీర్ణంలోని 'సిరి ఎన్‌క్లేవ్' (గ్రూప్ కనస్ట్రక్షన్స్ నందు ప్లింత్ ఏరియా 1500 చ॥అ॥లు, కామన్ ఏరియా 150 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 150 చ॥అ॥ల విస్తీర్ణంలో మొదటి అంతస్తు నందు గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్ 201. **ఫ్లాట్ కి హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** లిఫ్ట్ & మెట్లు, **తూర్పు :** బాల్కని, **పడమర :** శూన్యాకాశము. **ఆస్తికి హద్దులు : తూర్పు :** 33 అ॥ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 6, **పడమర :** ప్లాట్ నెం. 12, **ఉత్తరం :** చలసాని రాజేంద్రప్రసాద్ గారికి చెందిన ప్లాట్ నెం. 8.

బి) శ్రీమతి దుర్గం కస్తూరి, శ్రీమతి నరుకుల్లపాటి కోటేశ్వరి, శ్రీమతి ఉల్లంగుల విజయశాంతి, శ్రీమతి ఉల్లంగుల మధులత మరియు శ్రీ దుర్గం రాజేష్‌బాబు (శ్రీ దుర్గం దేవ మహేంద్రరావు గారికి చట్టపరమైన వారసులు) గార్ల పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్.ఆర్.ఓ. లిమిట్స్, పెదకాకాని మండలం, వెనిగళ్ళ పంచాయితీ, డి.నెం. 315/3, 314/2 వద్ద 395.0 చ॥గ॥లు లేదా 334.45 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **స్థలమునకు హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు :** పులగం శేషారెడ్డి గారి స్థలము, **దక్షిణం :** జొన్నల సీతమ్మ గారి స్థలము, **పడమర :** పులగం అంకిరెడ్డి గారి స్థలము, **ఉత్తరం :** పులగం పుల్లారెడ్డి గారి స్థలము మరియు రోడ్డు.

తేది : **22-02-2023** సం/- అధీకృత అధికారి,
స్థలం : మంగళగిరి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

KVB Karur Vysya Bank — Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డివిజనల్ ఆఫీసు, నం.6, శ్రీ వాసవి టెంపుల్ రోడ్డు, సజ్జన్ రావు సర్కిల్ దగ్గర, వి.వి.పురం, బెంగళూరు-560 004.

డిమాండ్ నోటీసు

విషయం: మహ్మద్ అస్లం యొక్క రుణ ఖాతాలో బకాయిల రికవరీ కొరకు ది సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (షార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయబడినది, దానిని దిగువ పేర్కొన్న చిరునాలకు పంపబడినది.

1. మహ్మద్ అస్లం తండ్రి శ్రీ మహ్మద్ ఉస్మాన్, ప్రతినిధియైన జిపిఎ హోల్డర్- మహ్మద్ ఉస్మాన్, నివాసం: ఫ్లాట్ నం.10, బిల్డింగ్ నం.6384, రియాధ్-42656, సౌది అరేబియా. **శ్రీ మహ్మద్ ఉస్మాన్ (హామీదారు)** తండ్రి మహ్మద్ హనీఫ్, నివాసం: నం.405, మంగ ఎంక్లేవ్, ఎ.టి.అగ్రహారం, 4వ లేన్, గుంటూరు, ఆం.ప్ర.-522004. **శ్రీమతి అజ్మతున్నిసా (హామీదారు),** భర్త అస్లం మహ్మద్, నివాసం: నం.405, మంగ ఎంక్లేవ్, ఎ.టి.అగ్రహారం, 4వ లేన్, గుంటూరు, ఆం.ప్ర.-522004.

ఏదైతే, మీరు సెక్యూర్డ్ క్రెడిటర్ బ్యాంకుకు పై పేర్కొన్న రుణఖాతాలో రుణాలను తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు, బ్యాంకు షార్ఫసీ యాక్ట్ క్రింద **16.12.2022**న నోటీసు జారీచేసి, **రూ. 36,61,883.91 (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఒక వేల ఎనిమిది వందల ఎనభై మూడు మరియు తొంబై ఒక పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. నోటీసు యొక్క ఒక కాపిని నివాసిత ఖాళీ సైటు నం.158 యొక్క ఆవరణలో అతికించుట కూడా జరిగింది, ఖాతా నం.162. బెంగళూరు రూరల్ జిల్లా, అనెకల్ తాలూక, కసబ హుబ్లి, తట్టనహల్లి గ్రామం వద్దగల, కొలతలు: తూర్పు నుండి పడమర: 85అ.లు మరియు ఉత్తరం నుండి దక్షిణం: 45అ.లు, విస్తీర్ణం 3825చ.అ.లు.

ఏదైతే, నోటీసులను మీకు రిజిస్టర్డ్‌పోస్టు/కొరియర్ ద్వారా పంపించది బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి. అందుకుగాను మీరు బ్యాంకును సంద్శించి మరియు మీ స్వంత అభిరుచి మేరకు, బ్యాంకుకు చెల్లించాల్సి రుణబకాల, సెక్యూరిటీస్ యొక్క పూర్తి వివరాలును గమనించవలసిందిగా కోరబడుచున్నది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా ,**06.12.2022** నుండి వడ్డీతోపాటు పై చూపినట్లు మొత్తాలను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది. విఫలం చెందిన ఏదైతే, సెక్యూర్డ్ క్రెడిటర్ బ్యాంకు షార్ఫసీ యాక్ట్ యొక్క నియమాల ప్రకారం, బ్యాంకు హైపోతికేట్‌చేసిన/తాకట్టుపెట్టిన సెక్యూర్డ్ అసెట్స్‌పై నియమాలను వినియోగించబడుతుంది.

సెక్యూర్డ్ అసెట్స్ సంక్షిప్త వివరణ:

శ్రీ మహ్మద్ అస్లం పేరున ఉన్న ఆస్తి,

బెంగళూరు రూరల్ జిల్లా, అనెకల్ తాలూక, కసబ్ హుబ్లి, తట్టనహల్లి గ్రామం ఎల్ఏఓ56/2008/09 తేది: 28.01.2009 ఆధారంగా దాని మంజూరు లేఖ ద్వారా అనుసరించి ఆమోదించిన వద్దగల ఆర్డర్ నం.ఏఎల్ఎన్(ఎ)(కె)ఎస్.ఆర్.44/2008-09 ఆధారంగా ప్రత్యేక డిప్యూటి కమిషనర్, బెంగళూరు వారిచే ఆమోదించబడిన ఆర్డర్ తేది 15.09.2008 ప్రకారం సర్వే నం.183లో కవరుచేయబడిన ల్యాండ్‌లో కొలతలు: తూర్పు నుండి పడమర: 85అ.లు మరియు ఉత్తరం నుండి దక్షిణం: 45అ.లు, ఖాతా నం.162, నం.158 గల నివాసిత ఖాళీ సైటు యొక్క మొత్తం భాగం, సరిహద్దులు: తూర్పు: సర్వే నం.184, పడమర: సైటు నం.157, ఉత్తరం: సైటు నం.149 మరియు దక్షిణం: రోడ్డు.

తేది: **27.02.2023** సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: బెంగళూరు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.

1) మెస్సర్స్ వసుంధర కనస్ట్రక్షన్స్, డి.నెం. 6-94, కెనరా బ్యాంక్ ఎటియం ప్రక్కన, ఎన్.హెచ్. 5, ఎస్.ఇ.ఆర్. సెంటర్, ప్రసాదంపాడు, విజయవాడ - 521108 (ఋణగ్రహీత), **2) శ్రీమతి మక్కపాటి వెంకటలక్ష్మి,** భర్త : శివానందశాస్త్రి, డి.నెం. 6-71, లక్ష్మి శ్రీనివాస రెసిడెన్సీ, దేవి ప్లాజా రోడ్డు, ఎస్.ఇ.ఆర్. సెంటర్, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. **3) శ్రీమతి దండిభొట్ల కాంచనలత,** భర్త : సత్య శివ శంకర సుబ్రహ్మణ్య స్వామీజి, డి.నెం. 7-91/1, పాల బజారు దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. **4) శ్రీమతి తాతినేని హేమకుమారి,** భర్త : పద్మాకర్‌రావు, డి.నెం. 4-138, పెనమలూరు, కృష్ణా జిల్లా - 521139. **5) శ్రీ దండిభొట్ల సత్య శివ శంకర సుబ్రహ్మణ్య స్వామీజి,** డి.నెం. 7-91/1, పాల బజారు దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. **6) శ్రీ మందాడి రామకృష్ణ అవధాని,** తండ్రి : జగన్నాధశాస్త్రి, డి.నెం. 13-212/4, సీతానగరం, తాడేపల్లి - 522250. **7) శ్రీమతి మందాడి దుర్గా రామకృష్ణ,** భర్త : రామకృష్ణ అవధాని, డి.నెం. 13-212/4, సీతానగరం, తాడేపల్లి - 522250. (తనఖాదారులు - కో -ఆబ్లిగెంట్స్ - హామీదారులు)

అమ్మకపు ప్రకటనకు అనుకూలంగా ఈ-వేలం అమ్మకపు ప్రకటన యొక్క రిఫరెన్స్ నెం. ARB/VIJ/SALE/369/2022-23, తేది : 23-02-2023 ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు బయానా వివరాలు దిగువ తెలియజేయడినవి.

సవరణ

1. ఆస్తి 1 - రిజర్వుధర - రూ. 65,78,000/- మరియు ఇ.యం.డి. - రూ. 6,57,800/-
2. ఆస్తి 2 - రిజర్వుధర - రూ. 37,92,000/- మరియు ఇ.యం.డి. - రూ. 3,79,200/-
3. ఆస్తి 3 - రిజర్వుధర - రూ. 13,23,000/- మరియు ఇ.యం.డి. - రూ. 1,32,300/-
4. ఆస్తి 4 - రిజర్వుధర - రూ. 13,58,000/- మరియు ఇ.యం.డి. - రూ. 1,35,800/-
5. ఆస్తి 5 - రిజర్వుధర - రూ. 97,32,000/- మరియు ఇ.యం.డి. - రూ. 9,73,200/-

పైన పేర్కొన్న రిజర్వుధర మరియు బయానా కు అనుగుణంగా దిగువ తెలియజేయబడిన విధంగా 'సవరణ' చదువవలెను.

1. ఆస్తి 1 - రిజర్వుధర - రూ. 13,23,000/- మరియు ఇ.యం.డి. - రూ. 1,32,300/-
2. ఆస్తి 2 - రిజర్వుధర - రూ. 13,58,000/- మరియు ఇ.యం.డి. - రూ. 1,35,800/-
3. ఆస్తి 3 - రిజర్వుధర - రూ. 97,32,000/- మరియు ఇ.యం.డి. - రూ. 9,73,200/-
4. ఆస్తి 4 - రిజర్వుధర - రూ. 65,78,000/- మరియు ఇ.యం.డి. - రూ. 6,57,800/-
5. ఆస్తి 5 - రిజర్వుధర - రూ. 37,92,000/- మరియు ఇ.యం.డి. - రూ. 3,79,200/-

మీరు గమనించవలసినది ఏమనగా సేల్ / ఈ-ఆక్షన్ నోటీస్ యొక్క ఇతర వివరాలు మరియు నిబంధనలలో మార్పులేదు.

BRANCH HEAD/AUTHORIZED OFFICER
ASSET RECOVERY BRANCH, VIJAYAWADA

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013 సంప్రదించాల్సిన నెం.(022) 61827414, (002) 61827375.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు ది **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని,దిగువ చూపినట్లుగా తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

రుణ ఖాతా సంఖ్య	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
9565723	రుణగ్రహీత గా శ్రీ.ఖాజా అబ్దుల్ మజీద్ షేక్ మరియు శ్రీ. షేక్ మస్తాన్ బీబి (సహ-రుణగ్రహీత)	23-11-2022 నాటికి రూ॥22,60,762/- (ఇరవై రెండు లక్షల అరవై వేల ఏడు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)	23 ఫిబ్రవరి, 2023.

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల యొక్క వివరణ: సర్వే నం.575, 576 మరియు 598, విస్తీర్ణం/ప్లింత్ ఏరియాతో సహా/ఇంటి ఆస్తి యొక్క బిల్డప్ ఏరియా : లోకేషన్స్ అనగా ప్రదేశం యొక్క పేరు, గ్రామం, సిటీ, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా మొదలైనవి., గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, పేరెచర్ల గ్రామ పంచాయతీ ఏరియా, పేరెచర్ల గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ 43 చ.గజాలు. సైట్ యొక్క అవిభక్త మరియు పేర్కొనబడని వాటా లో 'ఎ' షెడ్యూల్ ఆస్తి అభిప్రాయం మరియు "సాయికృప ఎన్‌క్లేవ్" యొక్క 2వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ బేరింగ్ నం.304 తో ప్లింత్ ఏరియా 1025 చ.అడుగులు. (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) ప్లాట్ నం.లు. 16పి మరియు 29పి. సరిహద్దులు: 'ఎ'షెడ్యూల్ తూర్పు: 60' అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.29బి మరియు 17ఎ యొక్క మిగిలిన భాగం, పడమర: 40' అడుగుల రోడ్డు, ఉత్తరం: అనుబంధన ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి., ఈ సరిహద్దుల సైట్ యొక్క అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే 43 చ.గజాలు. మొత్తం సైట్‌లో 2057 చ.గజాలు. "బి" షెడ్యూల్: "సాయికృప ఎన్‌క్లేవ్" యొక్క 2వ అంతస్తులో ఉన్న ఒక సెమీ షినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ నం.304 తో ప్లింత్ ఏరియా 1025 చ.అడుగులు. (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా), మరియు అన్నీ సౌకర్యాలతో పాటు మరియు దీని కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు అన్నీ సౌలభ్య హక్కులు అనుబంధాలు మొదలైనవి., ఉన్న హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లో ఓపెన్ ప్రదేశం, దక్షిణం: గ్రౌండ్‌లో ఓపెన్ ప్రదేశం, పడమర: కామన్ మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

ప్రదేశం: విజయవాడ, సం/- ఆధీకృత అధికారి
తేది: 23 ఫిబ్రవరి, 2023 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — Andhra — Corporation

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-520010.
ఫోన్: 0866-2496647.

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బెంజ్ సర్కిల్ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బెంజ్ సర్కిల్ శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది. **15-03-2023** ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేది. **14-03-2023**

1) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ రూప ఆటో ఏజన్సీస్,** ప్రొ॥ బత్తుల వెంకటేశ్వర్లు, 27-23-152, షాపు నెం.3, స్వర్ణ హోటల్ ఎదురుగా, అపూర్వ ఎస్టేట్స్, దుర్గయ్య వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణాజిల్లా-520002. **2) మెస్సర్స్ శ్రీ రూప ఆటో ఏజన్సీస్,** ప్రొ॥ బత్తుల వెంకటేశ్వర్లు, 27-17-28, 1వ అంతస్తు, పెద్దిబొట్లవారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణాజిల్లా-520002. **3) శ్రీ బత్తుల వెంకటేశ్వర్లు,** తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.2బి, 2వ అంతస్తు, భాస్కర రెసిడెన్సి, 7వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా-520003. **4) శ్రీ బత్తుల రమ,** భర్త: వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం.2బి, 2వ అంతస్తు, భాస్కర రెసిడెన్సి, 7వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా-520003.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్ ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో గల ఆఫీస్ ఆస్థి, విజయవాడలో భాగమైన అయోధ్యనగర్‌లో ఆర్.యస్.నెం.108/1, పాత మున్సిపల్ వార్డు నెం.21/4, కొత్త మున్సిపల్ వార్డు నెం.15, పాత అసెస్మెంట్ నెం.18639/హెచ్/5హెచ్, కొత్త అసెస్మెంట్ నెం.455034, పాత డి.నెం.20-6-230, కొత్త డి.నెం.20-6/7-230లో గల ఆస్థి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** భట్లగూడు రాంబాబు ఆస్తి, **పడమర:** తెన్నేటి వెంకటరావు ఆస్తి, & పసుమర్తి చంద్ర మహాలక్ష్మి గార్ల ఆస్తి, **ఉత్తరం:** గుడిపూడి నరసింహారావు ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 389.62 చ॥గ॥ల విస్తీర్ణం లేదా 325.77 చ.మీ.లలో 25.97 చ॥గ॥లు లేదా 21.71 చ.మీ.ల ఉమ్మడి అవిభాజ్య వాటా. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఏ లో "భాస్కర్ రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తులో గల ఫ్లాట్ నెం.2బి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** బాల్కనీ, **పడమర:** కామన్ కారిడార్ & మెట్లు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.2ఏ ఆస్తి, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై.
ది.31-03-2021 నాటికి **రూ॥ 34,61,716.11** పై (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై ఒక్కవేల ఏడు వందల పదహారు రూపాయల పదకొండు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ.**18,82,800/-** ధరావత్తు ధర రూ.**1,88,280/-**

2) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) నూశెట్టి నాగలక్ష్మి అనూరాధ, భర్త: శ్రీనివాసరావు,** డి.నెం.23-2-38/1, భగత్‌సింగ్ రోడ్, రైల్వే కాలనీ దగ్గర, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011.**నూశెట్టి నాగలక్ష్మి అనూరాధ, భర్త: శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెంలు.ఎఫ్ఎఫ్1, ఎఫ్ఎఫ్2, 1వ ఫ్లోర్, శ్రీలక్ష్మీ రెసిడెన్సీ, డి.నెం.28-29, ఆర్.ఎస్.నెం.2/1, యనమలకుదురు, విజయవాడ-520007.**2) తోట శ్రీనివాసరావు, తండ్రి: వెంకట శివ సత్యనారాయణ,** డి.నెం.23-2-38/1, భగత్‌సింగ్ రోడ్, రైల్వే కాలనీ దగ్గర, లక్ష్మీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011. **తోట శ్రీనివాసరావు, తండ్రి: వెంకట శివ సత్యనారాయణ,** ఫ్లాట్ నెంలు.ఎఫ్ఎఫ్1, ఎఫ్ఎఫ్2, 1వ ఫ్లోర్, శ్రీలక్ష్మీ రెసిడెన్సీ, డి.నెం.28-29, ఆర్.ఎస్.నెం.2/1, యనమలకుదురు, విజయవాడ-520007.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం, పటమట సబ్ రిజిస్ట్రార్, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం, దగ్గరి డి.నెం. 28-89, ఆర్.యస్.నెం.2/1 లో 133.77 చ॥గ॥లు లేదా 111.84 చ॥మీ॥ల గల స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మచ్చా ఈశ్వరరావు ఆస్తి, **దక్షిణం:** కామినేని వెంకటనారాయణ మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** మారేడు సూర్యనారాయణ ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 133.77 చ॥గ॥లు లేదా 111.84 చ॥మీ॥ల స్థలంలో 44.59 చ॥గ॥లు లేదా 37.283 చ॥మీ॥ల ఉమ్మడి అవిభాజ్యపు వాటా (ప్రతి ఫ్లాట్‌లో 22.295 చ॥గ॥లు). షెడ్యూల్-బి: 1వ ఐటెం: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ లక్ష్మి రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-1 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ. పై నాలుగు సరిహద్దుల మధ్య కామన్ ఏరియాతో కలిపి 550 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 20 చ॥అ॥ల స్కూటర్ పార్కింగ్ ఏరియా అన్ని సౌలభ్యం హక్కులతో. షెడ్యూల్-బి: 2వ ఐటెం: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ లక్ష్మి రెసిడెన్సీ" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-2 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ ఎఫ్.ఎఫ్-1 మధ్య ఉమ్మడి గోడ, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు మరియు మెట్లు. పై నాలుగు సరిహద్దుల మధ్య కామన్ ఏరియాతో కలిపి 550 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 20 చ॥అ॥ల స్కూటర్ పార్కింగ్ ఏరియా అన్ని సౌలభ్య హక్కులతో.
ది.01-01-2021 నాటికి **రూ॥ 30,01,993.62** పై (అక్షరాల ముప్పై లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల తొంబై మూడు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **21,10,500/-** ధరావత్తు ధర రూ.**2,11,050/-**

3) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ సానం యేలేశ్వర రావు,** తండ్రి: వెంకటయ్య, మరియు **శ్రీమతి సానం ఉదయ లక్ష్మీ,** భర్త: సానం యేలేశ్వర రావు, 4-5-26/50-సి 1/2, నవభారత్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522006.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2, దగ్గరి డి.నెం.8-200లో మొత్తం 5178.80 చ॥గ॥లలో 40 చ॥గ॥లు లేదా 33.445 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥ల విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.445 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-3 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1360 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
ది.05-08-2019 నాటికి **రూ॥ 21,35,251.80** పై (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల యాభై ఒక్క రూపాయల ఎనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **17,29,800/-** ధరావత్తు ధర రూ.**1,72,980/-**

4) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ షేక్ కరిముల్లా,** తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **శ్రీమతి బుష్రా ఇఫ్ఫాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విధ్యాధరపురం, విజయవాడ-12.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
ది.01-02-2019 నాటికి **రూ॥ 36,54,676.80** పై (అక్షరాల ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఆరు రూపాయల ఎనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **20,98,800/-** ధరావత్తు ధర రూ.**2,09,880/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in and https://www.ibapi.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం.**0866-2496647, 9956280009**, బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0816094@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : **24-02-2023** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తుది ఉత్తర్వులకు లోబడి ఉండాలి

హయగ్రీవ నిర్మాణాలపై హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ జిల్లా యందాడ గ్రామంలో హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ చేస్తున్న నిర్మాణాలను నిలిపివేయాలని జివిఎంసి కమిషనరు ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే విధించింది. అయితే కమిషనరు జారీ చేసే తుది ఉత్తర్వులకు లోబడి ఆ సంస్థ నిర్మాణాలు ఉంటాయని పేర్కొంది. కమిషనరు ఇచ్చిన నోటీసుకు రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని హయగ్రీవ సంస్థకు ఆదేశాలు జారీ చేస్తూ జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ మంగళవారం ఆదేశించారు. ఆ సంస్థ ఇచ్చే వివరణ ఆధారంగా మూడు వారాల్లో తుది ఉత్తర్వులు జారీ చేయాలని జివిఎంసి కమిషనరుకు ఉత్తర్వులు జారీ చేశారు. యందాడలోని 12.51 ఎకరాల్లో హయగ్రీవా ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ నిర్మాణాల్లో లోపాలున్నాయని, వాటి నిర్మాణాలను ఆపేయాలని పేర్కొంటూ కమిషనరు నోటీసులు ఇచ్చారు. దీనిని ఆ సంస్థ సవాల్ చేసిన పిటిషన్‌లో పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు పిటిషన్‌పై విచారణను మూసేసింది.

పింఛను రూ.9 వేలు అమలు చేయాలి

ప్రజాశక్తి- నెల్లిమర్ల (విజయనగరం జిల్లా)

కార్మికులకు కనీస పింఛరె రూ.9వేలు అమలు చేయాలని ఈ పిఎస్ పింఛన్ల దార్ల సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు, మొయిద పాపారావు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ ఈపిఎస్ పింఛన్‌దార్లు దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుంటే ఈపిఎస్ సంస్థ సుప్రీం కోర్టు మార్గ దర్శకాల పేరిట ఉద్యోగులను, కార్మికులను గందర గోళానికి గురి చేయడం సమంజసం కాదన్నారు. కాబట్టి పెరుగుతున్న ధరలను బట్టి కనీస పింఛన్ రూ. 9వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి విలేకరికి వైసిపి నేత బెదిరింపులు

ప్రజాశక్తి- లక్కవరపుకోట

లక్కవరపుకోట ప్రజాశక్తి విలేకరి పి. శ్రీనివాసరాజును మండలానికి చెందిన వైసిపి నేత కూరాకుల సూర్యారావు అలియాస్ సూరితాత బెదిరించారు. ఈ నెల 25న 'వైసిపిలో గ్రూపుల పోరు' అనే శీర్షికతో ప్రజాశక్తిలో కథనం వెలువడింది. దీనిపై స్పందించిన సూరితాత మంగళవారం ఉదయం ఎంపిడిఒ కార్యాలయం వద్ద విలేకరిని అడ్డగించి చంపుతానని బెదిరించాడు. దీనిపై శ్రీనివాసరాజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వార్తను ఉద్దేశించి ఏంటిరా నీ రాతలు, ఒళ్ళు దగ్గర పెట్టుకుని వార్తలు రాయరా, మా పార్టీలో గ్రూపుల గురించి నీకెందుకురా, చిరిగిన ఫ్లెక్సీలకు నీకు సంబంధం ఏంటిరా, అంటూ తనను బెదిరించాడని తనను కళ్యాణ మండపం వద్దకు రమ్మని అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనకు రక్షణ కల్పించి వైసిపి నేత సూరితాతపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అనంతరం హెచ్‌సి కొండబాబు ఫిర్యాదు స్వీకరించగా, ఎస్ఐ ఎం ముకుందరావు ఎటువంటి ఆందోళన చెందొద్దని చరవాణిలో శ్రీనివాసరాజుకు భరోసా ఇచ్చారు.

వేధిస్తోన్న సర్వే రాళ్ల కొరత

- 2 వేల గ్రామాలకు 23 లక్షలు రాళ్లు అవసరం
- భూముల్లో నాటినవి కేవలం 2.3 లక్షలు
- పీస్ రేటు పెంచాలంటున్న గ్రానైట్ యాజమాన్యాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన భూముల రీ సర్వేకు సర్వే రాళ్ల కొరత వేధిస్తోంది. 2023 డిసెంబరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 17 వేలకు పైచిలుకు గ్రామాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఈ మేరకు సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా గ్రామ సర్వేయర్లపై ప్రభుత్వం ఒత్తిడిని తీవ్రతరం చేసింది. తొలి విడతగా భూముల రీ సర్వే చేపట్టిన 2 వేల గ్రామాల్లో నేటికీ హద్దులకు సంబంధించిన సర్వే రాళ్ల నాటే పని ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అనే చందంగా తయారైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి 23.28 లక్షల సర్వే రాళ్లు కావాలని ఎపి మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎండిసి)కు ఇండెంట్ రాగా, ఇందులో ఇప్పటి వరకు కేవలం 5.6 లక్షల సర్వే రాళ్లు మాత్రమే సరఫరా చేయగలిగారు. ఇందులో కూడా కేవలం 2.3 లక్షల సర్వే రాళ్లను మాత్రమే రీ సర్వే పూర్తయిన భూములు, గ్రామాల మధ్య హద్దులకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బంది భూమిలో నాటారు. ప్రభుత్వం సర్వే రాళ్లకు సంబంధించి భూమిలో సరిహద్దు బెండు వద్ద రాసే ఒక స్టోన్‌కు రూ.90, రెండు గ్రామాల మధ్య హద్దులు నిర్ణయించే రాళ్లను నాటితే ఒకదానికి రూ.130 ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే సర్వే రాళ్ల సమస్యను

అధిగమించేందుకు ఫిబ్రవరి 14న గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులతో రాష్ట్ర గనులు, ఇంధన, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వేకు 3 కోట్ల సర్వే రాళ్లు అవసరమవుతాయని అంచనా వేశారు. గ్రానైట్ లీజుదారుల నుంచి ఉచితంగా ముడిరాయిని సర్వే రాళ్ల కోసం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రానైట్ లీజుదారులు ఇందులో ఎదురవుతున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ముడిరాయిలో నాణ్యత లేకపోవడంతో తయారీ వ్యయం పెరుగతోందని, ప్రస్తుతం ఇస్తున్న రేటును పెంచే విషయాన్ని ప్రభుత్వం పునపరిశీలించాలని, గ్రానైట్ సర్వేరాళ్ల రవాణాను తయారీదారులకే అప్పగించాలని కోరారు.

జిల్లాల వారీ సర్వే రాళ్ల వివరాలు

జిల్లా పేరు	ఎపిఎండిసి ఇండెంట్ గ్రామాలు	సర్వే రాళ్లు చేర్చిన గ్రామాలు	సర్వే రాళ్లు నాటడం పూర్తయిన గ్రామాలు
శ్రీకాకుళం	354	180	22
విజయనగరం	179	67	6
పార్వతీపురం మన్యం	95	24	0
విశాఖపట్నం	11	5	4
అనకాపల్లి	143	17	2
అల్లూరి సీతారామరాజు	2	2	2
కాకినాడ	121	39	3
తూర్పుగోదావరి	44	43	24
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ	65	13	3
ఏలూరు	81	71	9
పశ్చిమ గోదావరి	16	16	16
కృష్ణా	100	51	3
ఎన్‌టిఆర్	14	3	1
గుంటూరు	5	5	4
పల్నాడు	70	19	2
బాపట్ల	24	29	8
ప్రకాశం	41	27	19
నెల్లూరు	118	21	10
చిత్తూరు	134	21	5
తిరుపతి	69	20	13
వైఎస్‌ఆర్ కడప	85	32	31
అన్నమయ్య	84	16	9
కర్నూలు	67	7	7
నంద్యాల	11	10	1
అనంతపురం	41	10	7
శ్రీసత్యసాయి	26	22	22
మొత్తం:	**2,000**	**770**	**233**

సదస్సులో మాట్లాడుతున్న వాసిరెడ్డి పద్మ

మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుంది

మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

మహిళలు బాగుంటేనే కుటుంబం, పిల్లలు, సమాజం బాగుంటుందని, మహిళలు తమను తాము ప్రేమించుకోవడంతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. 'మహిళలకు ఆరోగ్యం - మహిళలు, బాలికలకు సమానత్వం' అనే అంశంపై జాతీయ మహిళా కమిషన్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. మహిళ కమిషన్ సెక్రటరీ వై.శైలజ అధ్యక్షతన జరిగిన సదస్సులో వాసిరెడ్డి పద్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటికి కారణాలు చాలా ప్రత్యేకమైనవని చెప్పారు. మహిళల్లో ఆరోగ్య సమస్యలు కేన్సర్‌కు దారి తీస్తున్నాయని, భావోద్వేగాలు ఇందుకు కారణమని తెలిపారు. భావోద్వేగాలను నియంత్రించుకోవడం మహిళలకు పెద్ద పరీక్ష అన్నారు. వీటన్నింటినీ తట్టుకుని నిలబడాలంటే మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలని, తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. అందుకు మహిళా కమిషన్ దన్నుగా ఉంటుందని చెప్పారు. తొలుత వర్సిటీలోని క్లినిక్‌లో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యులు వినీత, వర్సిటీ వైస్ ఛాన్సలర్ పి.రాజశేఖర్, రిజిస్టర్ శాంతిశ్రీ, వైద్యులు శారద, రాధిక పాల్గొన్నారు.

ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు

వాయిదాలు చెల్లించలేదని గర్భిణి భర్తను తీసుకెళ్లిన వ్యాపారులు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం, అమలాపురం

ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. బైక్ వాయిదాల చెల్లించలేదని ఒక మహిళ భర్తను మంగళవారం ఫైనాన్స్ కంపెనీ వారు తీసుకువెళ్లిన ఘటన అమలాపురంలో చోటుచేసుకుంది. వివరాలు ఇవి. ఉప్పలగుప్తం మండలం సరిపెల్ల గ్రామానికి చెందిన లంకలపల్లి శిరీష అమలాపురం పట్టణానికి చెందిన పద్మ పూజిత మోటర్ బైక్ ఫైనాన్స్ కంపెనీ వాళ్ల ద్వారా బైక్ తీసుకుంది.. అయితే రెండు నెలలకు సంబంధించి నెలకు రూ.6వేల చొప్పున రూ.12వేలు బకాయి పడింది. వాయిదాలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది అమలాపురం పట్టణం ముస్లిం వీధిలో అద్దెకు ఉంటున్న శిరీష ఇంటికి వచ్చారు. ఆమె భర్త రవీంద్రను తీసుకెళ్లారు. దీంతో ఆమె పట్టణ పోలీసులను ఆశ్రయించింది. తాను ప్రస్తుతం ఎనిమిదో నెల గర్భిణినని. కొంత సమయం ఇస్తే వాయిదాలు చెల్లిస్తామని చెప్పినప్పటికీ వారు వినిపించుకోలేదని ఫిర్యాదులో పేర్కొంది.

కాల్ మనీ కేసు నమోదు చేయాలి : సిపిఎం

బైక్ వాయిదాలు చెల్లించని కారణంగా లంకలపల్లి శిరీష ఇంటికి పద్మ పూజ మోటార్ ఫైనాన్స్ కంపెనీ వారు వచ్చి ఆమె భర్త రవీంద్రను తీసుకువెళ్లడం చాలా అన్యాయమని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఫైనాన్సర్లపై కాల్ మనీ కేసు నమోదు చేయాలని వెంటనే శిరీష భర్తను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మహేంద్ర, బజాజ్ తదితర ఫైనాన్స్ కంపెనీలు అనేక మందిని వేధిన్నట్లు తమ దృష్టికి వచ్చాయని వాటిపై ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు జిల్లాలో కాల్ మనీ కేసులు పెరుగు తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, పి.వసంతకుమార్ తదితరులు ఉన్నారు.

శ్రీశైల సత్రాల నిర్మాణానికి కొత్త విధానం

డిప్యూటీ సిఎం కె సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శ్రీశైలంలో కొత్తగా సత్రాలు నిర్మించేందుకు ముందుకు వచ్చేవారి విషయంలో నూతన విధానాన్ని అమలు పరచాలని నిర్ణయం తీసుకున్నామని, రూముల బుకింగ్ విషయంలో దాదాపు 40 శాతం మేర ఆదాయం ఆలయానికి వచ్చేలా చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరికి ఇప్పటికే శ్రీశైలంలో సత్రాలను నిర్మించుకునేందుకు అవకాశం కల్పించామని, ఆయా సత్రాల నిర్వహణ సక్రమంగా లేకపోవడమే కాకుండా వాటి నుంచి ఆలయానికి ఆదాయం రాకపోవడాన్ని గుర్తించి వాటన్నిటినీ క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఆలయం లేని ఊరు ఉండకూడదన్న ప్రాతిపదికన పెద్దఎత్తున ఆలయాల నిర్మాణాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి ఆలయ నిర్మాణానికీ టిటిడి శ్రీవాణి ట్రస్టు అందజేసే రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధుల అభ్యర్థన మేరకు నియోజకవర్గాల వారీ 200 ఆలయాల నిర్మాణాలను చేపట్టేందుకు ఆమోదం తెలిపామన్నారు.

దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 978 ఆలయాల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, ప్రతి 25 ఆలయాల నిర్మాణాల పనుల బాధ్యతలను ఒక సహాయక ఇంజినీరుకు అప్పగించామని పేర్కొన్నారు. ఆలయాల పునరుద్ధరణ, ధూప దీప నైవేద్యాల కోసం మంజూరు చేసిన సిజిఎఫ్ నిధులు రూ.270 కోట్లలో ఇప్పటికే రూ.238.19 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు.

జాతీయ స్థాయి సైంటిస్ట్ అవార్డుకి ఉమామహేశ్వరి

ప్రజాశక్తి- రేగిడి (విజయనగరం జిల్లా)

రేగిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయిని బూరివిల్లి ఉమామహేశ్వరి 'సారాభాయ్' జాతీయ స్థాయి సైంటిస్ట్ అవార్డుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయులు రామినాయుడు తెలిపారు. దేశ వ్యాప్తంగా వేలాది మంది ఉపాధ్యాయులు పోటి పడినా సారాభాయ్ టీచర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డుకు తమ పాఠశాలలో పనిచేస్తున్న సైన్సు టీచర్ ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ, రాష్ట్ర, పాఠశాల స్థాయిలో ఆమె చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఇస్రో, డిఎస్టి, ఎన్‌సిఇఆర్‌టి సైంటిస్టులు జ్యూరీ సభ్యులుగా ఇంటర్వ్యూ నిర్వహించి ఆమెను అభినందిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. ఈ అవార్డుకు మూడు స్థాయిలలో ఎంపిక ప్రక్రియ ఆన్‌లైన్‌లో నిర్వహించారన్నారు. ఈ మేరకు ఆమెను ఎంపిపి అప్పల నరసమ్మ, వైస్ ఎంపిపిలు టంకాల అచ్చం నాయుడు, వావిలపల్లి జగన్మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. రామినాయుడు, సిబ్బంది, మండల విద్యా శాఖాధికారి ఎంవి ప్రసాద్‌రావు, జిల్లా సైన్స్ ఆఫీసర కృష్ణారావు, వివిఎమ్ స్టేట్ కోఆర్డినేటర్ ఎ.పున్నయ్య, సర్పంచ్ కిమిడి రవిశంకర్, విద్యా కమిటీ చైర్మన్ ఎం. రామకృష్ణ అభినందించారు.

ఎపి పోలీస్‌కు ఆరు అవార్డులు

- అభినందించిన డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వృత్తి నైపుణ్యత అంశంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ విభాగానికి జాతీయస్థాయి పోటీల్లో ఆరు అవార్డులు దక్కాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి 28 టీమ్‌లతో రెండు వేలమంది పోలీసులు పాల్గొన్న ఈ పోటీల్లో ఎపి పోలీస్ మూడో స్థానంలో నిలిచింది. ఈ నెల 13 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రాత పరీక్ష, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ అండ్ ఫార్వార్డ్ ఎగ్జిబిట్స్, క్రైమ్ సెన్స్ ఫొటో గ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్, ప్రోగ్రామింగ్ ఎబిలిటి వంటి 11 సాంకేతిక అంశాల్లో పాల్గొన్న రాష్ట్ర పోలీసులు రెండు స్వర్ణాలు, మూడు రజతాలు, ఒక కాంస్య పతకంతో కలిపి మొత్తం ఆరు పతకాలను సాధించారు. ఈ పోటీల్లో రాణించిన పోలీసులకు మంగళవారం డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. స్వర్ణ పతక విజేతలకు రూ.10 వేలు, రజత పతక విజేతలకు రూ.8 వేలు, కాంస్య పతక విజేతకు రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని డిజిపి అందజేశారు. పతకాలు సాధించిన పోలీసులకు ఇంక్రిమెంట్ల రూపంలో కూడా నగదు బహుమతిని ప్రకటించారు. స్వర్ణపతకం విజేతలకు మూడు ఇంక్రిమెంట్లతో రూ.3 లక్షలు, రజత పతక విజేతలకు రెండు ఇంక్రిమెంట్లతో రూ.రెండు లక్షలు, కాంస్య పతక విజేతకు ఒక ఇంక్రిమెంట్‌తో రూ.లక్ష అందించేలా శాఖాపరమైన ప్రోత్సాహకాన్ని అందిం చారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ఎలాంటి పోటీల్లో నైనా రాష్ట్ర పోలీసులు రాణించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలతో ఎపి పోలీసులకు మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజి ఎల్‌కెవి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రాసిమ్‌కు అనుమతులు ఇవ్వొద్దు

- ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి - బిక్కవోలు

కాలుష్య కారకమైన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దని పలువురు ప్రజాభిప్రాయ సేకరణలో విజ్ఞప్తి చేశారు. మంగళవారం బలభద్రపురంలోని హైస్కూల్‌లో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సభను నిర్వహించారు. గత పరిస్థితుల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసులు భారీగా మొహరించారు. ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు పలువురు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గతంలో ఇదే ఫ్యాక్టరీ కోసం అప్పటి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా స్థానిక ప్రజలు చెప్పులతో దాడి చేయడంతో సుమారు 500 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన సభకు 300 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముంబయి ఐఐటి విద్యార్థి ఆత్మహత్యపై విచారణకు సిట్ ఏర్పాటు

ముంబయి : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముంబయి ఐఐటి విద్యార్థి దర్శన్ సొలంకి ఆత్మహత్య ఘటనపై విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సీనియర్ పోలీస్ అధికారి నేతృత్వంలోని ఈ సిట్‌ను ఏర్పాటు చేసినట్లు మహారాష్ట్ర పోలీసులు మంగళవారం వెల్లడించారు. ముంబయి ఐఐటిలో బిటెక్ (కెమికల్) మొదటి సంవత్సరం విద్యార్థి సొలంకి ఫిబ్రవరి 12న ప్రాంగణంలోని ఒక హస్టల్ బిల్డింగ్ ఏడో అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. 18 ఏళ్ల సోలంకి గుజరాత్‌లో అహ్మదాబాద్‌కు చెందిన విద్యార్థి. ఎస్‌సి అయిన సోలంకి ఐఐటిలో కుల వివక్షతో అవమానాలు ఎదుర్కొన్నాడని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. సొలంకి మృతిపై అనుమానాలు ఉన్నాయని సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. దీంతో ఆత్మహత్యపై విచారణకు ఫిబ్రవరి 24న మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) లక్ష్మీ గౌతమ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందం సొలంకి తల్లిదండ్రులు, ఐఐటి అధికారులు, సంఘటనకు ప్రత్యక్ష సాక్ష్యులుగా ఉన్న విద్యార్థులను విచారించి వాంగ్మూలాలను నమోదు చేస్తుందని మహారాష్ట్ర పోలీసులు తెలిపారు. అలాగే, సోలంకి కుల వివక్షను ఎదుర్కొన్నాడనే ఆరోపణలపై కూడా విచారణ జరుపుతుందని చెప్పారు. కాగా, సోలంకి మృతిపై ఇప్పటికే పొవాయ్ పోలీసులు ప్రమాద మరణ నివేదిక (ఎడిఆర్)ను నమోదు చేశారు. ఐఐటి విద్యార్థులతో సహా పలువురి వాంగ్మూలాలను నమోదు చేశారు. ఇప్పుడీ కేసును సిట్ విచారించనుంది.

వైసిపిలో 'ఎంఎల్‌సి' టెన్షన్..!

- ఏకగ్రీవం కాకుండా ఫలించిన టిడిపి వ్యూహం
- స్వతంత్ర అభ్యర్థులు నలుగురు టిడిపి అనుకూలురే
- వైసిపికి అధిక ఓట్లు ఉన్నప్పటికీ లోలోన గుబులు
- టిడిపి, జనసేన ఒక్కటిగా ఎత్తుగడలు
- క్యాంపు రాజకీయాల వైపు వైసిపి ఆలోచనలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అధికార వైసిపికి ఎంఎల్‌సి ఎన్నికల టెన్షన్ పట్టుకుంది. స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి రెండు స్థానాలను ఏకగ్రీవంగా సొంతం చేసుకోవాలనే ఎత్తుగడ బెడిసి కొట్టడంతో మంత్రులు, ఎంఎల్ఎలు తలలు పట్టుకుంటున్నారు. ఎంఎల్‌సి ఎన్నికలు ఏకగ్రీవం కాకుండా టిడిపి వేసిన ఎత్తుగడ ఫలించడంతో ఒక్కసారిగా రాజకీయ పరిస్థితులు మారాయి. రెండు ఎంఎల్‌సి ఎన్నికల స్థానాలకు సంబంధించి ఆరుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ఇద్దరు వైసిపి, నలుగురు టిడిపి అనుయాయులు. మార్చి 13న ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ జరగనుంది. జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ఉపయోగించుకోనున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,105 మంది స్థానిక ప్రజాప్రతినిధులు ఓటర్లుగా ఉన్నారు.

వీరిలో వైసిపి ప్రజాప్రతినిధులు 870 మంది ఉండగా టిడిపి, జనసేన, ఇతరులు కలిపి 235 మంది వరకూ ఉన్న పరిస్థితి నెలకొంది. అత్యధిక ఓటర్లు కలిగిన వైసిపికే రెండు ఎంఎల్‌సి స్థానాలు సొంతం కానున్నాయి. ఎన్నికల పోరు అనివార్యం కావడంతో పరిస్థితులు ఏవిధంగా మారుతాయోననే భయం వైసిపిని వెంటాడుతోంది. టిడిపి ప్రత్యక్షంగా అభ్యర్థులను పోటీలోకి దింపకపోయినా వెనకుండి నడిపిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

అసంతృప్తి కొంప ముంచుతుందా..?

వైసిపి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో ప్రభుత్వం, పార్టీ తీరుపై సైతం అసంతృప్తి ఉన్నట్లు అంతా అంచనా వేస్తున్నారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం, ప్రజాప్రతినిధులకు పెద్దగా గౌరవం లభించకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ అసంతృప్తిని తమవైపు తిప్పుకుని వైసిపిని దెబ్బకొట్టాలని టిడిపి, వైసిపి ఎత్తుగడలు వేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి, ద్వితీయ ఓట్లు ప్రాధన్యత ప్రాతిపదికన ఎన్నికలు జరగనున్నాయి. దీంతో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలవాలంటే 553 వరకూ ఓట్లు రావాల్సి ఉంటుంది. టిడిపి, వైసిపి, ఇతరుల ఓట్లు దాదాపు 235 వరకూ ఉన్నాయి. మరో 320 ఓట్లు సాధించగలిగితే గెలిచే అవకాశం ఉంటుంది. ఒకవేళ కొంతమేర మొదటి ప్రాధాన్యత ఓట్లు తగ్గినా ద్వితీయ ప్రాధాన్యత ఓటు సాధించినా పరిస్థితులు తారుమారవుతాయని అంచనా వేస్తున్నారు. దీనికి తగినట్లుగా ప్రతిపక్ష నాయకులు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. టిడిపి సానుభూతిపరులు నలుగురు బరిలో ఉండటంతో ఏవిధంగా ముందుకు సాగుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఒకరిని మాత్రమే పోటీదారునిగా ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. గతంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో మేకా శేషుబాబు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అదే విధమైన వ్యూహాన్ని టిడిపి, జనసేన ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులను తమవైపు తిప్పుకునేవిధంగా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం.

క్యాంపు రాజకీయాలపై వైసిపి ఆలోచన..?

ఎంఎల్‌సి ఎన్నికలు అనివార్యం కావడంతో వైసిపి క్యాంపు రాజకీయాల వైపు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు చెదిరిపోకుండా ముందుగానే సమీకరించి ఒకచోట ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెబుతున్నారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం, ఓటు ఎలా వేయాలో చెప్పడంతోపాటు ఏఒక్కరూ చెదిరిపోకుండా చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎంఎల్‌సి ఎన్నికలు రసవత్తరంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. స్వతంత్ర అభ్యర్థులు గెలవకపోయినా ఓట్లు చీల్చగలిగితే వైసిపికి ఎదురుదెబ్బ తగిలినట్లుగానే ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. ఓట్లు చీలకుండా వైసిపి మంత్రులు, ఎంఎల్ఎలు తమ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నట్లు తెలుస్తోంది.

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम — एक परिवार

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.59ఎ-21-7/3, హై స్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఏపి-520007,టెలి: 0866-2431225.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన (అనుబంధం-4ఎ)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేనగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేయబడిన స్థిరాస్తులును బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది, మరియు పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు బకాయి వున్న మిగతా బాకీని రికవర్‌చేయుట కొరకు (అమ్మకం తేది) 31.03.2023న "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు వాటిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు అనునవి ఇందు దిగువ ఇచ్చిన విధంగా ఉన్నవి:

క్ర. సం	రుణగ్రహీతలు, హామీదారుల పేరు & సంబంధిత బ్రాంచి	19.07.2022 నాటికి బకాయి మొత్తాలు	తెలిసిన రుణభారాలతో స్థిరాస్తి యొక్క చిన్న వివరణ	స్వాధీనత రకం	రిజర్వు ధర	ధరావత్తు (ఇఎండి)	బిడ్ పెంపుదల మొత్తాలు (రూ.లక్షల్లో)
1.	మెసెర్స్. పరం శాంతి ఎంటర్‌ప్రైజెస్, ఆఫీసు **చిరునామా:** 32-37-17/1, మాచవరం, వాటర్ ట్యాంక్ వీధి, విజయవాడ-520004 **యూనిట్ చిరునామా:** ఫ్లాట్ నం.48, 49, అలీప్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, సూరంపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, భాగస్వాములు మరియు హామీదారులు: 2) శ్రీ. రావూరి దీరజ్ రామ్, తండ్రి. రావూరి వెంకట దుర్గా ప్రసాద్, 32-37-17/1, మాచవరం, వాటర్ ట్యాంక్ వీధి, విజయవాడ-520004. మరియు సన్‌షైన్ ప్లాజా అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, హెచ్‌పి గ్యాస్ స్టేషన్ ఎదురు, 5వ లైన్, కరెన్సీ నగర్, విజయవాడ-520008. 3) శ్రీమతి. రావూరి విజయలక్ష్మి, భర్త. రావూరి వెంకట దుర్గా ప్రసాద్, 32-37-17/1, మాచవరం, వాటర్ ట్యాంక్ వీధి, విజయవాడ-520004 మరియు సన్‌షైన్ ప్లాజా అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, హెచ్‌పి గ్యాస్ స్టేషన్ ఎదురు, 5వ లైన్, కరెన్సీ నగర్, విజయవాడ-520008. **విజయవాడ శాఖ: 8446865687 / 7672033497 / 9763002535**	**రూ.1,24,27,554/-** (ఒక కోటీ ఇరవై నాలుగు లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ రూ. 5,67,331/- (ఐదు లక్షల అరవై ఏడు వేల మూడు వందల ముప్పై ఒక రూపాయలు మాత్రమే) 19.07.2022 వరకు మరియు దానిపై వడ్డీ 11.85 శాతం (2 శాతం పానెల్ వడ్డీతో సహా) అనగా 20.07.2022 ప్లస్ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు ఏవైనా.	1. కృష్ణాజిల్లా, విజయవాడ, తూర్పు గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, జాగిర్ మాచవరం వద్ద ఉన్న తనఖా ఆస్తి సర్వే డ్రె బ్లాక్ నం.19, రెవెన్యూ వార్డు నం.16, బ్లాక్ నం.7, ఎన్.టి.ఎస్.నం.3, పాత మున్సిపల్ వార్డు నం.27, ప్రస్తుత మున్సిపల్ వార్డు నం.32, కొత్త మూల్యాంకనం నం.1073098828, డో.నం.32-37-17/1 ఆస్తి ఉన్న హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: దురు మరియదాస్ యొక్క ఆస్తి, ఉత్తరం: కొల్లి విజయభాస్కర్ రెడ్డి యొక్క ఆస్తి.	భౌతికం	రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
			2. కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, జాగిర్ మాచవరం వద్ద ఉన్న తనఖా ఆస్తి సర్వే డ్రె బ్లాక్ నం.14, రెవెన్యూ వార్డు నం.16, బ్లాక్ నం.7, ఎన్.టి.ఎస్.నం.3, మున్సిపల్ వార్డు నం.32, కొత్త మూల్యాంకనం నం.1073099036, డో.నం.32-35-43 ఆస్తి ఉన్న హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: కె.ఎస్.వీరయ్య యొక్క కాంపౌండ్ గోడ, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: రామరాజు వెంకట్రావు యొక్క ఆస్తికి అనుకొని ఉన్న ఈ ఆస్తి కాంపౌండ్ గోడ.	భౌతికం	రూ. 40,00,000/- (నలభై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేదీ: 31.02.2023 న మ.1గం.ల నుండి సా.5.00గం.ల మధ్య, చివరి 10 నిమిషాల్లో బిడ్ వేసిన పక్షంలో 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో ఉంటుంది.

ఆస్తుల తనిఖీ: 20.03.2023 & 21.03.2023, ఉ.10.00గం.లు నుండి సా.05.00గం.ల మధ్య

బిడ్ దరఖాస్తు/కెవైసి పత్రాలు/ధరావత్తు రుజువు మొ॥వాటిని దాఖలుచేయుట కొరకు చివరి తేదీ- ఐబిఎపిఐ -ఇ బిడికెఆర్‌ఎవై ప్రమాణాల ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి బ్యాంకు యొక్క వెబ్‌సైట్ https://www.bankofmaharashtra.in/propsale.asp లో మరియు ఇ-బిడికెఆర్‌ఎవై (www.ibapi.in) పై కూడా ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

తేది:01.03.2023, ప్రదేశం: విజయవాడ — సం/- ఆధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

సర్కారు ఉద్యోగాల భర్తీ ఏదీ?

2022లో 8.8శాతం తగ్గుదల

- **2018-22 మధ్య కేంద్ర నియామకాలు 5.52లక్షలు**
- **రాష్ట్రాల్లో 24 లక్షల ఉద్యోగాల కల్పన**

న్యూఢిల్లీ : అంతకుముందు ఏడాదితో పోల్చితే 2022లో దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాల కల్పన గణనీయంగా తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగ కల్పన 2022లో 8.8శాతం తగ్గుదల నమోదైందని ఒక ఆంగ్ల దినపత్రిక వార్తా కథనం పేర్కొంది. దేశవ్యాప్తంగా ఎక్కడైనా.. ప్రభుత్వ ఉద్యోగ నియామకం జరిగితే, ఆ నియామకానికి సంబంధించి 'నూతన పెన్షన్ పథకం'లో నమోదుచేయాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర నియామకాల వివరాల్ని 'ఎన్‌పిఎస్' చందాదార్ల (సబ్‌స్క్రిప్షన్ల) వివరాలతో తెలుసుకోవచ్చునని వార్తా కథనం పేర్కొంది. ఎన్‌పిఎస్ చందాదార్ల సంఖ్య ప్రకారం, 2021లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు 6,19,835 ఉన్నాయి. 2022నాటికి ఆ సంఖ్య 5,65,500కి మాత్రమే పరిమితమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఉద్యోగ కల్పనలో వృద్ధి 8.8శాతం పడిపోయిందని వార్తా కథనం వివరించింది. 2018-22 మధ్యకాలంలో కేంద్రం భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య 5,52,510. ఇదే కాలంలో రాష్ట్రాల్లో 24 లక్షల కొత్త ఉద్యోగాలు భర్తీ అయ్యాయి.

ఎన్‌పిఎస్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నాయి. ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, పంజాబ్‌లో ఎన్‌పిఎస్‌ను రద్దు చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెచ్చాయి. సైనిక బలగాల్లో పనిచేసిన వారికి తప్ప, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రస్తుతం ఎన్‌పిఎస్ అమలవుతోంది. ఈ పథకం 2004 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై ఒక అంచనాకు రావడానికి 'ఎన్‌పిఎస్ చందాదార్ల' గణాంకాలు ఉపయోగపడతాయని వార్తా కథనం అభిప్రాయపడింది. ఎన్‌పిఎస్‌లో యువ చందాదార్ల (18-28 సంవత్సరాలు) వాటా 2021లో 67.8శాతం ఉండగా, 2022లో 5.2శాతం తగ్గింది. మొత్తం చందాదార్లలో కేంద్రం వాటా 2021లో 1,23,665 కాగా, 2022లో 1,18,020గా ఉంది.

నేటి నుంచి జి-20 సమావేశాలు

- **హాజరుకానున్న అమెరికా, చైనా, జర్మనీ మంత్రులు**
- **జపాన్ దూరం!**

న్యూఢిల్లీ : భారత్‌లో ఈ నెల 1, 2 తేదీల్లో జరగనున్న జి 20 విదేశాంగ మంత్రుల సమావేశానికి అమెరికా, చైనా, జర్మనీసహా పలు దేశాల మంత్రులు హాజరుకానున్నారు. జపాన్ మంత్రి రాక ఇంకా ఖరారు కాలేదు. తమ విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్ హాజరవుతారని చైనా మంగళవారం ప్రకటించింది. భారత అధ్యక్షతన జి20 విదేశాంగ మంత్రుల సమావేశం ఈ నెల 1, 2 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న సంగతి తెలిసిందే. భారత్‌కు చెందిన అధికారుల బృందం మూడేళ్ల తరువాత చైనాలో ఇటీవల పర్యటించింది. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆహ్వానం మేరకు జి-20 సమావేశంలో క్విన్ పాల్గొంటారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి దేశాలు ఇంకా చాలా చేయాల్సి ఉందని తెలిపింది.

సమావేశానికి జపాన్ దూరం?

భారత్‌లో జరిగే జి-20 విదేశాంగ మంత్రులు సమావేశంలో జపాన్ పాల్గొనడంపై అనుమానం నెలకొంది. ఈ సమావేశాలకు జపాన్ నుంచి ఎవరు ప్రాతినిధ్యం వహించాలో ఇంకా నిర్ణయించలేదని

మంగళవారం టోక్యోలో మీడియా సమావేశంలో ఆ దేశ విదేశాంగ మంత్రి యోషిమాసా హయాషి తెలిపారు. ప్రస్తుతం జపాన్‌లో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలపై కీలక నేతలందరూ దృష్టి పెట్టడం వల్లే జి-20 సమావేశాన్ని జపాన్ దాటవేస్తుందని వ్యాఖ్యలు వస్తున్నాయి. ఈ సమావేశాలకు జి-20తో సహా 40 దేశాలను భారత్ ఆహ్వానించింది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, జర్మనీ విదేశాంగ మంత్రి అన్నాలెనా తదితరులు బుధవారానికి భారత్ చేరుకోనున్నారు. ఈ సమావేశం బుధవారం ప్రారంభమైనా కీలకమైన సెషన్స్ గురువారం రాష్ట్రపతి భవన్‌లో జరగనున్నాయి.

ఎండలు మండుతాయి..

- **జాగ్రత్తలు పాటించాల్సిందే**
- **ప్రజలకు ఆరోగ్య శాఖ హెచ్చరికలు**

న్యూఢిల్లీ : ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉంటాయనే భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హెచ్చరిక నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతల నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంగళవారం మార్గదర్శకాలను జారీ చేసింది. ఎండలు మండుతున్న క్రమంలో ప్రజలు తగినంతగా నీరు తాగాలని మార్గదర్శకాల్లో సూచించింది. వేడిగాలుల నుంచి ఉపశమనం పొందేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఏం చేయకూడదనే వివరాలతో మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) తీసుకోవాలి, మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు తాగాలి, వదులైన కాటన్ దుస్తులు ధరించాలని సూచించింది. అలాగే గొడుగు, క్యాప్, టవల్‌తో తలను కవర్ చేసుకోవాలి, చల్లని ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం వేళల్లోనే బయట పనులను చక్కబెట్టుకోవాలని తెలిపింది. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య బయటకు రాకూడదు, ఒత్తిడితో కూడిన పనులకు దూరం, చెప్పులు లేకుండా బయటకు రాకూడదని హెచ్చరించింది.

ఉల్లి రైతుకు కన్నీరు..

- **నాసిక్‌లో కిలో ఉల్లి రూ.1.. పాకిస్తాన్‌లో రూ.250**
- **మార్కెట్ ఛార్జీలు, కమిషన్ చెల్లించాక.. రైతుకు దక్కేది 'సున్నా'**
- **512 కిలోలు అమ్ముకుంటే.. రూ.2 చెక్ అందుకున్న రైతు**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు కనిష్టస్థాయికి పడిపోయాయి. మార్కెట్‌లో పంటను అమ్ముకోలేక.. దిక్కుతోచని స్థితిలో ఉల్లి రైతు చిక్కుకున్నాడు. ఎంతోకొంత రాకపోతుందా? అని మార్కెట్‌కు తీసుకెళ్తే.. ఉల్లి ధర రైతుకు కన్నీరు తెప్పిస్తోంది. కిలో ఒక్క రూపాయి కాదు.. రెండు రూపాయలకు అమ్ముకున్నా..రైతుకు దక్కేది సున్నా. మార్కెట్ ఛార్జీలు, కమిషన్ చూసుకున్నాక.. ఉత్తచేతులతో రైతు ఇంటికి పోతున్నాడు. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి కొనుగోలు మార్కెట్ మహారాష్ట్ర నాసిక్ జిల్లా.. 'లాసాల్‌గావ్'లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఇది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఉల్లి రైతులకు మంగళవారం మార్కెట్‌లో లభించిన ధర కేవలం 'ఒక్క రూపాయి'. ఈ లెక్కన అమ్ముకుంటే, పంటను మార్కెట్‌కు తరలించిన వాహనం 'డీజిల్' ఖర్చు కూడా రాదని మహారాష్ట్రలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు పంటను రోడ్డుపైనే పారబోసి నిరసన వ్యక్తంచేస్తున్నారు.

గతకొన్ని రోజులుగా మార్కెట్‌లో ఇవే ధరలు కొనసాగుతున్నాయనీ, దీనిపై అధికారులుగానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగానీ పట్టించుకోవటం లేదని రైతులు వాపోతున్నారు. మనదేశంలో పండిన పంట ఉత్పత్తులను అమెరికా, ఆస్ట్రేలియాకు పంపుతున్న రోజులివి. పక్కనున్న పాకిస్థాన్‌లో ఉల్లిగడ్డకు తీవ్ర కొరత ఉంది. అక్కడి ప్రజలు కిలో రూ.250 చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. మరోవైపు మనదగ్గర చూస్తే ఉల్లి ధర 'రూపాయి'కి పడిపోయింది. నాసిక్ మార్కెట్‌లో రైతులు నిరసనకు దిగుతున్నారు. ఈ ఒక్క రూపాయి కూడా ఎందుకు? అంటూ రోడ్డుమీద ఉల్లిని పారబోసి.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక రైతు 512 కిలోల ఉల్లి మార్కెట్‌కు తీసుకురాగా, కిలో 'ఒక్క రూపాయి' ధర దక్కింది. రూ.2 కోసం పోస్ట్ డేటెడ్ చెక్ రైతు చేతిలో పెట్టారు. ఇది కూడా రైతు బ్యాంక్ ఖాతాలో 15రోజుల తర్వాత జమవుతుంది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. రైతుకు న్యాయం చేసేలా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని సోషల్ మీడియాలో అనేక మంది ప్రశ్నిస్తున్నారు. ఉల్లి ధర విషయంలో కేంద్రం వెంటనే కలుగజేసుకోవాలని, రైతుల్ని ఆదుకోవాలని మహారాష్ట్రలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, స్థానిక నాయకులు పలుమార్లు కోరారు. రైతుల నుంచి కొనుగోలు చేసినది..ఉల్లి దిగుబడి తక్కువగా ఉన్న రాష్ట్రాలకు సరఫరా చేసుకునేలా ట్రేడర్స్‌కు అనుమతులు ఇవ్వాలని, తద్వారా పరిస్థితిని చక్కదిద్దవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

అమెరికా ఆంక్షలు ఏకపక్షం

చైనా ఆగ్రహం

బీజింగ్ : రష్యాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ తమ సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించడాన్ని చైనా ఖండించింది. చట్టవిరుద్ధమైన, ఏకపక్ష ఆంక్షలను ఉపసంహరించుకోకపోతే చైనా నుంచి ప్రతిఘటన ఎదుర్కొంటారని పేర్కొంది. అంతర్జాతీయ చట్టం, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) నిబంధనలను అనుసరించి అమెరికా చర్యలకు ఆధారాలు లేవని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ ఓ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా విధిస్తున్న ఆంక్షలు ఏకపక్షం, చట్టవ్యతిరేకం, చైనీయుల ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు. శాంతిచర్చలకు తీవ్రంగా యత్నించామని, రాజకీయంగా పరిష్కారాన్ని కోరుతున్నామని అన్నారు. మరిన్ని ఆయుధాల విక్రయం కోసం అమెరికా ఇరు దేశాల మధ్య నెలకొన్న సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తోందని విమర్శించారు. శాంతి చర్చలు జరగనీయకుండా అమెరికా చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

టర్కీలో మళ్లీ ప్రకంపనలు

- **ఒకరు మృతి, 69 మందికి గాయాలు**

అంకారా : టర్కీ, సిరియాల్లో వరుసగా ప్రకంపనలు వస్తూనే ఉన్నాయి. సోమవారం టర్కీలోని తూర్పు మలట్యా ప్రావిన్స్‌లో 5.6 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్లు దేశ విపత్తు నిర్వహణ సంస్థ (ఎఎఫ్ఎడి) తెలిపింది. మలట్యా ప్రావిన్స్‌లోని యెసిల్యూర్ట్ పట్టణంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైందని పేర్కొంది. ఈ ఘటనలో ఒకరు మరణించగా, 69 మంది గాయపడినట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 6న దక్షిణ టర్కీ, వాయువ్య సిరియాల్లో వచ్చిన భూకంపం ధాటికి 50,000 మందికి పైగా మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకంపనల అనంతరం సోమవారం టర్కీలో వచ్చిన భూకంపం అతిపెద్ద ప్రకంపనగా అధికారులు వివరించారు. ఈ నెల 20న దక్షిణ టర్కీలోని హతాయ్ ప్రావిన్స్‌లో వరుసగా 6.4, 5.8 తీవ్రతతో రెండుసార్లు ప్రకంపనలు వచ్చాయని, ఈ ఘటనలో ముగ్గురు మరణించారని ఎఎఫ్ఎడి పేర్కొంది. ఫిబ్రవరి 6 అనంతరం 10,000కు పైగా ప్రకంపనలు వచ్చినట్లు వివరించింది.

నార్డ్ స్ట్రీమ్ పేలుళ్లకు కారకులెవరో తేలాలి

- **అమెరికా పాత్రపై అనుమానం**
- **ఐరాస సదస్సులో కొలంబియా వర్శిటీ సుస్థిరాభివృద్ధి కేంద్ర డైరక్టర్**

న్యూయార్క్: రష్యా నుంచి యూరప్‌నకు చమురు, గ్యాస్ సరఫరా చేసే నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్ పేల్చివేతకు కారకులెవరో తేల్చాల్సిన అవసరమెంతైనా ఉందని కొలంబియా యూనివర్సిటీలో సుస్థిరాభివృద్ధి కేంద్రం డైరక్టర్ జెఫ్రీ డి సాచెస్ పేర్కొన్నారు.' పైప్‌లైన్ ధ్వంసం, అనంతర దర్యాప్తు' అనే అంశంపై ఐరాస భద్రతా మండలి ఇటీవల నిర్వహించిన ఒక బహిరంగ సదస్సులో ఆయన ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. దాదాపు గంటసేపు సాగిన జెఫ్రీ డి సాచ్ వీడియో ప్రసంగంలో నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్ పేల్చివేత పై సమగ్ర దర్యాప్తు జరగాలని కోరారు. గత ఏడాది సెప్టెంబరు26న నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్‌ను నాశనం చేయడం అంతర్జాతీయ ఉగ్రవాద చర్య కిందికే వస్తుంది. ఇది ప్రపంచ శాంతికి ముప్పు.గనుక ఈ ఘటనకు బాధ్యులెవరో గుర్తించి, వారిని అంతర్జాతీయ న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన బాధ్యత ఐరాస భద్రతామండలిపై ఉందని ఆయన నొక్కి చెప్పారు. పైప్‌లైన్ ధ్వంసం వల్ల నష్టపోయిన పక్షాలకు పరిహారం కూడా చెల్లించాల్సిన అవసరముంది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూసేందుకు ఇది తప్పని సరి అని ఆయన అన్నారు. నార్డ్ స్ట్రీమ్-2 పైప్‌లైన్స్ నాశనం ఆషామాషీ వ్యవహారం కాదు, ఎంతో ప్లానింగ్, నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం ఉంటే తప్ప ఇది చేయలేరు. ఈ పైప్‌లైన్లల్లో వాడిన పైపులు 10.9 సెంటీ మీటర్ల 1.15 మీటర్ల వ్యాసార్థంతో కూడి చాలా దృఢంగా ఉంటాయి. లొక్కొక్కటి 24 మెట్రిక్ టన్నుల బరువుండే రెండు లక్షల పైపులను ఉపయోగించి ఈ నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్‌ను నిర్మించారు. ఇది సముద్ర గర్భం నుండి వెళ్తుంది. సముద్రంలో 70-90 మీటర్ల లోతులో కాంక్రీట్‌తో ఏర్పాటుచేసిన ఈ భారీ స్టీల్ పైపులను పేల్చడానికి చాలా శక్తివంతమైన, అధునాతన టెక్నాలజీ, పేలుడు పదార్థాలను ఉపయోగించాలి. ఆ టెక్నాలజీ, పేలుడు పదార్థాలను ఎలా రవాణా చేశారు. అంత లోతుకు ఈదుకుంటూ వెళ్లి పేలుడు పదార్థాలను ఎలా అమర్చారు. ఎక్కడి నుంచి పేల్చారు వంటి అంశాలు బయటకు రావాలి. ఈ చర్య వెనుక ప్రభుత్వ పాత్ర తప్పనిసరిగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ స్థాయిలో కొందరి ప్రమేయం ఉండబట్టే వారు బాల్టిక్ సముద్రంలో సులువుగా చొరబడి, పైప్‌లైన్ పేల్చివేయగలిగారని అన్నారు. ఇది రష్యా పనే అని అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని నాటో దేశాల ఇంటెలిజెన్స్ సంస్థలు ఓ నిర్ధారణకు వచ్చినట్టు ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. అదీగాక తన సొంతపైప్‌లైన్‌ను తానే ధ్వంసం చేసే చర్యకు రష్యా పాల్పడుతుందని ఎలా అనుకోగలమని జెఫ్రీ అన్నారు.నార్డ్ స్ట్రీమ్ పేల్చివేత ఉగ్రవాద చర్య అన్న కోణం నుంచి డెన్మార్క్, జర్మనీ, స్వీడెన్ దర్యాప్తు చేస్తున్నాయి. అయితే ఈ దార్యప్తు వివరాలను అవి రహస్యంగా ఉంచుతున్నాయి. రష్యాతో వాటిని పంచుకోడానికి కూడా అవి నిరాకరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఐరాస భద్రతా మండలి జోక్యం తప్పనిసరి అని జెఫ్రీ పేర్కొన్నారు. నార్డ్ స్ట్రీమ్‌ను ధ్వంసం చేయడం వల్ల రష్యా, యూరప్ మధ్య చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థను దెబ్బతీయాలని, తద్వారా యూరప్ దేశాలు తన దగ్గర నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేసేలా చూడాలన్నది అమెరికా వ్యూహమని, దానిలో భాగంగా అదే ఈ పని చేసి ఉంటుందన్న వాదనలకు అధ్యక్షుడు బైడెన్ ఇటీవల చేసిన ఒక ప్రకటన మరింత బలం చేకూర్చేదిగా ఉంది. రష్యా దాడి చేస్తే .. దాని పొడవైన నార్డ్ స్ట్రీమ్-2 పని పడతామని గత ఏడాది సెప్టెంబరు30న బెదిరించాడు. కాబట్టి అమెరికానే ఈ పని చేసినా చేసి ఉండొచ్చు అని జెఫ్రీ అన్నారు.

బొల్సనారో రావాల్సిందే

- **లూలా ప్రభుత్వం ఆదేశం**

బ్రాసిల్లా : దేశ మాజీ అధ్యక్షుడు జైర్ బొల్సోనారో మార్చి నెలాఖరులోగా స్వదేశం రావాల్సిందేనని బ్రెజిల్‌లోని లూలా డసిల్వా ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. ఈ నెలలోగా స్వదేశం చేరుకుని కోర్టుల్లో హాజరుకావాల్సిందేనని తెలిపింది. ఈ నెలలోపు బోల్సనారో స్వచ్ఛందంగా స్వదేశం రాకపోతే, తరువాత ఆయనను బలవంతంగా తీసుకునిరావాల్సి ఉంటుందని హెచ్చరించింది. గత ఏడాది అక్టోబర్‌లో లూలా చేతిలో ఓటమి చెందినప్పటి నుంచి బొల్సోనారో ఫ్లోరిడాలో తలదాచుకుంటున్నారు. బొల్సోనారోపై వివిధ కోర్టుల్లో కేసులు విచారణలో ఉన్నాయి. తన పదవీ కాలంలో ఆర్థిక అక్రమాలకు, బంధుప్రీతికి పాల్పడినట్లు కేసులు ఉన్నాయి. స్వదేశానికి వస్తే అరెస్టు భయంతోనే విదేశాల్లో తలదాచుకుంటున్నారు.

శ్రీలంకలో స్థానిక ఎన్నికలు వాయిదా

కొలంబో : శ్రీలంకలో షెడ్యూల్ ప్రకారం ఈ నెల 9న జరగాల్సిన స్థానిక ప్రభుత్వ ఎన్నికలను వాయిదా వేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా శ్రీలంక ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఎన్నికలు నిర్వహించే తేదీని ఈ నెల 3న ప్రకటిస్తామని తెలిపింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన నిధులను సమకూర్చే విషయంలో పార్లమెంటర్ స్పీకర్ జోక్యం చేసుకోవాలని కూడా కోరింది. స్థానిక ఎన్నికలను వాయిదా వేయడంతో అధ్యక్షులు రణిల్ విక్రమసింఘేపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బిజెపి నేతల కేసుల్లో నోరుమెదపని దర్యాప్తు ఏజెన్సీలు : కాంగ్రెస్

న్యూఢిల్లీ: ఇడి, సిబిఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తే తాము భయపడబోమని మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ నేత సుప్రియ శ్రీనటె మండిపడ్డారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా అరెస్ట్ నేపథ్యంలో సుప్రియా శ్రీనటె ఈ వ్యాఖ్యలు చేశారు. సిబిఐ, ఇడిలు ఎన్నడూ బిజెపి నేతలను విచారించలేదనేది అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. బిజెపికి చెందిన నేతల కేసుల్లో కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు నోరు మెదపడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతలకు దర్యాప్తు ఏజెన్సీలు సమన్లు జారీ చేసినప్పుడు ఆప్ నేతలు కూడా మౌనం దాల్చారని పేర్కొన్నారు. తాము ఆప్ నేతల్లా వ్యవహరించబోమని అన్నారు.

ఇమ్రాన్‌ఖాన్‌పై నాన్ బెయిల్‌బుల్ అరెస్టు వారెంట్

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా ఆ దేశంలోని ఒక కోర్టు మంగళవారం నాన్‌బెయిల్‌బుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ఈ వారెంట్ జారీ చేసిన కోర్టు మరో రెండు కేసుల్లో బెయిల్ మంజూరు చేసింది. విచారణను మార్చి 7కు వాయిదా వేసింది. గతంలో రెండు సార్లు కూడా ఈ కేసు విచారణకు ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు హాజరు కాకపోవడంతో విచారణ వాయిదా పడింది. తనకు వచ్చిన ఖరీదైన గిఫ్ట్‌లను అక్రమంగా విక్రయించిన ఆరోపణలతో తోషాఖానా అనే కేసు నమోదయింది.

టిఎంసి అధికారిక ట్విట్టర్ ఖాతా హ్యాక్

కోల్‌కతా : తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధికారిక ట్విటర్ ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. టిఎంసి ప్రొఫైల్ పేరును 'యుగ ల్యాబ్స్', ఫొటోను వైగా హ్యాకర్లు మార్చారు. యుగ ల్యాబ్స్ అనేది క్రిప్టో సంస్థ పేరుగా తెలుస్తోంది. హ్యాకింగ్ అనంతరం ఒక్క ట్వీట్ కూడా చేయలేదని అన్నారు. అయితే నాన్ ఫంగిబుల్ టోకెన్స్ (ఎన్ఎఫ్‌టి)కు సమాధానాలు ఈ ఖాతా నుంచి వెళ్లాయి. టిఎంసి ఖాతా హ్యాకింగ్ గురించి ట్విట్టర్‌కు తెలిపామని, పరిష్కరించాలని కోరామని చెప్పారు. సంబంధిత ట్విట్టర్ అధికారులతో టచ్‌లో ఉన్నామని, వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సమాచారమిచ్చామని టిఎంసి నేత డెరెక్ ఒ బ్రెయిన్ తెలిపారు. 2020లో అమెరికాలో జోబైడెన్, ఒబామా, బిల్‌గేట్స్, మస్క్‌సహా పలువురు ప్రముఖుల ట్విట్టర్ ఖాతాలు హ్యాకింగ్‌కు గురైన సంగతి తెలిసిందే.

జరిమానా చెల్లించండి

- **ఏపి ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పట్టిసీమ, పురుషోత్తపట్నం ప్రాజెక్టులలో పర్యావరణ ఉల్లంఘనలకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి) సంయుక్త కమిటీ సిఫార్సు చేసిన జరిమానాను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. పోలవరం, పురుషోత్తపట్నం, పట్టిసీమ ప్రాజెక్టుల పర్యావరణ ఉల్లంఘనలపై జమ్ముల చౌదరయ్య, పెంటపాటి పుల్లారావు తదితరులు దాఖలు చేసిన పిటిషన్ విచారించిన ఎన్జీటి ప్రాజెక్టు వ్యయం ఆధారంగా పర్యావరణ నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఎన్జీటి ఆదేశాలు సవాల్ చేస్తూ ఏపి ప్రభుత్వం దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లు సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. తొలుత ఏపి తరపు న్యాయవాది విచారణ వాయిదా వేయాలని కోరారు. ప్రతివాదుల తరపు న్యాయవాది శ్రావణ్ కుమార్ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయలేదని, పురుషోత్తపట్నం రైతులకు పరిహారం ఇవ్వలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు వద్ద 2018లో భూమి బీటలు వచ్చాయని, జోషిమఠ్ తరహాలా కాకుండా చూడాలని శ్రావణ్ కుమార్ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. రెండు వారాల సమయం ఇవ్వాలని ఏపి న్యాయవాది కోరారు. రెండువారాల్లో జరిమానా చెల్లించారా? లేదా? అనే అంశంపై నివేదిక అందజేయాలని లేకుంటే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణ మూడు వారాల తరువాత చేపడతామని ధర్మాసనం తెలిపింది. పోలవరం తదితర అంశాలపై తదుపరి పూర్తిస్థాయి విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంది.

సుప్రీం సూచనతో బడ్జెట్ సమావేశాలకు

పంజాబ్ గవర్నర్ ఓకే

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ నెల 3 నుంచి పంజాబ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ బన్వరిలాల్ పురోహిత్ అంగీకరించారు. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేశారని సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపారు. బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో పంజాబ్ ప్రభుత్వం, గవర్నర్ మధ్య వివాదం ప్రారంభమైన సంగతి తెలిసిందే. పంజాబ్ ప్రభుత్వం తమ పిటీషన్‌ను అత్యవసరంగా అభ్యర్థించాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు గవర్నర్- ముఖ్యమంత్రి మధ్య చర్చలు చాలా కీలకమని వ్యాఖ్యానించింది. గవర్నర్-ముఖ్యమంత్రులు 'పరిణితి చెందిన రాజనీతిజ్ఞత'ను ప్రదర్శించాలని కోరింది. న్యాయ సలహా తీసుకున్న తరువాతే అసెంబ్లీ సమావేశాలకు నోటిఫికేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని గవర్నర్ చెప్పడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 'సభను పిలవాలో లేదా న్యాయ సలహా తీసుకునే సందర్భం లేదు. మంత్రిమండలి సలహాలు, సూచనలు పాటించాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉంది' సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 167 ప్రకారం సమాచారం కోరే హక్కు గవర్నర్‌కు ఉంది. గవర్నర్ కోరిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఉక్రెయిన్‌కు 5వేల కోట్ల డాలర్లు

- **అమెరికా సాయం**

కీవ్: రష్యాతో తలపడుతున్న ఉక్రెయిన్‌కు గడచిన ఏడాది కాలంలో 5వేల కోట్ల డాలర్ల సాయాన్ని అమెరికా అందించింది. అందులో సగం ఆ దేశానికి ఆయుధాల అమ్మకం ద్వారా తిరిగి రాబట్టుకుంది. అమెరికన్ ఆర్థిక మంత్రి జెనెట్ యెలెన్‌ను ఉటంకిస్తూ ఇంటర్ ఫాక్స్-ఉక్రెయిన్ వార్తా సంస్థ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్ ప్రధాని డెనిస్ ష్మిహాల్‌తో సమావేశమైన అనంతరం ఆమె మాట్లాడుతూ, భద్రత, ఆర్థిక, మానవత, సామాజిక మద్దతు వంటి రంగాల్లో తాము ఇప్పటికే అయిదు వేల కోట్ల డాలర్ల సాయం అందించామని, భవిష్యత్తులో మరో 800 కోట్ల డాలర్లు ఇస్తామన్నారు.ఉక్రెయిన్ ప్రభుత్వం తన బడ్జెట్‌లోటును పూడ్చుకోడానికి 3,800 కోట్ల డాలర్ల రుణం అవసరమని అన్నారు.

పెరూలో నిరంకుశ ప్రభుత్వం

మెక్సికో అధ్యక్షుడు

మెక్సికో సిటీ : పెరూలో నిరంకుశ, అణచివేత ప్రభుత్వం ఉందని మెక్సికో అధ్యక్షుడు ఆండ్రూస్ మాన్యుయెల్ లోఫెజ్ మండిపడ్డారు. పెరూ అధ్యక్షురాలు డినా బొలూవార్టే ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరూవియన్ ప్రజల అభీష్టాన్ని డినా బొలూర్టే గౌరవించడం లేదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, మాజీ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లోని తొలగించాలనే ఉద్దేశంతో చేసిన మొత్తం వ్యవహారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. పెడ్రో కాస్టిల్లోను తొలగించడం అనైతికమని మండిపడ్డారు. పెరూలో ప్రస్తుత పరిస్థితిపై అంతర్జాతీయ మీడియా, ఐక్యరాజ్యసమితి, ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ (ఒఎఎస్), మానవ హక్కుల సంస్థలు మౌనం వహించడాన్ని ఆయన ఖండించారు. ఆయా సంస్థలు తమకు అనుకూలమైన వ్యవహారాలపై చాటింపు వేస్తాయని.. లేకుంటే ఈజిప్టు మమ్మీల్లా మౌనం వహిస్తాయని మండిపడ్డారు. జాతీయ ప్రయోజనాల కన్నా సామ్రాజ్య వాదులకు పెరూలో అధ్యక్షుడిగా తోలుబొమ్మలాంటి వ్యక్తి అవసరమని అన్నారు. గ్యాస్, మైనింగ్ వనరులు వంటి సహజ సంపద అధికంగా ఉన్న పెరూను దోచుకునేందుకు యత్నిస్తున్నారని లోఫెజ్ ఒబ్రాడోర్ తెలిపారు. ప్రస్తుత పెరూ పరిస్థితిని మెక్సికోలో 30 సంవత్సరాలకు పైగా ఉన్న నయా ఉదారవాద ప్రభుత్వాలతో మెక్సికో అధ్యక్షుడు పోల్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ బరితెగింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వంకు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రైవేట్ స్కూల్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎలా ఓటు అడుగుతుందని అన్నారు. వైసిపి నాయకులకు చెందిన ప్రైవేట్ స్కూల్‌ల పేరుతో దొంగ ఓట్లను చేర్పించడమే కాదు ఐడెంటిటీ కార్డులను కూడా తయారు చేస్తున్నారని తెలిపారు. దొంగ ఓట్లతో నెగ్గాలనుకునే అధికారపార్టీ చర్యలను ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు ప్రతిఘటించాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగులను, ఉపాధ్యాయులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ఇంటిదారి పట్టాల్సి వస్తుందని ఎలాగైనా గెలవాలని మంత్రులను, ఎమ్మెల్యేలను పురమాయించిందన్నారు. శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్యేలు పనిచేసేందుకని చివరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను కూడా వాయిదా వేసుకున్నారని చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రిగ్గింగ్‌కు ప్రణాళికలు తయారు చేస్తున్నారని విమర్శించారు. నిధులను ఇవ్వకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న స్థానిక సంస్థల ప్రతినిధులు తమ కోటా స్థానాలను ఏకగ్రీవం కాకుండా నామినేషన్‌లను వేశారని తెలిపారు. అక్రమకేసులు బనాయిస్తామని పోలీసులను ఉసిగొల్పి బలవంతంగా వీరి నామినేషన్‌లను ఉపసంహరింపజేస్తున్నారని విమర్శించారు. శాసన మండలి ఎన్నికల్లో ఓటర్ల జాబితా తయారు నుండి నామినేషన్‌ల దాకా అడుగడుగునా అధికారపార్టీ అక్రమాలకు పాల్పడుతున్నా ఎన్నికల కమీషన్ కనీసంగా స్పందించడంలేదన్నారు. దొంగ ఓట్ల వివరాలను పేర్లతో సహా ఇచ్చినా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, ఆర్‌జెడి ప్రతాపరెడ్డి, ఆంధ్రా యూనివర్శిటీ వైఎస్ చాన్సలర్‌లు బహిరంగంగా అక్రమాలకు పాల్పడినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎన్నికల నిర్వహణను సజావుగా నడపడం చేతగాక పోతే రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా అదాని అక్రమాల వ్యవహారంపై వార్తలు వస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అదాని కంపెనీతో కొత్త ఒప్పందాలను చేసుకోవడం తగదని హెచ్చరించారు.

ప్రజలకు మంచే చేశాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గుర్తించాలని కోరారు. గ్రామ/వార్డు సచివాలయాలను, ఆర్‌బికెలను ఏర్పాటు చేశామని, ప్రభుత్వ బడులను బాగు చేశామని, విలేజ్ క్లినిక్ రూపంలో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని అన్నారు.

టిడిపి, జనసేన నేతల అరెస్టు

సిఎం రాక నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పలువురు టిడిపి, జనసేన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మరికొందరిని గృహనిర్బంధంలో ఉంచారు. కొందరిని ముందస్తు అరెస్టు చేశారు. పోలీసులు నోటీసులు ఇవ్వడంతో గుంటూరులోని లాడ్జి సెంటర్‌లోగల అంబేద్కర్ విగ్రహం ఎదుట జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, ఆళ్ల హరి తదితరులకు కొద్దిసేపు నిరసన తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నం ధర్మారావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

మీకోసం

నూనె జిడ్డు బాగా అంటుకున్న పాత్రలను మొదట వేడినీటితో కడగాలి. ఆ తర్వాత అంట్ల సబ్బుతో తోమాలి.

జీవన సౌరభం

దురలవాట్లు మొదట్లో సాలెగూళ్లుగా ఉంటాయి. వాటిని గమనించి త్వరగా తొలగించుకోవాలి. లేకుంటే ఇనుప గొలుసులుగా మారతాయి.

ఎడారి జీవి ఒంటె

పిల్లలూ! ఎడారిలో జీవించే ఒంటె గురించి ఈ రోజు తెలుసుకుందామా!

ఒంటె ఒక ఎడారి జంతువు. ఇవి ఆర్టియోడాక్టిలా క్రమానికి చెందిన క్షీరదాలు. ఇవి పశ్చిమ, తూర్పు ఆసియా దేశాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. 40 నుండి 50 సంవత్సరాలు జీవిస్తాయి. ఉత్తర అమెరికాలో నాలుగు రకాల ఒంటెలున్నాయి. పూర్తిగా పెరిగిన ఒంటె మెడ దగ్గర 1.85 మీటర్లు, మూపు దగ్గర 2.15 మీటర్లు ఎత్తు ఉంటుంది. ఒక్కో ఒంటెకు మూపులు సుమారు 30 అంగుళాలు ఎత్తుంటాయి. ఈ మూపురంలో అత్యధిక మోతాదులో కొవ్వు ఉంటుంది. ఇది బయటి వేడిని శరీరంలోకి రాకుండా అడ్డుకుంటుంది. అందుకే ఎడారిలో జీవించగలుగుతాయి.ఇవి 40 నుండి 65 కి.మీ. వేగంగా పరుగెత్తగలవు.

వేడిని తట్టుకునే వీలుగా వీటి శరీరం మందంగా ఉంటుంది. వీటి పాదాల క్రింది భాగాలు పెద్దగా బిళ్ళవలె ఉండి ఇసుకలో పాదం దిగబడకుండా నడిచే వీలుగా ఉంటుంది. ఎడారుల్లో ఎక్కువ దూరం ప్రయాణించాలంటే ఒంటెలే సహకరిస్తాయి. దీని పొట్ట భాగంలో నీళ్ల నిల్వ చేసుకునేలా జీర్ణవ్యవస్థలో సంచి ఉంటుంది. నీరు దొరికితే ఒకేసారి ఏడు లీటర్ల నీటిని తాగుతాయి. దాంతో రెండు నెలల వరకూ నీటిని తీసుకోకుండా జీవించగలవు. 41 డిగ్రీలు ఉష్ణోగ్రత దాటితే తప్ప ఒంటెలకు చెమట పట్టదు. ఒంటెను వేటాడటం మృగాలకు కష్టం. ఎందుకంటే? ఒంటె కాళ్లు చాలా బలంగా ఉంటాయి. పైగా అది నాలుగు కాళ్లతోనూ తన్నగలదు.

వీటి కనురెప్పలు రెండు పొరలుగా ఉండి కళ్లలో ఇసుకపడకుండా కాపాడుకుంటాయి. అందుకే తుఫాన్ల సమయంలో కూడా స్పష్టంగా చూడగలుగుతాయి. ముక్కు రంధ్రాల నిర్మాణం కూడా అవసరాన్ని బట్టి మూసుకోగలిగేట్లుగా ఉంటుంది. శత్రువులు దాడి చేసినప్పుడు ఒంటెలు ఉమ్మేతాయి. ఇది ఆకుపచ్చ రంగులో చిక్కటి ద్రవంలా ఉంటుంది. దీన్ని వదిలించుకోవడం, ఆ వాసనను భరించడం చాలా కష్టం. వీటి పాలలో ఇన్సులిన్ లాంటి ప్రోటీన్ ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మంచిది. విటమిన్ సీ, ఐరన్‌తో పాటూ పోషకాలు మెండుగా ఉంటాయి.

ఖాళీలు పూరించండి



పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ



- ఎస్. ఏ. హర్షియా, 6వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదమరి, చిత్తూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బస్టాప్‌ల్లో పుస్తకాల గూళ్లు

సహజంగా బస్‌స్టాప్‌ల్లో బస్సు వచ్చే వరకూ ఖాళీగా కూర్చుంటాం. లేదా ఫోన్ చూస్తూ, పాప్‌కానో, సమోసనో కొనుక్కుని తింటూ బస్సు వచ్చే వరకూ ఎదురుచూస్తాం. దాంతో సమయం వృధా అవుతూ ఉంటుంది. మనకు తెలియకుండానే మన రోజూ వారి పనులు ఆలస్యంగా జరుగుతూ ఉంటాయి. అనుకున్న సమయానికి జరగవు. బస్సులు త్వరగా రాలేదని అసహనం ఉంటుంది. ఇటువంటి అభిప్రాయం కలగకూడదని, సమయం వృధా కాకూడదని కర్ణాటక పంచాయతీ అధికారులు ఓ వినూత్న ప్రయత్నం చేశారు. అదేంటంటే బస్టాప్‌ల్లో లైబ్రరీ ఏర్పాటు.

పంచాయితీ ముఖ్య కార్యనిర్వహణాధికారి అయిన డాక్టర్ కుమార్‌కు సంవత్సరం క్రితం ఈ ఆలోచన వచ్చింది. తడువుగా 17 గ్రామ బస్టాపుల్లో పుస్తకాల గూళ్లు ఏర్పాటు చేశారు. అందులో అందరూ చదువుకునే వీలుగా నవలలు, నీతి కథల పుస్తకాలు, అంబేద్కర్ వంటి మహనీయుల జీవిత చరిత్రలు, సంస్కృతి, సమాజం, ప్రభుత్వ పథకాలు, బుక్‌లెట్లు... రకరకాల పుస్తకాలు ఉంచారు. పిల్లలకు అవసరమైన సైన్సు, ఇంగ్లీషు, కర్ణాటక సాహిత్య పుస్తకాలు అందుబాటులో ఉంచారు. సామాన్య ప్రజలను విద్య వైపుగా, అందరిచేత పుస్తకాలను చదివించాలన్న ఉద్దేశంతో ఈ సౌకర్యం కల్పించారు.

కుమార్ చదువుకుంటున్న రోజుల్లో పుస్తకాల కోసం వేలమైళ్లు నడిచి లైబ్రరీకి చేరుకునేవాడు. అక్కడ జనరల్ నాలెడ్జ్, సైన్సు, సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు ముందు వేసుకుని గంటల కొద్దీ చదివేవాడు. అతన్ని 'పుస్తకాల పురుగు' అని స్నేహితులు పిలిచేవారు. మొదటి నుంచి ఆయనకు పుస్తకాలంటే చాలా ఇష్టం.

'నేను ఈ స్థాయిలో ఉండటానికి, ఇంత విజ్ఞానం సంపాదించడానికి కారణం ఈ పుస్తకాలే' అంటాడు కుమార్. అందుకే అటువంటి జ్ఞాన సంపదను అందరికీ పంచాలనుకున్నారు. సామాన్యులకు, పేదపిల్లలకు అందుబాటులో ఉండేలా కొన్ని పుస్తకాలను బస్టాప్ గూళ్లలో ఉంచారు. ఈ ప్రాజెక్టు చేపట్టాడని తెలిసి కొంతమంది గ్రంథాలయ కర్తలు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. మరి కొంతమంది దాతలు విరాళంగా పుస్తకాలు కొని ఇచ్చారు. మరికొంతమంది బస్టాప్ దగ్గర పత్రికలు వేయిస్తున్నారు.

తాళాలు లేకుండా ...

ఈ పుస్తకాల గూళ్లకు అద్దాల తలుపులు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికీ ఒక పుస్తకం చేరువ కావాలన్న సంకల్పంతో కుమార్ వీటికి తాళాలు ఏర్పాటుచేయలేదు. బస్టాప్‌కు వచ్చిన ప్రయాణీకులు చాలా ఆసక్తిగా పుస్తకాలను తీసుకుని చదువుకుంటున్నారు. చదవడం పూర్తి అయిన తర్వాత అక్కడ ఉంచుతున్నారు. చదవడం పూర్తికాని వారు ఇళ్లకు తీసుకెళ్లి చదువుకుని, తిరిగి తీసుకొచ్చి పెడుతున్నారు. ఈ పుస్తకాల గూళ్ల ఆలోచన చాలా బాగుందని ప్రయాణీకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అధికారులు కూడా ఈ ప్రాజెక్టు ఫీడ్‌బ్యాక్ బాగుందని తెలపడంతో పలు జిల్లాల్లో అమలు చేస్తున్నారు. ఇప్పుడు 267 బస్టాపుల్లో ఈ పుస్తకాల గూళ్లను ఏర్పాటుచేశారు. ఇందులో సుమారు 45 వేల పుస్తకాలు ఉంచారు. స్థానిక యువజన సంఘాలు వీటి సంరక్షణ బాధ్యత చూస్తున్నాయి.

కొంతమంది పుస్తకాలు తీసుకెళ్లి తిరిగి తీసుకురావడం లేదు. కొన్ని చోట్ల దొంగతనాలు జరుగు తున్నాయి. అయినా దాని గురించి అధికారులు విచారించడం లేదు. తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని సంతోష పడుతున్నారు. ఆ పుస్తకాల ప్లేస్‌లో అధికారులు మరో కొత్త పుస్తకం తీసుకొచ్చి గూళ్లలో పెడుతున్నారు.

గొంతు సమస్య దీర్ఘకాలంగా వేధిస్తుందా?

మారుతున్న జీవనశైలి వల్ల క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపందాల్చుతోంది. ఒక నివేదిక ప్రకారం 2020లో ప్రపంచ వ్యాప్తంగా కోటి మందికి పైగా మరణాలకు క్యాన్సర్ కారణంగా ఉంది. ప్రతి ఆరు మరణాలలో ఒకటి క్యాన్సర్ మరణం. అయితే క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తిస్తే సులభంగా నయం చేయవచ్చు. ముఖ్యంగా గొంతు క్యాన్సర్ లక్షణాలు చాలా త్వరగా కనిపిస్తాయి. సిగరెట్లు, మద్యం, పొగాకు, గుట్కా మొదలైనవి గొంతు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. సకాలంలో గొంతు క్యాన్సర్ లక్షణాలను గమనిస్తే.. ఈ ప్రాణాంతక వ్యాధిని నివారించవచ్చు. సులభంగా చికిత్స చేయవచ్చు.

గొంతులో ఆరు రకాల క్యాన్సర్లు ఉంటాయి

నాసోఫారింజియల్ క్యాన్సర్ : ఇది ముక్కు వెనుక నుండి మొదలవుతుంది.

ఓరోఫారింజియల్ క్యాన్సర్ : ఇది నోటి వెనుక మొదలవుతుంది. టాన్సిల్స్‌లో క్యాన్సర్ వస్తుంది.

హైపోఫారింజియల్ క్యాన్సర్ : ఇది అన్నవాహిక పైన ఉండే గొంతు దిగువ భాగానికి వస్తుంది.

గ్లోటిక్ క్యాన్సర్ : ఇది స్వర తంతువుల నుండి మొదలవుతుంది.

సుప్రాగ్లోటిక్ క్యాన్సర్ : ఇది స్వరపేటిక ఎగువ భాగంలో ప్రారంభమవుతుంది. ఆహారాన్ని మింగకుండా నిరోధిస్తుంది.

సబ్గ్లోటిక్ క్యాన్సర్ : ఇది స్వరపేటిక బేస్ వద్ద ప్రారంభమవుతుంది.

గొంతు క్యాన్సర్ లక్షణాలు

- దీర్ఘకాలంగా దగ్గు ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు
- గొంతు బొంగురుపోవడం లేదా మారడం. ఈ మార్పు రెండు వారాల్లో మెరుగుపడకపోతే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
- ఆహారం మింగడంలో ఇబ్బందిగా ఉన్నప్పుడు, గొంతులో ఆహారం ఇరుక్కుపోయినట్లు అనిపించినప్పుడు, వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఇది గొంతు క్యాన్సర్‌కు సంకేతం కావచ్చు.
- ఎటువంటి కారణం లేకుండా అకస్మాత్తుగా బరువు కోల్పోయినప్పుడు కూడా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
- చెవినొప్పి దీర్ఘకాలంగా ఉంటే అది గొంతు క్యాన్సర్ సంకేతం కావచ్చు.
- గొంతు కింది భాగంలో వాపు ఉండి, చికిత్స చేసినప్పటికీ అది మెరుగుపడకపోతే, అది క్యాన్సర్‌కు కారణం కావచ్చు.
- కాబట్టి గొంతు, దాని చుట్టుపక్కల భాగాలలో ఏ చిన్న అసౌకర్యమైనా దీర్ఘకాలం వేధిస్తుంటే అశ్రద్ధ చేయకుండా డాక్టరును సంప్రదించాలి.

పవన్ - తేజ్ సినిమాలో ...

పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రంలో కీలక పాత్రల్లో నటించే నటుల వివరాలు మేకర్స్ ప్రకటించారు. సముద్రఖని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా నిర్వహిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థపై వివేక్ కూచిభొట్ల, టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియా ప్రకాష్ వారియర్, కేతిక శర్మ, రాజా చెంబోలు, రోహిణి, బ్రహ్మాండం, తనికెళ్ళ భరణి, సుబ్బరాజు తదితరులు నటించనున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏడాదే విడుదల చేసేందుకు యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

సమంతకు గాయాలు

హీరోయిన్ సమంతకు షూటింగ్‌లో గాయాలయ్యాయి. తన చేతులకు గాయాలైన సామ్ ఫొటో ఒకటి సమంత షేర్ చేసింది. తాను షూటింగ్‌లో గాయపడ్డట్లు తెలిపింది. అది చూసిన ఓ అభిమాని ఆ ఫొటోకు 'ప్రపంచమంతా వాటిని గాయాలుగా భావిస్తారు.. నటీనటులు మాత్రం వాటిని ఆభరణాలు అనుకుంటారని' కామెంట్ పెట్టగా సమంత ఆయనకు ధన్యవాదాలు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఓ వెబ్ సిరీస్‌లో నటిస్తుంది. అది చిత్రీకరణలో భాగంగానే తనకి గాయాలయ్యాయి. మరోవైపు 'ఖుషి' సినిమాలోనూ నటిస్తుంది.

'మంగళవారం' కొత్త జానర్..

'కాన్సెప్ట్ బేస్డ్ చిత్రమిది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ సినిమా. 'మంగళవారం' టైటిల్ ఎందుకు పెట్టామనేది సినిమా చూస్తే తెలుస్తుంది. సినిమాలో 30 పాత్రలు ఉన్నాయి. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుంది. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే' అంటున్నారు అజయ్ భూపతి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త సినిమాకి తాజాగా టైటిల్ ప్రకటించడంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అజయ్ భూపతి పైవిధంగా స్పందించారు. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం, ఎ క్రియేటివ్ వర్క్స్ పతాకంపై అజయ్ భూపతి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం రూపొందుతోంది.

లావుగా సుధీర్‌బాబు

హీరో సుధీర్ బాబు కమెడియన్ హర్షవర్ధన్ దర్శకత్వంలో 'మామా మశ్చీంద్రా' చిత్రంలో నటిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వీడియో విడుదల చేశారు మేకర్స్. ఇందులో సుధీర్‌బాబు చాలా లావుగా ఉన్నారు. ఎప్పుడూ సిక్స్‌ప్యాక్ బాడీతో కనిపించే సుధీర్ ఇంత లావుగా ఉండటంతో అభిమానులు గుర్తుపట్టలేనకపోయాం అన్న, దీన్ని బట్టే అర్థమవుతుంది సుధీర్ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో అంటూ కామెంట్లు పెడుతున్నారు.

'సామజవరగమన' గ్లింప్స్ విడుదల

శ్రీ విష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం 'సామజవరగమన'. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా మేకర్స్ విడుదలచేశారు. 33 సెకండ్ల ఈ గ్లింప్స్ ఆసక్తికరంగా, ఫన్ రైడ్‌గా సాగింది. శ్రీ విష్ణుకి లవ్‌లో కొత్త ప్రాబ్లం ఉన్న విషయాన్ని వీడియోలో చూపించారు. ఈ చిత్రంలో రెబా మోనికా హీరోయిన్‌గా నటిస్తుండగా, జాన్, నరేష్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, వెన్నెల కిషోర్, రఘుబాబు, రాజీవ్ కనకాల, దేవి ప్రసాద్, ప్రియ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'ఎకె' ఎంటర్ టైన్మెంట్స్, హాస్య మూవీస్ పతాకాలపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందిస్తున్నారు.

'బలగం' ఈవెంట్‌కు గెస్టులు

ప్రియదర్శి హీరోగా, కావ్య కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా టిల్లు వేణు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'బలగం'. నిర్మాత దిల్ రాజు ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీ ప్రమోషన్స్ పనులు ప్రారంభించారు. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ కి చీఫ్ గెస్టులుగా హీరో సిద్ధూ జొన్నలగడ్డని, మంత్రి కేటీఆర్‌ని ఆహ్వానించారు. సిరిసిల్ల'లోని బతుకమ్మ ఘాట్ లో ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. భీమ్స్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం మార్చి 3న విడుదల కానుంది. టీజర్, ట్రైలర్, ఊరు పల్లెటూరు సాంగ్స్ విడుదలతో ప్రమోషన్లు చేయనున్నారు.

మహిళల స్నూకర్ ప్రపంచ విజేత భారత్

బ్యాంకాక్: మహిళల స్నూకర్ ప్రపంచకప్ టైటిల్‌ను భారత్-ఏ గెలుచుకుంది. సోమవారం రాత్రి జరిగిన ఫైనల్లో భారత్-ఏ మహిళలజట్టు 4-3 ఫ్రేముల తేడాతో 12సార్లు ఛాంపియన్ ఇంగ్లండ్-ఏపై సంచలన విజయం సాధించింది. భారత్-ఏ తరఫున అమీ కమానీ-అనుపమ రామచంద్రన్ జోడీ ప్రాతినిధ్యం వహించారు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో 4-3 (56-26, 67(51)-27, 41-61, 27-52, 68(34)-11, 55-64, 78-39) ఫ్రేముల తేడాతో ఇంగ్లండ్-ఏకు చెందిన రిన్నే ఎవాన్స్-రెబెక్కా కెన్నాలను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. రెబెక్కా కెన్నా ప్రపంచ 4వ ర్యాంకర్. ఫైనల్లో విజయం తర్వాత కమానీ మాట్లాడుతూ.. 2011నుంచి తిరిగి స్నూకర్ ఆడడం ప్రారంభించానని, ఇది తన తొలి ప్రపంచకప్‌టైటిల్ అని, ఒక మ్యాజిక్‌లా అనిపిస్తోందని, కష్టానికి తగ్గ ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉందని వెల్లడించింది. తొలి టోర్నమెంట్‌లోనే టైటిల్ విజేతగా నిలిచినందుకు సంతోషంగా ఉందని, వాతావరణం అలవాటు పడడానికి, టేబుల్‌పై సర్దుబాటు చేసుకొనేందుకు సమయం పట్టిందని అనుపమ తెలిపింది.

న్యూజిలాండ్ సంచలనం

- ఇంగ్లండ్‌పై ఒక్క పరుగు తేడాతో గెలుపు
- ఫాలోఆన్ ఆడి గెలిచిన మూడోజట్టుగా రికార్డు

వెల్లింగ్టన్: రెండో టెస్టులో న్యూజిలాండ్‌జట్టు సంచలన విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం 258పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వికెట్ నష్టానికి 48పరుగులతో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఇంగ్లండ్‌ను కివీస్ పేసర్ నీల్ వాగ్నర్(4/62), సౌథీ(3/45) కట్టడి చేశారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్(95) ఒక్కడే రాణించాడు. దీంతో ఇంగ్లండ్ జట్టు 256పరుగులకు ఆలౌటైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విలియమ్సన్‌కు, సిరీస్ హ్యారీ బ్రూక్‌కు లభించాయి. దీంతో రెండు టెస్టుల సిరీస్ 1-1తో సమమైంది. దాంతో 2017తర్వాత కివీస్ గడ్డపై సిరీస్ గెలిచిన జట్టుగా రికార్డు తిరగరాయాలనుకున్న ఇంగ్లండ్ కల కలగానే మిగిలింది.

మూడో జట్టుగా కివీస్..

ఫాలోఆన్ ఆడి విజయం సాధించిన నాల్గో జట్టుగా న్యూజిలాండ్ రికార్డు నెలకొల్పింది. ఇంతకు ముందు 1894, 1981లలో ఇంగ్లండ్, 2001లో భారత జట్లు ఫాలోఆన్ ఆడి మ్యాచ్‌లు గెలిచాయి. ఇప్పుడు న్యూజిలాండ్ కూడా ఈ జాబితాలో చేరింది. దాదాపు 146 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇది నాలుగోసారి మాత్రమే.

స్కోర్స్..
ఇంగ్లండ్: 435, 256
న్యూజిలాండ్ : 209, 483

డబ్ల్యుటిసి ఫైనల్ బెర్తే లక్ష్యం

ఆస్ట్రేలియాతో మూడో టెస్ట్ నేటినుంచే..

ఉదయం 9.30గం||ల నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

ఇండోర్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బుధవారం నుంచి మూడో టెస్ట్ జరగనుంది. నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటివరకు జరిగిన తొలి రెండు టెస్టుల్లో గెలిచిన భారతజట్టు మరో టెస్ట్‌లో గెలిస్తే నేరుగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్‌కు చేరనుంది. లండన్ వేదికగా జూన్‌లో డబ్యుటిసి ఫైనల్ జరగనుండగా... లండన్ పించ్ పేసర్లకు అనుకూలం కావడంతో దానికి తగ్గట్టుగా ప్రాక్టీస్ దక్కాలంటే మాత్రం ఆసీస్‌తో మిగిలిన ఈ రెండు టెస్టులే కీలకం. ఈ క్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇదే విషయాన్ని వెల్లడించాడు. ఫైనల్‌లోనూ ఆసీస్‌తోనే తలపడే అవకాశాలున్నట్లు పేర్కొన్నాడు. "ఇండోర్‌లో తాము అనుకున్న ఫలితం వస్తే తప్పకుండా అహ్మదాబాద్‌లో పిచ్ విషయంలో భిన్నంగా ఆలోచిస్తామన్నాడు. పేస్ పిచ్‌కు తగ్గట్లుగా ప్రాక్టీస్ చేసేందుకు నాలుగో టెస్టు వేదిక అయిన అహ్మదాబాద్‌ను తయారు చేయాలని ఇప్పటికే చర్చించుకున్నామని, దీనికి ఆటగాళ్లందరూ సిద్ధం"గా ఉన్నట్లు పేర్కొన్నాడు. టెస్టు సిరీస్ అనంతరం ఇరుజట్ల మధ్య వన్డే సిరీస్ జరగనుండగా.. మార్చి 31 నుంచి మే చివరి వరకు ఐపిఎల్-2023 సీజన్ జరగనుంది.

జాతీయ మహిళల బ్యాడ్మింటన్ నయా ఛాంప్ అనుపమ

ఫైనల్లో ఆకర్షీ కశ్యప్‌పై గెలుపు

న్యూఢిల్లీ: జాతీయ మహిళల బ్యాడ్మింటన్ నయా ఛాంపియన్‌గా 18ఏళ్ల అనుపమ ఉపాధ్యాయ నిలిచింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో అనుపమ 20-22, 21-17, 24-22తో ఆకర్షీ కశ్యప్‌పై సంచలన విజయం సాధించింది. పూణే వేదికగా జరిగిన సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో మూడుసెట్ల హోరాహోరీ పోరులో ప్రపంచ జూనియర్స్ 3వ ర్యాంకర్ 21ఏళ్ల ఆకర్షీపై గెలిచింది. పోటాపోటీగా సాగిన తొలి గేమ్‌లో అనుమప చివర్లో వరుసగా రెండు పాయింట్లు వరుసగా చేజార్చుకొని ఆ గేమ్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత రెండో గేమ్‌లో ఆకర్షీ డ్రాప్ షాట్లతో చెలరేగి ఓ దశలో 6-1పాయింట్ల ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో అనుపమ పుంజుకొని 11-6 ఆధిక్యతలోకి వచ్చి ఆ గేమ్‌ను 21-17గెలిచింది. పోటాపోటీగా సాగిన మూడో గేమ్‌లో ఆకర్షీ ఓ దశలో 11-8పాయింట్ల ఆదిక్యతలోకి దూసుకెళ్లినా.. చివర్లో ఇరువురు షట్లర్లు 19-19తో సమంగా నిలిచారు. ఆ తర్వాత అనుపమ వరుసగా రెండు పాయింట్లు గెలిచి మ్యాచ్‌ను 24-22తో ముగించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68